


సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 145

గురువారం 15-8-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



రాష్ట్ర ప్రజలందరికి
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు





ప్రతి అడుగు... రాజన్న రాజ్యం కోసం

# స్వతంత్ర భారత చరిత్రలో నవశకం

## గ్రామ, వార్డు వాలంటీర్ల ద్వారా ఇంటివద్దే ప్రభుత్వ సేవలు లభ్యం

నేను విన్నాను.. నేను ఉన్నాను...

గ్రామ వాలంటీర్లుగా 1,93,421 మంది

వార్డు వాలంటీర్లుగా 74,659 మంది

ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్గిస్తారు

కుల, ఆదాయ ఇతర ధృవీకరణ పత్రాలను ఇంటివద్దే అందజేస్తారు

సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తారు



శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

పింఛన్ల పంపిణీ, రేషన్ల పంపిణీ, నవరత్నాల ద్వారా అందే అన్ని ప్రయోజనాలు గ్రామ వాలంటీర్లు ఇంటివద్దే అందిస్తారు

నియమిత కాలంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు

అర్హులందరికి నూటికి నూరుశాతం సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తారు

గ్రామాల్లో ప్రతి 50 ఇండ్లకు, పట్టణాలలో ప్రతి 100 ఇండ్లకు సంబధించి నియమింపబడ్డ వాలంటీరు ఆయా కుటుంబాల్లో ఏ సమస్య ఉన్నా పూర్తి బాధ్యతలు తీసుకొంటూ తానే దగ్గరుండి వీరిని గ్రామ సచివాలయాలకు తీసుకువెళ్లి దరఖాస్తులు చేయించడం నుండి సమస్య పూర్తిగా పరిష్కారమయ్యేంత వరకు తోడుగా ఉంటూ అన్ని విధాలా సహాయం చేస్తాడు.

## గ్రామ, వార్డు వాలంటీర్ తప్పనిసరిగా అందించవలసిన సేవలు

| నెలవారీ అందించవలసిన సేవలు | సంవత్సర వారీ అందించవలసిన సేవలు | అవసరమైన సమయాలలో అందించవలసిన సేవలు | అత్యవసర సేవలు |
|---|---|---|---|
| • పింఛన్ల పంపిణీ<br>• రేషన్ పంపిణీ<br> | • విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్<br>• అమ్మఒడి ప్రయోజనం రూ. 15,000/-లు అందజేత<br>• రైతు భరోసా రూ. 12,500/-లు పంపిణీ<br>• YSR చేయూత - వచ్చే ఏడాది నుండి 45 సంవత్సరాలు నిండిన SC/ST/BC/మైనార్టీ అక్కా చెల్లెమ్మలకు లబ్ధి అందజేత<br>• YSR ఆసరా - వచ్చే ఏడాది నుండి SHG గ్రూపులకు లబ్ధి అందజేత<br>• దుకాణం నిర్వహిస్తున్న నాయీ బ్రాహ్మణులు,దర్జీలు మరియు రజకులకు ఆర్థిక సహాయం రూ. 10,000/-లు అందజేత<br>• చేపల వేట నిషేధ సమయంలో మత్స్య కారులకు ఆర్థిక సహాయం రూ. 10,000/-లు అందజేత<br>• సొంత ఆటో/టాక్సీ నడిపేవారికి మెయింటెనెన్స్, ఇన్సూరెన్స్ అవసరాల కోసం ఆర్థిక సహాయం రూ. 10,000/-లు అందజేత<br>• చేనేత కుటుంబాలకు సంవత్సరానికి రూ. 24000/-లు ఆర్థిక సహాయం మంజూరు ఉత్తర్వుల అందజేత | • రేషన్‌కార్డులు/ఆరోగ్యశ్రీ కార్డులు<br>• అన్ని రకాల ధృవపత్రాలు<br>• వివిధ కార్పోరేషన్ల నుండి ఆర్థిక సహాయం అందజేస్తూ మంజూరు చేసిన ఉత్తర్వుల అందజేత<br>• ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ<br>• YSR బీమా పథకం క్రింద SC/ST/BC మైనారిటీల కుటుంబాల దరఖాస్తు మేరకు (సహజ/ప్రమాదవశాత్తు సంభవించిన మరణాలు) బీమా ఉత్తర్వులు/సొమ్ము అందజేత<br>• గొర్రెలు, పశువుల బీమా మంజూరు ఉత్తర్వుల అందజేత<br>• YSR కళ్యాణమస్తు మంజూరు ఉత్తర్వుల అందజేత<br>• భూ యజమాన్య/పట్టదార్ పాస్ పుస్తకాల అందజేత<br>• ఇండ్లకు విద్యుత్ సరఫరా కనెక్షన్లు<br>• భవన నిర్మాణ అనుమతుల అందజేత<br>• త్రాగునీటి కుళాయి కనెక్షన్లు | • ఆరోగ్యశ్రీ సేవలు<br>• విపత్తుల నిర్వహణ |

వాలంటీర్లు అవినీతికి, పక్షపాతానికి పాల్పడితే నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నెంబర్ **1902** కు ఫిర్యాదు చేయవచ్చు
వెంటనే విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోబడతాయి




రాష్ట్ర ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ బొత్స సత్యనారాయణ గారు
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు - ప్రజలకు మెరుగైన ప్రయోజనాలు

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గారు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మైనింగ్, భూగర్భవనరుల శాఖామంత్రి

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.




epaper.sakshi.com


'సామాన్యులకు వైద్యం
ఏనాడూ ఖరీదుగా ఉండకూడదు.
అందుకే అందరికీ ఆరోగ్యశ్రీ'

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 145

గురువారం 15-8-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



BIG C — HAPPY INDEPENDENCE DAY & RAKSHA BANDHAN

బిగ్ సి (South India's Most Trusted Mobile Retail Chain) లో The Biggest Freedom & Raksha Bandhan సేల్ సందర్భంగా మొబైల్స్ కొనుగోలుపై 10కోట్ల విలువ గల బహుమతులు మరియు 5% హెచ్‌డీఎఫ్‌సి, హెచ్‌డిబి క్యాష్ బ్యాక్, 30% పేటీయం క్యాష్ బ్యాక్, upto 51% డిస్కౌంట్, 1 Free EMI, upto ₹1100 క్యాష్ బ్యాక్ మరియు సులభ వాయిదాల పద్ధతిలో & 0 Down payment సౌకర్యంతో మొబైల్ కొనుగోలు చేసే అవకాశం కలదు.




LOT
Celebrating 73rd Independence Day
7th ANNIVERSARY SALE
upto 60% OFF
on exchange*
August 10th Onwards
upto ₹2000/- CASH BACK
BAJAJ FINSERV EMI
HDFC BANK We understand your world
ONE TIME SCREEN REPLACEMENT
*on selected models
FREE
LOT ANNIVERSARY SALE
XOLO ZX the next level
6GB | 128GB
LOWEST PRICE
only @10499/-
Paytm
FLAT 30% CASH BACK
1 MONTH EMI FREE
* Conditions Apply
DISCOUNT OFFERS
NOKIA Connecting People 3.1
3GB | 32GB
upto 60% OFF On Exchange*
OPPO A5s
3GB | 32GB
upto 60% OFF On Exchange*
micromax Infinity 2
upto 60% OFF On Exchange*
NEW ARRIVALS
vivo S1
7.5% CASH BACK
OPPO A9
4GB | 128GB
0% Down Payment Processing Fee Interest
mi Redmi 7A
2 YEARS WARRANTY
2/32GB @6399/-
2/16GB @6199/-
realme X Pop-up Generation
4 | 128GB ₹17,499
8 | 128GB ₹19,999
FREE EMI OFFERS
vivo V15 Pro | V15 | Y17
1 MONTH EMI FREE on Bajaj Finserv
oppo F11Pro & F11
1 MONTH EMI FREE on IDFC Bank
PRICE DROP OFFERS
realme 3 Pro
4 | 64GB ₹13,499 ₹14,499
6 | 64GB ₹14,999 ₹15,999
4 | 128GB ₹15,999 ₹16,999
SMART OFFERS
iPhone Xr
15% CASH BACK
vivo Y95
4GB | 64GB
Toreto SOUND BLAST BAR FREE
SAMSUNG Galaxy
A20 | A30 | A50 | A70 | A80
0% Down Payment Processing Fee Interest
Outperform every day
mi Xiaomi
Redmi K20 Pro 6GB + 128GB 8GB + 256GB
Redmi K20 6GB + 64GB 6GB + 128GB
₹1000 CASH BACK ICICI Bank or 0% Down Payment
mi Xiaomi
THE ULTIMATE FREEDOM OFFER
Redmi Note 7 Pro 6GB + 64GB ₹15,499 ₹16,999
Redmi Note 7S 4GB + 64GB ₹12,499 ₹13,999
Redmi 7 3GB + 32GB ₹8,799 ₹10,999
LAVA ONE
SURPRISE GIFT
Karbonn K9MINI
DUAL SIM 3 Mobiles ONLY @1947/-
ఖచ్చితమైన బహుమతులు ఎన్నో..మరెన్నో..
0% DOWN PAYMENT
BAJAJ FINSERV EMI
IDFC FIRST Bank
HDB FINANCIAL SERVICES
HDFC BANK
HOME CREDIT
ICICI Consumer Finance
LOT
Helpline: 1800 123 3567 | www.lotmobiles.com




సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 145

గురువారం 15-8-2019

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు సాక్షి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


## జెండా పండుగకు గోల్కొండ ముస్తాబు



## పదవీ విరమణ వయసు పెంపు

# 3 ప్రతిపాదనలు

**61 ఏళ్లకు పెంచడంపైనే సీఎం దృష్టి**

- దీనిపై నివేదిక ఇవ్వాలని సీఎస్‌కు ఆదేశం
- 60 ఏళ్లయితేనే బెటరంటున్న అధికారులు.. ససేమిరా అన్న సీఎం
- పరిగణనలోకి 33 ఏళ్ల సర్వీసు.. అంతకన్నా తక్కువ సర్వీసు అంశాలు
- ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే తుది నిర్ణయం



సాక్షి ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్: ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపునకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 నుంచి 61 ఏళ్లకు పెంచుతామని మొన్నటి శాసనసభ ఎన్నికలకు ముందు టీఆర్‌ఎస్ హామీ ఇచ్చిన నేపథ్యంలో వీలైనంత త్వరగా ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి పెంపుదల వర్తిస్తుందని ఉద్యోగులు ఆశించినప్పటికీ లోక్‌సభ సాధారణ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోయింది. పదవీ విరమణ వయసును 61 ఏళ్లకు పెంచడానికి సంబంధించి తగిన సూచనలు,

మిగతా 2వ పేజీలో ▶

### 33 ఏళ్ల సర్వీసు పూర్తి చేస్తే..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగిగా 58 ఏళ్ల నాటికి 33 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారికి.. మిగిలిన మూడేళ్ల సర్వీసుతో నిమిత్తం లేకుండా ఉద్యోగంలో కొనసాగడానికి అనుమతిస్తారు. వీరికి పదవీ విరమణ రోజున ఉన్న మొత్తం వేతనంలో మూల వేతనం, కరువు భత్యం మాత్రమే మిగిలిన మూడేళ్ల పాటు నెల వేతనంగా చెల్లిస్తారు. ఇంటి అద్దె అలవెన్స్‌తో పాటు ఇతర ఏ ఇతర ప్రయోజనాలూ లభించవు. పదవీ విరమణ పెంపును బట్టి 61 ఏళ్ల దాకా వీరు ఉద్యోగం చేయాలని భావిస్తే 58 ఏళ్లకు రిటైరైతే వచ్చే పింఛను కంటే రెట్టింపు మొత్తంలోనే.. మూడేళ్ల కాలం పాటు వేతనం లభిస్తుంది. సరిగ్గా 61 ఏళ్లకు పదవీ విరమణ చేసిన నాటి నుంచి ఉద్యోగికి పింఛను ఇవ్వడంతో పాటు ఇతరత్రా రావాల్సిన అన్ని బకాయిలు చెల్లిస్తారు. ఎవరైనా పదవీ విరమణ చేసిన తరువాత మిగిలిన మూడేళ్ల పాటు ఆ ఉద్యోగంలో కొనసాగడానికి అంగీకరించకపోతే అతనికి లభించే అన్ని ప్రయోజనాలు ప్రస్తుత మున్న నిబంధనల ప్రకారం అమలవుతాయి. ఈ విషయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. 33 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన ఆర్డీవో స్థాయి అధికారి లేదా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు మిగిలిన మూడేళ్లపాటు ఉద్యోగంలో కొనసాగితే అతని హోదా, స్థానం అలాగే ఉంటుందా? లేక మారుస్తారా? అనే విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారనేది తెలియడం లేదు. ఈ విషయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తరువాతే తుది నిర్ణయం తీసుకుంటామని ఓ సీనియర్ అధికారి అన్నారు.

### 33 ఏళ్ల సర్వీసు లేకపోతే..

ఆలస్యంగా ఉద్యోగంలో చేరిన వారు త్వరగా పదవీ విరమణ చేస్తే వారికి పూర్తిస్థాయి పింఛను రాదు. అలాంటి వారికి మూడేళ్ల పాటు సర్వీసు కొనసాగించాలన్నది మరో ప్రతిపాదన. ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీ నాటికి 32 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన వారికి ఏడాది, 31 ఏళ్లు పూర్తి చేసిన వారికి రెండేళ్లు, 30 ఏళ్లు అంతకంటే తక్కువ సర్వీసు ఉన్నవారికి మూడేళ్లు సర్వీసు పొడిగిస్తారు. ఉదాహరణకు అక్టోబర్ 1వ తేదీ నుంచి పదవీ విరమణ పెంపు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తే అప్పటికీ 30 లేదా అంతకంటే తక్కువ సర్వీసు పూర్తి చేసిన వారికి పదవీ విరమణ పెంపు పూర్తిస్థాయిలో అమలవుతుంది. 61 ఏళ్లు నిండేదాకా వారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి లేదా అధికారిగానే కొనసాగుతారు.

### మొత్తానికి అమలు చేస్తే..

మొత్తం ఉద్యోగులందరికీ 61 ఏళ్లు వర్తింపజేయాలన్నది మరో ప్రతిపాదన. గరిష్ట సీనియారిటీ కలిగిన ఉద్యోగులను మిగిలిన మూడేళ్లు సర్వీసులో కొనసాగిస్తే వారికి రావాల్సిన జీతభత్యాల్లో అనూహ్యమైన పెరుగుదల ఉంటుందని, ఇది ఖజానాకు భారమవుతుందన్నది ఉన్నతాధికారుల ఆలోచనగా ఉంది. వీటన్నిటి కంటే పదవీ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచితే ఏ ఇబ్బందీ ఉండదన్న ఉన్నతాధికారుల సూచనతో సీఎం ఏకీభవించలేదని తెలిసింది. మాటిచ్చిన ప్రకారం 61 ఏళ్లకు పెంచాలన్న అభిప్రాయంతో ఆయన ఉన్నట్లు సమాచారం. ఏదేమైనా ఈ నెలాఖరుకు దీనిపై స్పష్టత వస్తుందని, అక్టోబర్ 1 నుంచి అమలు చేసే అవకాశం ఉన్నదని ఉన్నతాధికారవర్గాలు వెల్లడించాయి.






# హెల్త్ స్కాన్



### అందరికీ ఆరోగ్య పరీక్షలు

- ఈనెల 26 నుంచి సెప్టెంబర్ 30 వరకు చేపట్టేందుకు ఏర్పాట్లు
- టీబీ, కుష్ఠ సహా 13 రకాల వ్యాధులను గుర్తించడమే ఉద్దేశం
- రోజూ ఉదయం 6:30 నుంచి 9:30 వరకు ఇంటింటికీ తిరిగి పరీక్షలు
- ఆశ, ఏఎన్‌ఎం తదితర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహణ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ యోగితా రాణా ఉత్తర్వులు జారీచేశారు. కుష్టు, టీబీ, పాలియేటివ్ కేర్, మానసిక వైద్యం, అసంక్రమిత వ్యాధులు సహా మొత్తం 13 రకాల వ్యాధులను గుర్తించి వాటిని నయం చేయాలన్నదే ఈ పథకం ఉద్దేశమని వైద్య ఆరోగ్య శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 30 వరకు గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి స్క్రీనింగ్

మిగతా 2వ పేజీలో ▶











## మోదీకి జైకొట్టిన భారత్

- ప్రధాని మోదీ పాలన బాగుందని 71 శాతం మంది కితాబు
- ఇండియాటుడే–కార్వీ 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో వెల్లడి
- భారత్‌కు కులతత్వం, సీమాంతర ఉగ్రవాదమే ప్రధాన సమస్య
- ప్రతిపక్షాలకు మమతా బెనర్జీయే సరైన నేత
- నిరుద్యోగమే ప్రధాన సమస్య
- సర్వేలో అభిప్రాయాలు పంచుకున్న 19 రాష్ట్రాల ప్రజలు

5లో



## అభినందన్‌కు వీరచక్ర

- పాకిస్తాన్‌కు చెందిన శత్రు విమానాన్ని కూల్చేసిన అనంతరం మూడు రోజుల పాటు పాక్‌లో బందీగా ఉన్న ఐఏఎఫ్ వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌కు వీరచక్ర శౌర్య పురస్కారం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సైనిక పురస్కారాలను రక్షణ శాఖ ప్రకటించింది.

- వివరాలు 5లో



## కశ్మీరీలకు భారీ ప్రయోజనాలు

- ఆర్టికల్ 370 రద్దుతో వారికే అత్యంత లాభం
- 'జీవిద్దాం, జీవించనిద్దాం' అనేది భారతీయులు అనుసరించే సూత్రం
- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి కోవింద్

- వివరాలు 5లో









సాక్షి రౌండప్ నల్లగొండ | గురువారం | ఆగస్టు | 15 | 2019 | www.sakshi.com



# ఆ రాత్రి హైదరాబాద్‌లో ఏం జరిగింది?



**1947,** ఆగస్టు 14 అర్ధరాత్రి... హైదరాబాద్ సంస్థానం భారత్‌లో భాగంగా లేదు. దేశమంతటా మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్య్ర సంబరాల్లో మునిగి తేలుతుంటే హైదరాబాద్ నిజాం నిరంకుశ పాలనతో సతమతం అవుతోంది. అటు పాకిస్తాన్‌లోనూ, ఇటు భారత్‌లోనూ భాగం కాబోమనీ, హైదరాబాద్ స్వతంత్రంగానే కొనసాగుతుందని నిజాం రాజైన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ప్రకటించుకున్నాడు. అంతకు ముందే ఎలాగైనా దేశ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సంకేతంగా ఆగస్టు 15న హైదరాబాద్‌లో జాతీయ జెండా ఎగురవేయాలని భావించిన నాటి కాంగ్రెస్ నాయకులు రామానంద తీర్థ తదితరులు ఢిల్లీ వెళ్లారు. స్వయంగా జవహర్ లాల్ నెహ్రూ జాతీయ జెండాని రామానంద తీర్థకి ఇచ్చారు. హైదరాబాద్ తిరిగి వచ్చి ఆగస్టు 15న హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేందుకు రామానంద తీర్థ ఇతర కాంగ్రెస్ సభ్యులతో కలిసి రహస్యంగా అన్ని ఏర్పాట్లూ చేశారు. అయితే అప్పటికే హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉంది. కాంగ్రెస్ పార్టీ, ఆర్య సమాజ్ కార్యకర్తల రహస్య స్థావరాలపై దాడులు చేసిన పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. ఆగస్టు 15 తెల్లవారు ఝామున 3 గంటలకు రామానంద తీర్థని అరెస్టు చేశారు. ఆ తరువాత జీ.ఎస్. మేల్కొటేని సైతం అదుపులోకి తీసుకున్నారు. కృష్ణమాచార్య జోషిని కూడా అరెస్టు చేశారు. ఇంకా హైదరాబాద్ అంతటా అరెస్టుల పర్వం కొనసాగింది. అరెస్టు చేసిన వారిని చెంచల్‌గూడ జైలులో ఉంచారు. అయితే అరెస్టయిన వారు జైలు గోడల మధ్యనుంచి సైతం నినాదాలతో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఆహ్వానించారు. 1947, ఆగస్టు 14న యావత్ భారతదేశం ఆ అమూల్యమైన ఘడియల కోసం ఎదురుచూస్తోంది. అర్ధరాత్రి 12 గంటలకు అన్ని రేడియోలూ ఢిల్లీలో జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసం కోసం వేచి చూస్తున్నాయి. నెహ్రూ, డాక్టర్ రాధాక్రిష్ణన్ నవభారత నిర్మాణం ఆవిష్కృతమవుతోందని ప్రకటించినప్పుడు ఎంతో ఉద్వేగానికి లోనయ్యాము అంటూ రామానంద తీర్థ తన పుస్తకంలో రాసుకున్నారు.

## చట్టాలను గౌరవించడమూ దేశభక్తే



స్వాతంత్య్ర సాధనలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అయినా వెనకడుగు వేయకుండా అనేక పద్ధతుల్లో పోరాటం చేశారు. వారందరి త్యాగాల ఫలితంగా స్వాతంత్య్రం వచ్చింది. ప్రస్తుతం మనం అనుభవించే ప్రాథమిక హక్కులు ఎంతో మంది త్యాగాల ఫలితంగా వచ్చినవే. స్వాతంత్య్ర దినాన ప్రతీ పౌరుడు ఎక్కడ వీలైతే అక్కడ.. వేడుకల్లో పాల్గొనాలి. చాలామందికి దేశభక్తి ఉన్నా. దాన్ని ఎలా చూపాలో తెలియదు. చట్టాలను గౌరవించాలి.. నిబంధనలు పాటించాలి. తోటివారికి సాయపడాలి. సేవ చేయాలంటే డబ్బులుండాలన్నది అపోహ మాత్రమే.

– కమలాసన్‌రెడ్డి,
కమిషనర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్

---

## క్లుప్తంగా...

### ఇద్దరు అధికారులకు రాష్ట్రపతి పోలీసు పతకాలు

**తెలంగాణకు మొత్తం 12 పోలీసు మెడల్స్**

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్ర పోలీసు విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు పోలీస్ ఉన్నతాధికారులను రాష్ట్రపతి పోలీసు పతకాలు (పీపీఎం) వరించాయి. ఆపరేషన్స్ విభాగానికి నేతృత్వం వహిస్తున్న అదనపు డీజీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, నక్సల్ వ్యతిరేక నిఘా విభాగం చీఫ్ డాక్టర్ టి.ప్రభాకర్‌రావు వీటిని సొంతం చేసుకున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని ఏటా కేంద్రం పోలీసులకు ప్రకటించే పతకాల జాబితా బుధవారం విడుదలైంది. జాబితాలో రాష్ట్రానికి చెందిన అధికారులు 12 మంది ఉన్నారు. వీరిలో ఇద్దరికి ప్రెసిడెంట్ పోలీస్ మెడల్స్ (పీపీఎం), 10 మందికి ఇండియన్ పోలీస్ మెడల్స్ (ఐపీఎం) దక్కాయి. ఇండియన్ పోలీస్ మెడల్ (ఐపీఎం) పతకాలు అందుకున్న వారిలో ఎం. రమేశ్ (ఎస్పీ, టీఎస్ఎస్‌పీ), మహమ్మద్ గౌస్ (అడిషనల్ ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్, జోగులాంబ), ఆర్.బాల రంగయ్య (డీఎస్పీ, వరంగల్), కె.బాల రామిరెడ్డి (సీఐడీ డీఎస్పీ), వై.రాంబాబు (డీఎస్పీ, టీఎస్‌పీఏ), వెంకటరామయ్య (ఇన్‌స్పెక్టర్, గ్రేహౌండ్స్), ఎస్.ఎ.సత్తార్ (ఇన్‌స్పెక్టర్ టీఎస్ఎస్‌పీ), జి.మధుసూదన్ (ఏఎస్సై, చార్మినార్), ఎన్.హనుమంత్ గౌడ్, (హెడ్ కానిస్టేబుల్, నార్సింగి), టి.వెంకటేశ్వర్లు (హెడ్ కానిస్టేబుల్ వీ అండ్ ఈ) ఉన్నారు.

**జైలు అధికారులకు కరెక్షనల్ సర్వీస్ మెడల్స్**

తెలంగాణ జైళ్ల విభాగం అధికారులకు రాష్ట్రపతి కరెక్షనల్ సర్వీస్ మెడల్స్ దక్కాయి. చంచల్‌గూడ సెంట్రల్ జైలు చీఫ్ హెడ్ వార్డర్ పి.భిక్షపతి, జైళ్ల విభాగం డైరెక్టర్ జనరల్ ఆఫీస్‌లోని హెడ్ వార్డర్ ఎస్.కృష్ణయ్యలకు ప్రతిభా పురస్కారం కేటగిరీలో కరెక్షనల్ సర్వీస్ మెడల్ దక్కింది.

**ఫైర్ సర్వీస్ అధికారులకు రాష్ట్రపతి మెడల్స్**

తెలంగాణలోని ఫైర్ సర్వీస్ అధికారులు గుమ్మడి వెంకటనారాయణరావు, లాడెళ్ల దయాకర్, బండారి మల్లికార్జున యాదవ్‌లకు రాష్ట్రపతి మెడల్స్ లభించాయి.

### ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నామినేషన్లు

**16న స్క్రూటినీ.. 19 వరకు ఉపసంహరణ**

**సాక్షి, హైదరాబాద్:** శాసన మండలిలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 7న ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం బుధవారం ముగిసింది. టీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఈ నెల 7న రెండు సెట్ల నామినేషన్ల పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణకు చివరి రోజైన బుధవారం శ్రమజీవి పార్టీకి చెందిన భోజరాజ్ కోయల్కర్ తన మద్దతుదారులతో వచ్చి రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న శాసన మండలి కార్యదర్శికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. వారం రోజుల పాటు సాగిన నామినేషన్ల దాఖలు కార్యక్రమంలోఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక స్థానానికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేసినట్లు ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం ప్రకటించింది. ఈ నెల 16న నామినేషన్ల స్క్రూటినీ, 19న ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. ఎన్నిక అనివార్యమయ్యే పక్షంలో ఈ నెల 26న పోలింగ్ నిర్వహించి.. అదే రోజు సాయంత్రం ఫలితాన్ని ప్రకటిస్తారు.

### వీఆర్ఏ నియామకాలపై త్వరలో విధివిధానాలు

**సాక్షి, హైదరాబాద్:** వీఆర్ఏ నియామక ప్రక్రియ విధివిధానాలను ఖరారు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రిక్రూట్‌మెంట్ నిషేధం ఉన్న సమయంలో వీఆర్ఏలను దొడ్డిదారిన నియమించినట్లు ఫిర్యాదులు రావడంతో అప్పుడు నియమితులైన సిబ్బంది జాబితాను పంపాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) ఇటీవల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ క్రమంలో ఉమ్మడి పది జిల్లాల రెవెన్యూ అధికారులు, పాలనాధికారుల (ఏఓ)తో నిషేధిత కాలంలో వీఆర్ఏల నియామకంపై ఆరా తీశారు. ఈ సమాచారాన్ని ఈనెల 16 వరకు తనకు నివేదించాలని ఆదేశించారు.

### అక్టోబర్‌లో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

**సాక్షి, హైదరాబాద్:** ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు అక్టోబర్‌లో నిర్వహిస్తామని టాస్ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర శర్మ తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఈనెల 16 నుంచి 26 వరకు మీ సేవ/టీఎస్ ఆన్‌లైన్/ఏపీ ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి 30 వరకు రూ. 25 ఫైన్‌తో, వచ్చేనెల 4 నుంచి 11 వరకు రూ.50 ఫైన్‌తో ఫీజు చెల్లించొచ్చన్నారు. అభ్యర్థులు పేమెంట్‌ను చలాన్ లేదా డీడీ రూపంలో చెల్లించరాదని సూచించారు.

---

# తెలుగు విద్యార్థులకు అన్యాయం..

- నేషనల్ ఫెలోషిప్‌లో 54 మందికే అవకాశం
- మెరిట్ ఉన్నా ఎంపిక చేయలేదని ఆవేదన
- ప్రక్రియ పారదర్శకంగా జరగలేదంటూ ఆరోపణ
- ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిశోధన విద్యార్థులు
- నేషనల్ ఫెలోషిప్‌లను ప్రకటించిన యూజీసీ

**సాక్షి, హైదరాబాద్:** నేషనల్ ఫెలోషిప్ ఎంపికలో తెలంగాణ, ఏపీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలుగు పరిశోధన విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశోధన విద్యార్థులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇచ్చే నేషనల్ ఫెలోషిప్‌లో తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థుల మెరిట్‌ను పరిగణనలోకి తీసుకోకుండానే ఎంపిక చేసిందని ఆరోపిస్తున్నారు. 2018–19 సంవత్సరానికి సంబంధించి నేషనల్ ఫెలోషిప్‌నకు ఎంపికైన ఓబీసీ విద్యార్థుల జాబితాను యూజీసీ బుధవారం ప్రకటించింది. మొత్తం 1,000 మందిని ఎంపిక చేస్తే తెలుగు రాష్ట్రాల నుంచి 54 మంది తెలుగు వారే ఎంపికయ్యారు. మరో 13 మంది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులను కలుపుకొంటే తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 67 మంది మాత్రమే ఎంపికయ్యారు. పరిశోధనలో మేటిగా ఉన్న తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా, ఇతర రాష్ట్రాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు ఎంపికయ్యారని పరిశోధన విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపిక ప్రక్రియలో లోపం ఉందని ఆరోపిస్తున్నారు. యూజీసీ ఎంపిక కమిటీ కావాలనే తెలుగు విద్యార్థులపై వివక్ష చూపిందని పేర్కొంటున్నారు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి..?**

నేషనల్ ఫెలోషిప్‌నకు దరఖాస్తు చేసే విద్యార్థి ఎంఫిల్/పీహెచ్‌డీలో రిజిస్టర్ అయి ఉండాలి. వారి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.6 లక్షలలోపు ఉన్న వారే ఈ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని యూజీసీ ప్రకటించింది. ఈ అర్హతలతో పాటు విద్యార్థులకు పీజీలో వచ్చిన మార్కుల ఆధారంగా (మెరిట్) ఎంపిక చేస్తామని యూజీసీ ప్రకటించింది. అన్ని అర్హతలు కలిగి ఎంపికైన వారికి మొదటి రెండేళ్లు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కింద నెలకు రూ.25 వేల చొప్పున, తర్వాత సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కింద నెలకు రూ.28 వేల చొప్పున యూజీసీ ఇస్తుంది. కంటింజెన్సీ కింద మొదటి రెండేళ్లు ఏటా కనీసంగా రూ.10 వేలు, రెండేళ్ల తర్వాత ఏటా కనీసంగా రూ.20 వేలు ఇస్తుంది. ఈ నిబంధల ప్రకారం అర్హత కలిగిన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఐదారు వందల మంది దరఖాస్తు చేసుకున్నట్లు రాష్ట్ర పరిశోధన విద్యార్థులు చెబుతున్నారు. అందులో 54 మందినే ఎంపిక చేయడం దారుణమని వాపోతున్నారు. ఈ ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా లేదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.

**తెలుగు విద్యార్థులపట్ల వివక్షే**

ఇది ముమ్మాటికీ తెలుగు విద్యార్థుల పట్ల వివక్షే. ఏ ప్లస్ గ్రేడ్ అక్రెడిటేషన్ కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 7 మందినే ఎంపిక చేయడం సరికాదు. ఇక్కడ నెట్/సెట్ కలిగిన వారు వేలల్లో ఉన్నారు. పీహెచ్‌డీలు చేస్తున్న వారు ఉన్నారు. నాణ్యమైన పరిశోధన ఇక్కడే జరుగుతోంది. యూజీసీలో తెలుగు రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల అన్యాయం జరిగింది. కావాలనే తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అన్యాయం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించి తెలుగు విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలి.

– విద్యార్థి నిరుద్యోగ ఫ్రంట్ చైర్మన్
చెనగాని దయాకర్



స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశ చిత్రపటం ఆకారంలో కూర్చున్న కరీంనగర్‌లోని సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు

---

## 3 ప్రతిపాదనలు

▶ మొదటి పేజీ తరువాయి

సలహాలతో నివేదిక ఇవ్వాలని సీఎం జూన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించినట్లు సమాచారం. కేంద్రంతోపాటు దేశంలోని పలు రాష్ట్ర ప్రభుత్వాలు రిటైర్మెంట్ వయసును 58, 60 ఏళ్లుగా రెండు శ్లాబ్‌ల్లో అమలుచేస్తున్నాయి. కొత్తగా 61 సంవత్సరాలకు పెంచడం వల్ల ఏమైనా న్యాయపరమైన ఇబ్బందులు ఉంటాయేమోనన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల బృందం పలుసూచనలు, సలహాలతో నివేదిక సిద్ధం చేసింది. దీనిప్రకారం 33 సంవత్సరాల సర్వీసు కాలాన్ని పూర్తి చేసిన ఉద్యోగులను ఒక కేటగిరిలోకి, అంతకంటే తక్కువ సర్వీసు కలిగిఉన్న ఉద్యోగులను మరో కేటగిరిలోకి తీసుకుని పదవీవిరమణ వయసు పెంపుదల అమలుచేయాలని భావిస్తోంది. ఈ ఏడాది అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి పదవీ విరమణ చేసే ఉద్యోగుల జాబితా (సీనియారిటీ ఆధారంగా) కూడా సిద్ధం చేసింది. అన్నీ అనుకూలిస్తే అక్టోబర్1 నుంచి పెంపుదలను వర్తింపజేయాలని సీఎం భావిస్తున్నారని ఓ ఉన్నతాధికారి చెప్పారు. వీలైతే ఆగస్టు 15నాటి ముఖ్యమంత్రి ప్రసంగంలో దీనిని ప్రస్తావించే అవకాశం ఉన్నదని ఆ అధికారి వెల్లడించారు.

## హడావుడిగా ఎందుకు జరిపారు?

- గడువు ఎందుకు తగ్గించారో చెప్పండి
- మున్సిపల్ ఎన్నికల ప్రక్రియపై హైకోర్టు సందేహాలు
- విచారణ 16కి వాయిదా



**సాక్షి, హైదరాబాద్:** మున్సిపల్ వార్డుల విభజన ఏవిధంగా చేశారో, గతంలో చెప్పినట్లుగా ఎన్నికల ప్రక్రియకు అవసరమని చెప్పిన గడువును ఎందుకు తగ్గించారో చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పాత మున్సిపల్ చట్టానికి, కొత్త మున్సిపల్ చట్టానికి మధ్య ఉన్న తేడాను కూడా వివరించాలని కోరింది. ఈ వివరాల్ని శుక్రవారం (16వ తేదీ) నాడు జరిగే విచారణ సమయంలో తెలియజేయాలని ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ముందస్తు ప్రక్రియ లోపభూయిష్టంగా జరిగిందని పేర్కొంటూ నిర్మల్ జిల్లాకు చెందిన కె.అంజుకుమార్‌రెడ్డి, మేడ్చల్ జిల్లాకు చెందిన డాక్టర్ ఎస్.మల్లారెడ్డి వేరువేరుగా దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాలను బుధవారం ధర్మాసనం విచారించింది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ లోపభూయిష్టంగా జరిగిందనే పలు మున్సిపాలిటీ ఎన్నికలపై సింగిల్ జడ్జి స్టే ఆదేశాల్ని రద్దు చేయాలని, పిల్స్‌ను కొట్టేయాలని ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. వీటన్నింటినీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను 16వ తేదీకి వాయిదా వేసింది. ఎన్నికల ప్రక్రియను 109 రోజుల్లో చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఒక్క రోజులోనే చేస్తామంటే ఎలాగని ధర్మాసనం ప్రశ్నించింది. 109 రోజలని చెప్పి 100 రోజుల్లో చేస్తే పర్వాలేదని, ఎనిమిది రోజుల్లోనే చేసేయడంపైనే తమకు సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొంది. హడావుడిగా ప్రక్రియను ఎందుకు చేయాల్సి వచ్చిందో చెప్పాలని వివరణ కోరింది. వార్డుల విభజన ప్రక్రియ గతంలో ఎలా ఉండేదో.. ఇప్పుడు అనుసరిస్తున్న విధానం ఏమిటో కూడా వివరించాలని ఆదేశం చింది.

## మెడికల్ సీట్ల భర్తీపై తీర్పు వాయిదా

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రంలో రెండో విడత ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలను సవాల్ చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. దీంతో తీర్పు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. తొలి విడతలో మిగిలిన సీట్లను రెండో విడతలో భర్తీ చేసేటప్పుడు ముందుగా ఓపెన్ కేటగిరీ సీట్లు భర్తీ చేయకుండా రిజర్వేషన్ కేటగిరీ సీట్లు భర్తీ చేయడం జీవో 550కి విరుద్ధమంటూ ఆదిలాబాద్‌కు చెందిన భావన ఇతరులు పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై బుధవారం మరోసారి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, పి.కేశవరావులతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది ఎ.సత్యప్రసాద్ వాదిస్తూ.. కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయం రెండో విడత కౌన్సెలింగ్ జీవో 114 ప్రకారం చేయడం చెల్లదని పేర్కొన్నారు. జీవో 550 ప్రకారం చేస్తేనే రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు న్యాయం జరుగుతుందన్నారు. అడ్మిషన్లు భర్తీ అయిన సమాచారాన్ని బట్టి ఖాళీలను రెండో విడతలో భర్తీ చేస్తామని కాళోజీ వర్సిటీ తరఫు న్యాయవాది ప్రభాకర్‌రావు చెప్పారు.

## గాడ్సే వారసులు నన్ను హతమారుస్తారేమో?

**ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ**



**సాక్షి, హైదరాబాద్:** గాడ్సే వారసులు తనను హతమార్చినా ఆశ్చర్యపోనవసరం లేదని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మహాత్మా గాంధీనే చంపేసిన వారికి అసదుద్దీన్ ఒవైసీ ఒక లెక్కా? అని ప్రశ్నించారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం మాత్రం తాను ఆపబోనని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో అసద్ జాతీయ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో ప్రజలు సంతోషంగా ఉన్నారన్న బీజేపీ వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఎద్దేవాచేశారు. కశ్మీరీలు సంతోషంగా ఉంటే ఆ సంతోషాన్ని పంచుకునేందుకు ఫోన్లు ఎందుకు కట్ చేశారని ప్రశ్నించారు. వెంటనే కశ్మీర్‌లో ఆంక్షలు ఎత్తేయాలని, కమ్యూనికేషన్ వ్యవస్థల్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. ఇది ఇక్కడితో పోదని, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలకు కూడా విస్తరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో ముస్లిమేతర వ్యక్తిని సీఎంగా చూడాలన్న లక్ష్యంతోనే రాష్ట్రాన్ని విడదీశారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు ఎపుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే ఎమ్మెల్యేలకు డివిజన్ల వారీగా బాధ్యతలను అప్పగించామని అసద్ తెలిపారు.

## నేటి వరకు ఐసెట్ వెబ్‌ఆప్షన్ల గడువు

**సాక్షి, హైదరాబాద్:** ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ గడువును గురువారానికి పొడిగించారు. ఈ మేరకు ఐసెట్ ప్రవేశాల కమిటీ బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఐసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించింది.

---

# ఇక నేరుగా చంద్రుడి వైపే

- విజయవంతంగా లూనార్ ఆర్బిట్ ట్రాజెక్టరీ
- ఈ నెల 20న చంద్రుడి కక్ష్యలోకి..
- సెప్టెంబర్ 2వ తేదీ ఆర్బిటర్ నుంచి విడిపోనున్న ల్యాండర్
- 7వ తేదీన చంద్రుడి ఉపరితలంపై దిగనున్న ల్యాండర్



**సూళ్లూరుపేట:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్ కేంద్రంలోని రెండో ప్రయోగవేదిక నుంచి గత నెల 2న నింగికేగిన చంద్రయాన్–2 మిషన్ బుధవారం వేకువజామున 2.21 గంటలకు భూ మధ్యంతర కక్ష్య నుంచి చంద్రుడి వైపునకు ప్రయాణం చేస్తూ ముందుకు సాగుతోంది. బుధవారం 2.21 గంటలకు 1203 సెకెండ్ల పాటు చంద్రయాన్–2 మిషన్లో అంతర్భాగమైన ఆర్బిటర్‌లోని ఇంధ నాన్ని మండించి (లూనార్ ఆర్బిట్ ట్రాజెక్టరీ) ద్వారా అరోసారి కక్ష్య దూరాన్ని పెంచుకుంటూ చంద్రుడి వైపునకు మళ్లించే ప్రక్రియను విజయవంతంగా చేపట్టారు. బెంగళూరు సమీపంలో బైలాలులో వున్న భూనియంత్రిత కేంద్ర (మిషన్ అపరేటర్ కంట్రోల్ సెంటర్) నుంచి ఇస్రో చైర్మన్ డాక్టర్ కే శివన్ ఆధ్వర్యంలో కక్ష్య దూరాన్ని పెంచే ప్రక్రియను ఆరోసారి విజయవంతంగా నిర్వహించారు. జీఎస్ఎల్‌వీ మార్క్3–ఎం1 ఉపగ్రహ వాహకనౌక ద్వారా చంద్రయాన్–2 మిషన్‌ను భూమికి దగ్గరగా 170 కిలోమీటర్లు, భూమికి దూరంగా 45,475 కిలోమీటర్లు ఎత్తులో భూమధ్యంతర కక్ష్యలోకి ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. చంద్రుడి పైకి ప్రయాణంలో భాగంగా ఆగస్టు 20 నాటికి ఆర్బిటర్ ల్యాండర్, రోవర్‌ను మోసుకుని చంద్రుడి కక్ష్యలోకి వెళుతుంది. సెప్టెంబర్ 2వ తేదీన ఆర్బిటర్ నుంచి ల్యాండర్ విడిపోయే ప్రక్రియను చేపడతారు. సెప్టెంబర్ 7వ తేదీన చంద్రుడిపై ఉపరితలంపై దక్షిణం ధృవం వైపు మృధువైన ల్యాండింగ్ చేయనున్నారు. 7నే చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్ దిగిన నాలుగు గంటల తరువాత అందులో నుంచి రోవర్ బయటకు వచ్చే విధంగా ఈ ప్రయోగాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు డిజైన్ చేశారు.

---

# హెల్త్ స్కాన్

▶ మొదటి పేజీ తరువాయి

ప్రక్రియ చేపడతారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది బృందాలుగా ఏర్పడతారు. డ్వాక్రా, స్వయం సహాయక గ్రూపులు, అంగన్‌వాడీ సభ్యుల సహకారం తీసుకుంటారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో స్క్రీనింగ్ చేసి సంబంధిత నివేదికను రోజూ జిల్లా కార్యాలయానికి పంపించాలి. అదే నివేదికను విలేజ్ హెల్త్ సర్వీస్ యాప్‌లో నమోదు చేయాలని యోగితా రాణా కోరారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థాయి సామాజిక ఆరోగ్య కార్యకర్తలు గ్రామంలో ఉదయం 6 గంటల నుంచి 9.30 గంటల వరకు ఇంటింటికీ తిరిగి ప్రజలను స్క్రీనింగ్ చేస్తారు. రోజూ 20 ఇళ్ల చొప్పున స్క్రీనింగ్ చేయాలి. ఇద్దరు చొప్పున ఒక టీమ్‌గా ఏర్పడి పని చేయాల్సి ఉంటుంది. దాదాపు కోటి కుటుంబాలను ఈ సందర్భంగా కలిసే అవకాశముంది. యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రాం అని పేర్కొంటున్నా.. పేరుకే యూనివర్సల్ హెల్త్ స్కీం అంటున్నారు కానీ.. సమగ్ర ఆరోగ్య సర్వే చేపడుతున్నట్లు ఎక్కడా కనిపించట్లేదని వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

**ఇవీ మార్గదర్శకాలు..**

- హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతి ఇంటికి సంబంధించి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలి. ఇది ముమ్ముందు గ్రామాల వారీగా ఆరోగ్య రికార్డు తయారు చేయడానికి వీలవుతుంది.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరిగే పరీక్షలకు ఓ మెడికల్ ఆఫీసర్ నేతృత్వం వహిస్తారు. సబ్ సెంటర్‌కు ఏఎన్ఎం పర్యవేక్షణగా ఉంటారు.
- ఉదయం 6.30 నుంచి 9.30 వరకు స్క్రీనింగ్ ప్రక్రియ ఉంటుంది. ఒకవేళ ఆ సమయంలో ఎవరైనా లేకుంటే సాయంత్రం వెళ్లాల్సి ఉంటుంది.
- కుటుంబ సభ్యులకు ఉన్న వ్యాధులు, అనుమానిత రోగాలను గుర్తించి నమోదు చేయాలి. వాటిని అదే రోజు జిల్లా వైద్యాధికారికి పంపాలి.
- టీబీ కేసులు ఏవైనా ఉంటే నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలి.
- ఏదైనా వ్యాధి ఉన్నట్లు అనుమానిస్తే ప్రొటోకాల్ ప్రకారం సంబంధిత పరీక్షలను వారం రోజుల్లో చేయించాలి.
- ఏదైనా వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగితే ప్రొటోకాల్ ప్రకారం వైద్యం చేయాలి. వైద్యం చేయించే తేదీ కూడా నమోదు చేయాలి.
- రోజువారీ స్క్రీనింగ్ వివరాలను గ్రామ ఆరోగ్య రికార్డులో ఏఎన్ఎంలు నమోదు చేయాలి.
- రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే అందరికీ ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహణ కోసం రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం ఈ నెల 17న ఉంటుంది. జిల్లాల్లో 20 నుంచి 22 వరకు వైద్య సిబ్బందికి శిక్షణ ఇస్తారు.
- కార్యక్రమానికి సంబంధించి వివరాలను ఈ నెల 24, 25 తేదీల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రకటిస్తారు.

## గవర్నర్ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు



**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్ర ప్రజలకు గవర్నర్ నరసింహన్ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యోద్యమాన్ని స్మరించుకోవడంతో పాటు దేశ అభ్యున్నతికి పునరంకితం కావాల్సిన రోజు ఇదని పేర్కొన్నారు. ఎన్నో తరాల దేశ భక్తుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు. స్వేచ్ఛా ఫలాలను ఆస్వాదించడానికి వీలు కల్పించిన దేశభక్తులందరినీ స్మరించుకునే సమయమని అన్నారు.

**నేడు రాజ్‌భవన్‌లో రక్షాబంధన్ వేడుకలు**

రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రక్షాబంధన్ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్ దంపతులు పాల్గొననున్నారు. నగరంలోని పాఠశాలల విద్యార్థులు, నగర పౌరులను గవర్నర్ దంపతులు కలుసుకోనున్నారు.



ప్రత్యామ్నాయం బీజేపీ కాదని.. ఆ ఛాన్స్ మాకిచ్చినందుకు థ్యాంక్!!

# డిగ్రీలో మరో 16,911 మందికి సీట్లు

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల్లో చేపట్టిన చివరి దశ స్పెషల్ డ్రైవ్ కౌన్సెలింగ్‌లో 16,911 మందికి సీట్లు లభించాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 16లోగా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్, కాలేజీల్లో రిపోర్టు చేయాలని ప్రవేశాల కమిటీ సూచించింది. ఎయిడెడ్, ప్రైవేటు కాలేజీల్లో మిగిలే సీట్ల భర్తీకి ఈ నెల 16 నుంచి 18లోగా స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని తెలిపింది.

SI & కానిస్టేబుల్స్
T/M NEW BATCH : 19-08-2019@2PM
E/M NEW BATCH : 19-08-2019@8AM
Separate Batches for TM / EM
యూనిక్
9492459622
9059949607

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్య మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No. 03 to 06/2018-19, తేది: 13.08.2019, పని వివరణ (4): TUFIDC రుణ సహాయం క్రింద నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ మున్సిపాలిటీలోని వివిధ ప్రదేశాలలో BT రోడ్లు వేయుట. ECV: రూ. 1.53 కోట్లు. బిడ్ దాఖలు ముగింపు (స్వీకరణ) చివరి తేది: 19.08.2019 ఉ. 11.30 గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PH నిజామాబాద్
DIPR Ro. No. 892-DP/CL/Advt/1/2019-20, Dt: 14.08.2019

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
కేటరింగ్ కాంట్రాక్ట్ ప్రకటన
Procgs.Roc.No.: TTD-80040 (31)/17/2018, తేది: 08.08.2019
3 సంవత్సరాల కాలానికి దిగువ తెలిపిన విధంగా S.V. కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ & డ్యాన్స్ మరియు S.V. నాదస్వరం స్కూల్ హాస్టల్ విద్యార్థులకు ఆహారం అంటే టిఫిన్, లంచ్ మరియు డిన్నర్ తయారు చేయుట మరియు సర్వింగ్ కోసం ఆసక్తి గల వ్యక్తులు / కేటరింగ్ కాంట్రాక్ట్ సంస్థల నుండి టెండర్లు కోరబడుతున్నవి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, TTD, తిరుపతి పేరున సెక్యూరిటీ డిపాజిట్ రూ. 50,000-00లకు DD తీయాలి. సీల్డ్ టెండరు దాఖలుకు ఆఖరు తేది. 31.08.2019న లేదా ఆలోగా. తదుపరి వివరాల కోసం ప్రిన్సిపాల్, S.V. కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ & డ్యాన్స్, TTD, తిరుపతి వారిని సంప్రదించవలెను. సెల్ నం: 9248650663, 0877-2264597.
Roc. No.PR4/13909/Adv.No.209/PRO/2019, తేది: 14.08.2019
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

STUDY MD (MEDICINE) MBBS 2019-2020
UNIVERSITI SAINS MALAYSIA & KLE SOCIETY INDIA
USM KLE SCHOOL OF MEDICAL SCIENCES
BELAGAVI, KARNATAKA.
Under International Student Study Program
NEET (Eligible) English>60% PCB>70%
96764 69494 - 96066 40888 - 98806 33157
CAREER CO-ORDINATORS: No. 6, 1st Floor, PU Building, M.G. Road, BANGALORE-560001. Karnataka, INDIA.

MALLA REDDY COLLEGE OF ENGG. & TECH. (MLRD)
(Autonomous under UGC, Approved by AICTE, Affiliated to JNTUH & Accredited by NAAC with 'A' Grade)
Maisammaguda, Dhulapally (Post Via Kompally), Secunderabad – 500100.
Ph:7207034237, 9133555162 & 9133555183 Website :www. mrcet.ac.in
ADMISSIONS - M.Tech.& MBA 'B' CATEGORY SEATS
Applications are invited for 'B' category seats for the academic year 2019-20.

| Course | Specialization | Shift | Intake | Cat 'B Seats |
|---|---|---|---|---|
| M.Tech | Thermal Engineering | I | 24 | 07 |
| | Machine Design | I | 24 | 07 |
| | | II | 24 | 07 |
| | VLSI & Embedded Systems | I | 24 | 07 |
| | Computer Science & Engg. | I | 30 | 09 |
| | | II | 30 | 09 |
| | Aero Space | I | 30 | 09 |
| | | II | 24 | 07 |
| MBA | | I | 240 | 72 |

Application Form & instructions to candidate can be downloaded from college website or obtained from college office. Applications can be drawn / submitted online or in the college office on or before 20.08.2019 along with cash or DD for Rs. 1000/-, towards Registration fee, drawn in favour of " Principal, Malla Reddy College of Engineering & Technology, Payable at Hyderabad. Admissions will be made on merit basis as per the guidelines issued by Government of Telangana.
Tuition Fee Rs.27,000/- P.A. for MBA & Rs. 57,000/- P.A for M.Tech. ( Subject to final fixation by the TAFRC & Govt.)



బుధవారం కేటీఆర్‌తో కలసి అడుగులు వేస్తున్న సాయిరాం

# కేటీఆర్ చొరవతో వైకల్యంపై విజయం

**పోలియో బాధితుడికి చికిత్సలో టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చొరవ**

సాక్షి, హైదరాబాద్: టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో అంగ వైకల్యంతో బాధపడుతున్న సాయిరాం అనే బాలుడు అందరిలాగా నడిచే స్థితికి చేరుకున్నాడు. ఈ విషయాన్ని కేటీఆర్ ట్విట్టర్‌లో వెల్లడిస్తూ.. 'సీఎం ఆర్‌ఎఫ్ సాయంతో పలు శస్త్రచికిత్సల అనంతరం సాయిరాం సాధారణ స్థితికి చేరుకోవడం ఆనందంగా ఉంది'అని పేర్కొన్నారు. వివరాల్లోకెళ్తే గోదావరిఖనికి చెందిన నాలుగో తరగతి చదువుతున్న సాయిరాం అనే బాలుడికి పోలియో మూలంగా బాల్యంలోనే రెండు కాళ్లు వంకరగా మారి.. నడవలేని స్థితికి చేరుకున్నాడు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి బాలుడు సాయిరాం తల్లిదండ్రులు రాజమల్లు, లక్ష్మి ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌ను కలిసి సాయం కోరారు. సాయిరాంకు పూర్తిస్థాయిలో వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యతను హైదరాబాద్‌కు చెందిన టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కట్టెల శ్రీనివాస్ యాదవ్‌కు అప్పగించారు. దీంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా అవసరమైన ఆర్థిక సాయాన్ని బాలుడి కుటుంబానికి అందజేశారు. నగరంలోని ప్రముఖ ఆసుపత్రిలో శస్త్రచికిత్సల అనంతరం.. సాయిరాం ప్రస్తుతం సొంతగా నడవగలిగే స్థితికి చేరుకున్నాడు. చికిత్సల ద్వారా ప్రస్తుతం పూర్తిగా కోలుకున్న సాయిరాం తన తల్లిదండ్రులతో కలిసి బుధవారం టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను.. బంజారాహిల్స్ నివాసంలో కలుసుకున్నారు. సాయిరాం సాధారణ స్థితికి చేరుకోవడంపై కేసీఆర్ ఆనందం వ్యక్తం చేయగా, బాలుడి తల్లిదండ్రులు కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సాయిరాం బాగోగులు చూసుకోవాల్సిందిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు కేటీఆర్ సూచించారు.

# రేపటి నుంచి ఆరోగ్యశ్రీ సేవలకు బ్రేక్

- నేటితో ముగిసిన ప్రైవేటు ఆసుపత్రుల అల్టిమేటం
- ఇప్పటివరకు రూ.200 కోట్ల బకాయి చెల్లించిన సర్కారు
- రూ.1500 కోట్లు బకాయి ఉందంటున్న యాజమాన్యాలు

సాక్షి, హైదరాబాద్: ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేసేందుకు నెట్‌వర్క్ ఆసుపత్రులు రంగం సిద్ధం చేసుకున్నాయి. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో శుక్రవారం నుంచి సమ్మెకు వెళ్లాలని నిర్ణయించాయి. గురువారం నాటికి బకాయిలు చెల్లించకపోతే 16 నుంచి సమ్మె చేస్తామని వారం కిందటే ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశాయి. బకాయిల కోసం ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం ఇటీవల హైదరాబాద్‌లో ధర్నా కూడా నిర్వహించింది. కానీ రూ.1,500 కోట్ల బకాయిలో రూ.200 కోట్లు మాత్రమే చెల్లించినందున సమ్మెకు వెళ్లక తప్పదని ఆసుపత్రి యాజమాన్యాలు చెబుతున్నాయి. గురువారమైనా ప్రభుత్వం వారితో చర్చలు జరిపి సమ్మెకు బ్రేక్ వేయకుంటే ఆరోగ్యశ్రీ రోగులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులు పడతారు.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

భారతావనికి బీమా
మీ కలలకి భద్రత కల్పిస్తామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము
LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతిక్షణం మీకు తోడుగా
LIC/AR/19-20/05/TEL

SAMSUNG
SMART TV


This Independence Day, enjoy magical experiences with Samsung Smart TV.

Smart GIFTS: amazon echo plus Worth ₹14999 | amazon echo dot Worth ₹4499
Smart EXCHANGE~: Get exclusive exchange top-up vouchers from Cashify on every purchase of Samsung TV — CASHIFY
Smart CUSTOMER FINANCE*: up to 10% Cashback — AXIS BANK, FEDERAL BANK, HDFC BANK, ICICI Bank | 0 Down Payment Balance in 9 EMIs | Long Tenure EMI 18/4 12/4 | Flexi EMI


QLED
Q900 | Q90 | Q80 | Q70 | Q60
Sizes: 247 cm(98") | 207 cm(82") | 189 cm(75") | 163 cm(65") | 138 cm(55") | 123 cm(49") | 108 cm(43")
10 Year No Screen Burn-in Warranty+


4K UHD TV
RU7470 | RU7100 | NU7090
Sizes: 189 cm(75") | 163 cm(65") | 138 cm(55") | 125 cm(50") | 123 cm(49") | 108 cm(43")
2 Year (1+1 Extended) Warranty on Panel


SMART TV
N5470 | N4200 | N4300
Sizes: 108 cm(43") | 80 cm (32")
2 Year (1+1 Extended) Warranty on Panel

Follow Samsung on: @SamsungIndia | @SamsungIndia | SamsungIndia | samsungindia
Terms and Conditions apply. Limited Period offer. For details visit https://www.samsung.com/in/offer/TV-AV/. Offers vary from model to model. Each customer shall receive maximum one gift per product. Samsung reserves the right to replace gifts with other product of equivalent or lesser value in case of non-availability of gifts.~Exchange offer including evaluation of product being exchanged & fulfillment thereof is at the sole discreation of Cashify and subject to their terms and conditions, without any recourse or liability to Samsung. *Finance and cashback offers are provided and fulfilled by third parties at their sole discretion, subject to their terms and Samsung disclaims all the claims/liabilities with respect to the same. +Not applicable on Q900. Functionality of some features may require internet connectivity/ additional subscription. Offers and prices are subject to change without prior notice. All third party logos/ trademark/ content belong to respective third parties and Samsung hereby acknowledges the same. Product images shown are for representational purpose only, actual may vary.
Re+ Please dispose of e-waste and plastic waste responsibly. For more information or for e-waste pick up, please call 1800 40 SAMSUNG (7267864) or 1800 5 SAMSUNG (7267864).
SAMSUNG SMARTPLAZA: ADILABAD: Lavya Industries, Ph.: 9440406508. ARMOOR: Sree Electronics, Ph.: 9010762828. ASIFABAD: Shirdi Sai Enterprises, Ph.: 9440086094. BHAINSA: Sri Raghavendra Enterprises, Ph.: 9440885062. DHARMAPURI: Sri Laxmi Enterprises, Ph.: 9849681066. HUSNABAD: Yashaswi Enterprises, Ph.: 8463936077. Hyderabad: ABIDS: Bajaj Electronics, Ph.: 9502566183. AMEERPET: Sona Systems, Ph.: 040-27846615. ATTAPUR: Pai International, Ph.: 040-40021851. HIMAYATHNAGAR: Byas Photo Retail, Ph.: 9949938170. KHAIRATABAD: IT Mall, Ph.: 9700000490/9703377779. KUKATPALLY-JNTU: Sri Vedic, Ph.: 9963313388. MANIKONDA: Sri Vedic, Ph.: 9100934658/9963313388. PANJAGUTTA: Bajaj Electronics, Ph.: 9121011082. JAGITYAL: Yashaswi Enterprises, Ph.: 08724-225527. JANGAON: Phoenix Retail, Ph.: 9866933312. KODAD: Phoenix Retail, Ph.: 7386838662. KORUTLA: Sri Rama Distributors, Ph.: 9440462141. LUXETIPETT: Balaji Electronics, Ph.: 9550143143. MAHABUBNAGAR: Mallikarjuna Electronics, Ph.: 08542-222588. MANCHERIAL: Balaji Electronics, Ph.: 9949203040. MEDAK: RR Combines, Ph.: 9866388788. NALGONDA: Phoenix Retail, Ph.: 9959036338. NIRMAL: Sree Mohan Distributors, Ph.: 9866107700. RAMAGUNDAM: Yahaswi Enterprises, Ph.: 08728-271177. SIDDIPET: RR Combines, Ph.: 9866388788. SIRCILLA: Tirumala Electronics, Ph.: 9246938899. WANAPARTHY: Pooja Electronics, Ph.: 9247749647. ZAHEERABAD: RR Combines, Ph.: 9866388788.
Cheil-2063/19





## మనతో పాటు ఆ నాలుగు...

నేడు మనం 73వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. మనతో పాటు కాంగో, కొరియా, బహ్రెయిన్, లీచ్‌టెన్‌స్టెయిన్ దేశాలకు సైతం పరాయిదేశ పాలన నుంచి స్వాతంత్ర్యం సిద్ధించింది. పాకిస్తాన్ భారత్‌కన్నా ఒక రోజు ముందు ఆగస్టు 14నే స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న విషయం తెలిసిందే. కొరియా ఆగస్టు 15ని నేషనల్ లిబరేషన్ డే ఆఫ్ కొరియాగా జరుపుకుంటోంది. 1945, ఆగస్టు 15న జపాన్ అధీనంలోని కొరియా ద్వీప కల్పం నుంచి అమెరికా, సోవియట్ యూనియన్ బలగాలను విరమించుకున్నాయి. నార్త్, సౌత్ కొరియాల రెండింటికీ కామన్ పబ్లిక్ హాలిడే ఆగస్టు 15. మూడేళ్ల అనంతరం కొరియా.. ఉత్తర, దక్షిణ కొరియాలుగా విడిపోయింది. ఇక 1971, ఆగస్టు 15న బహ్రెయిన్ బ్రిటిష్ పాలకుల నుంచి స్వాతంత్ర్యం పొందింది. కాంగో 18 దశాబ్దాల పాటు ఫ్రాన్స్ ఆధిపత్యంలో కొనసాగిన తరువాత 1960, ఆగస్టు 15న సంపూర్ణ స్వాతంత్ర్యం పొందింది. ప్రపంచంలోనే ఆరవ



అతి చిన్న దేశం లిచిన్‌స్టెయిన్. జర్మనీ పాలన నుంచి 1866, ఆగస్టు 15న విముక్తి పొందింది. ఆగస్టు 16 లిచిన్‌స్టెయిన్ రాజు రెండవ ఫ్రాంజ్ జోసెఫ్ పుట్టిన రోజు కావడంతో 1940 నుంచి ఆగస్టు 16ని స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటోంది.

### స్వాతంత్ర్యం అంటే తెలుసుకున్నా...



కొన్నేళ్ల క్రితం వరకు స్వాతంత్ర్య దినోత్సవం అంటే సెలవు రోజు.. కుటుంబసభ్యులతో ఇంట్లో గడపవచ్చని భావించేదానిని. అది తెలియనితనం. కానీ బాధ్యతాయుత పౌరురాలిగా మారాక నా ఆలోచనలో మార్పు వచ్చింది. నిజమైన స్వాతంత్ర్యం అంటే ఏంటో తెలుసుకున్నా. సైద్ధాంతిక భావజాలం, అంధ విశ్వాసాల చట్రంలో ఇరుక్కుపోకుండా వాటి నుంచి బయటకు రావాలి. దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలి. – 'రోజా' ఫేమ్ మధుబాల

### దేశానికి ఏమిస్తున్నామో తెలుసుకోవాలి



స్వాతంత్ర్యం కోసం పోరాడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతగా ఉండాల్సిన రోజు. మనకు లభించిన స్వాతంత్ర్యం విలువను చూపించాల్సిన రోజు. అమరుల త్యాగాలను స్మరించుకునేందుకు వేడుకల్లో పాల్గొనాలి. మువ్వన్నెల జెండాకు సెల్యూట్ చేయడం మన బాధ్యత. ఆ రోజు ఎవరికి తోచిన విధంగా వారు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. మన వంతుగా మనం దేశానికి ఏం ఇస్తున్నాం అనేది తెలుసుకోవాల్సిన రోజు. – సినీ నటి పూజా హెగ్డే

# కడలివైపు కృష్ణమ్మ

- ఒకేరోజు 33 టీఎంసీల కృష్ణా జలాలు సముద్రంలోకి విడుదల
- ప్రకాశం బ్యారేజీ నుంచి రెండ్రోజుల్లో 46.5 టీఎంసీలు
- నిండు కుండలుగా ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు
- నేటి నుంచి ఐదు రోజులు కర్ణాటక, మహారాష్ట్రల్లో భారీ వర్షాలు: ఐఎండీ
- పశ్చిమ కనుమల్లో భారీ వర్షాలు కురిస్తే కృష్ణా నది వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం

**సాక్షి, హైదరాబాద్:** కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో జలకళను సంతరించుకున్నాయి. పరీవాహక ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టులు నిండు కుండలుగా మారడంతో దిగువకు వదులుతున్న నీరంతా ప్రకాశం బ్యారేజీ మీదుగా సముద్రంలో కలుస్తోంది. కృష్ణమ్మ ఉరకలెత్తుతుండటంతో రెండ్రోజులుగా ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను పూర్తిగా ఎత్తివేశారు. ప్రకాశం బ్యారేజీలోకి 4,27,635 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా..4,98,781 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ జలాలు హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తున్నాయి. ప్రకాశం బ్యారేజీ నుంచి ఇప్పటివరకూ 46.5 టీఎంసీలు సముద్రంలోకి విడుదల చేశారు. ఇందులో గత 24 గంటల్లోనే 33 టీఎంసీలు విడుదల చేయడం గమనార్హం.

**జలకళ సంతరించుకున్న ప్రాజెక్టులు**

పశ్చిమ కనుమల్లో కొద్దిరోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా, దాని ప్రధాన ఉప నదులు తుంగభద్ర, భీమాలు వరదతో పోటెత్తాయి. కృష్ణా వరద ఉధృతి ఆల్మట్టి, నారాయణపూర్‌లలోకి కొనసాగుతోంది. ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు నిండుకుండలుగా మారడంతో వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు విడుదల చేస్తున్నారు. దాంతో జూరాల ప్రాజెక్టుకి 7.20 లక్షల క్యూసెక్కుల (62.21 టీఎంసీల) ప్రవాహం వస్తుండగా, అదే స్థాయిలో వరదను కిందకు వదులుతున్నారు. జూరాల నుంచి విడుదల చేసిన కృష్ణమ్మకు తుంగభద్ర నుంచి వస్తున్న ప్రవాహం తోడవడంతో శ్రీశైలం ప్రాజెక్టులోకి 8.79 లక్షల క్యూసెక్కుల (76.01 టీఎంసీలు) ప్రవాహం వస్తోంది. దిగువకు 7.51 లక్షల క్యూసెక్కులు(64.89 టీఎంసీలు)ను విడుదల చేస్తున్నారు.

**మూడ్రోజులుగా సాగర్ 26 గేట్లు ఎత్తివేత**

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తుండటంతో గత మూడ్రోజులుగా నాగార్జునసాగర్ 26 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని వదులుతున్నారు. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వ 289.94 టీఎంసీలకు చేరుకుంది. సాగర్‌లోకి 6.19 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా 4.58 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తూ సాగర్‌ను భర్తీ చేస్తున్నారు. సాగర్ నుంచి విడుదల చేసిన జలాల్లో పులిచింతల ప్రాజెక్టులోకి 5.95 లక్షల క్యూసెక్కులు చేరుతున్నాయి. పులిచింతల ప్రాజెక్టులో 36 టీఎంసీలు మాత్రమే ఉంచి మిగిలిన నీరంతా కిందకు వదిలేస్తున్నారు.

**బుధవారం కృష్ణా బేసిన్‌లో ప్రధాన ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహం ఇలా..**
(సాయంత్రం 6 గంటల వరకు)

| ప్రాజెక్టు | పూర్తి సామర్థ్యం | ప్రస్తుత నీటి నిల్వ | ఇన్‌ఫ్లో | అవుట్‌ఫ్లో |
|---|---|---|---|---|
| ఆల్మట్టి | 129.72 | 109.34 | 5,35,185 | 5,70,000 |
| నారాయణపూర్ | 37.64 | 25.76 | 5,80,000 | 5,86,240 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 12,351 | 15,950 |
| జూరాల | 9.65 | 5.97 | 7,20,000 | 7,20,367 |
| తుంగభద్ర | 100.86 | 99.89 | 93,685 | 49,786 |
| శ్రీశైలం | 215.80 | 201.58 | 8,79,664 | 7,51,414 |
| నాగార్జునసాగర్ | 312.04 | 289.94 | 6,19,083 | 4,58,805 |
| పులిచింతల | 45.77 | 36.00 | 5,95,762 | 3,70,215 |
| ప్రకాశం బ్యారేజీ | 3.071 | 3.07 | 4,27,635 | 4,98,781 |

(సామర్థ్యం, నీటినిల్వలు టీఎంసీల్లో, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలు క్యూసెక్కుల్లో)



బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో 250 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

## క్లుప్తంగా...

### హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి: భట్టి



సాక్షి, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ జ్వరాలతో రోగాల పుట్టగా మారిందని కాంగ్రెస్ శాసన సభా పక్ష (సీఎల్పీ) నేత మల్లు భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం మీద కనీస శ్రద్ధ పెట్టడం లేదని, వెంటనే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు మాఫియా చేతుల్లో నడుస్తున్నాయని, వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆరోపించారు.

### అప్పుల కుప్పగా తెలంగాణ: కోమటిరెడ్డి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అప్పుల కుప్పగా మారిపోయిందని, రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతోందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం తాత్కాలిక సచివాలయానికి వచ్చిన వెంకటరెడ్డి ఆర్థిక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావును కలసి పలు అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలోని పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని కాల్వల మరమ్మతులు చేస్తున్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వల నుంచి నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, పశువులకు కూడా నీరు దొరకని పరిస్థితి నెలకొందని వెల్లడించారు.

### 'ముందు నిధులు తెండి'



సాక్షి, హైదరాబాద్: బీజేపీ నేతలు కేంద్రం నుంచి నిధులు సాధించి తెలంగాణ ప్రజల మెప్పు పొందాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణకు ఏం చేసిందో ఆ పార్టీ నేతలు చెప్పాలని బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. విభజన హామీలు, ఇతర సమస్యలను పరిష్కరించకుండా ఇతర పార్టీల్లోని అలిగిన నేతలను చేర్చుకుని తామేదో బలపడిపోతున్నామని అనుకోవడం వారి అవివేకానికి నిదర్శమన్నారు.

### అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి

**ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి**

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 10% అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లు తెలంగాణలో అమలు చేయాలని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆదర్శ్‌నగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్‌తోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వలన వేలాదిమంది నిరుపేద ఓసీలు విద్య, వైద్య ప్రవేశాలలో అవకాశం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 1 నుంచి బీజేపీ సంస్థాగత ఎన్నికలు



సాక్షి, హైదరాబాద్: బీజేపీ సంస్థాగత ఎన్నికలకు రంగం సిద్ధమైంది. సంస్థాగత ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని బీజేపీ జాతీయ పార్టీ మంగళవారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో నిర్ణయించింది. వెనువెంటనే సంస్థాగత ఎన్నికల షెడ్యూల్‌ను జారీ చేసింది. సెప్టెంబర్ 1 నుంచి 30లోగా అన్ని రాష్ట్రాల్లోని బూత్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొంది. అక్టోబర్ 1 నుంచి 31లోగా మండల అధ్యక్ష పదవులకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపింది. నవంబర్ 1 నుంచి 30వ తేదీలోగా జిల్లా అధ్యక్ష పదవులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేసింది. డిసెంబర్ 1 నుంచి 15వ తేదీలోగా రాష్ట్ర అధ్యక్ష పదవులకు, జాతీయ కార్యవర్గ సభ్యుల పదవులకు ఎన్నికలను నిర్వహించేలా షెడ్యూల్ జారీ చేసింది.

# యూటీ ఆలోచన లేదు: లక్ష్మణ్



**హన్మకొండ:** కేంద్ర ప్రభుత్వానికి హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం (యూటీ) చేసే ఆలోచన లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. బుధవారం వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రమైన హన్మకొండలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారన్న ప్రచారంపై అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా స్పందించారు. హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ కావాలని తమ పార్టీ నాయకురాలు సుష్మాస్వరాజ్ పార్లమెంట్‌లో పోరాడారని లక్ష్మణ్ గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం 250 మంది ఎంపీలతో బీజేపీ పార్లమెంట్‌లో పోరాటం చేస్తే.. టీఆర్‌ఎస్‌కు చెందిన ఇద్దరు ఎంపీలు కనపడకుండా పోయారని ఎద్దేవా చేశారు.

**టచ్‌లో టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు**

అధికార టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని లక్ష్మణ్ అన్నారు. టీఆర్‌ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లోపించిన కారణంగా నీటి బుడగలా మారిందని.. ఆ బుడగ ఎప్పుడు పగులుతుందో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంటూ లేకుండా పోయిందని విమర్శించారు. వ్యతిరేకంగా మాట్లాడితే, నిరసనలు తెలిపితే కేసులు పెడుతూ బెదిరిస్తున్నారని, ధర్నాలకు, నిరసనలకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. బంగారు తెలంగాణ అంటూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన సీఎం కేసీఆర్.. కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయి తీసినట్లు రాయలసీమను రతనాల సీమ చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు.

**సెప్టెంబరు 17న అమిత్‌షా రాక**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా హైదరాబాద్ నుంచి సభ్యత్వం తీసుకుంటున్నారని, రాష్ట్రంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ విమోచన దినం కార్యక్రమంలో షా పాల్గొంటారని తెలిపారు. ఆ మరుసటి రోజు బీజేపీలో భారీ చేరికలు ఉంటాయని వివరించారు.

# ప్రగతి సింగారంలో సీఎం

**పరకాల ఎమ్మెల్యే తండ్రి దశదిన కర్మకు హాజరు**

**సాక్షి ప్రతినిధి, వరంగల్:** పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని సీఎం కేసీఆర్ బుధవారం పరామర్శించారు. ధర్మారెడ్డి తండ్రి ఈ నెల 4న మృతిచెందగా.. అప్పుడే ఫోన్‌లో సీఎం పరామర్శించగా బుధవారం వరంగల్ (రూరల్) జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామానికి చేరుకుని దశదిన కర్మకు హాజరయ్యారు. మధ్యాహ్నం 1:50 గంటలకు ఆయన హెలికాప్టర్ దిగగా.. పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్ హరిత, వరంగల్ పోలీస్ కమిషనర్ రవీందర్ కేసీఆర్‌కు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రత్యేక బస్సులో ధర్మారెడ్డి ఇంటికి చేరుకున్న సీఎం.. ఎమ్మెల్యే తండ్రి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుమారు గంటసేపు ప్రగతి సింగారంలో గడిపిన సీఎం.. మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రెడ్యానాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపనేని నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఆరూరి రమేశ్ తదితర నేతలో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై చర్చించారు. మునిసిపాలిటీ ఎన్నికల సన్నద్ధతపై వీరితో మాట్లాడారు. 10–15 రోజుల్లో కాళేశ్వరం నీరు ఎస్సారెస్పీ ద్వారా వరంగల్ జిల్లాకు చేరుతుందని సీఎం ప్రజాప్రతినిధులకు తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం 3:45 గంటలకు హెలీపాడ్ వద్దకు చేరుకుని అక్కడ్నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు.



మల్లారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎం

# టీటీడీపీ వాషవుట్!

- బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్‌లో తమ్ముళ్లు
- నల్లగొండలో మూకుమ్మడి రాజీనామాలు.. వరంగల్, ఖమ్మంలోనూ సేమ్ సీన్
- బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు
- అదే బాటలో ఇందూరు, పాలమూరు జిల్లాల నేతలు



**సాక్షి, హైదరాబాద్:** తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఖాళీ అయిపోతోంది. రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు అడుగంటిన ఆ పార్టీలో మిగిలిపోయిన నియోజకవర్గ, మండలస్థాయి నేతలంతా బీజేపీ బాటపడుతున్నారు. బీజేపీ అధిష్టానం ప్రత్యేక ఆపరేషన్‌తో రాష్ట్రంలో నలుగురైదుగురు ముఖ్య నేతలు మినహా అందరూ త్వరలోనే కమలదళంలో చేరనున్నారు. ఈ మేరకు నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని పార్టీ నేతలు మూకుమ్మడి రాజీనామాలు ప్రకటించగా, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో మిగిలిన నేతలు కూడా నేడో, రేపో పార్టీని వీడనున్నారు. 2023 నాటికి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగాలన్న ఆకాంక్షతో బీజేపీ అధిష్టానం ముందుగా రాష్ట్రంలోని టీడీపీ నేతలపై దృష్టిపెట్టి ఆ పార్టీని దాదాపు వాషవుట్ చేస్తుండటం గమనార్హం.

**మునిగిపోయిన నావలో మురవలేం**

తెలంగాణలో మారుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో టీడీపీ మనుగడ ప్రశ్నార్థకమైపోయింది. ఐదారేళ్లుగా జరుగుతున్న పరిణామాలు ఆ పార్టీని నానాటికీ కుదేలు చేశాయి. దీంతో పార్టీలోని మెజారిటీ నేతలు వేరే దార్లు వెతుక్కుంటున్నారు. అయితే, కొందరు మాత్రం పార్టీపై ఉన్న అభిమానంతో పాటు ఏ పార్టీలోకి వెళ్లే అవకాశం లేక పచ్చజెండానే పట్టుకుని ఉన్నారు. ఇప్పుడు బీజేపీ రూపంలో వారికి ప్రత్యామ్నాయం కనిపిస్తుండటంతో నిండా మునిగిపోయిన నావలో ఇంకా మురవలేమంటూ ఆ పార్టీ బాట పడుతున్నారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని దాదాపు అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, ముఖ్యనేతలు సమావేశమై తాము టీడీపీకి రాం రాం చెప్పి బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. పార్టీ సభ్యత్వం, పదవులకు రాజీనామా చేస్తున్నామని వెల్లడించారు. అదేబాటలో వరంగల్, ఖమ్మం జిల్లా నేతలు కూడా పార్టీకి వీడ్కోలు తప్పదనే సంకేతాలిచ్చారు. రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి కూడా తాను బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో మిగిలిపోయి న నేతలతో కూడా బీజేపీ నాయకత్వం సంప్రదింపులు జరుపుతుండటంతో వారు కూడా నేడో, రేపో పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు. వీరంతా ఈ నెల 18న నాంపల్లిలో జరిగే సభలో బీజేపీ జా తీ య కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షం లో ఆ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కొత్తకోట దయాకర్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్ వంటి న లుగురైదుగురు నేతలు మినహా టీటీడీపీ నేతలంతా బీజేపీలో కలిసిపోతుండడం, పార్టీ అధినేత చంద్రబాబు రాష్ట్రంలో పార్టీని పట్టించుకోకపోవటంతో ఇక రాష్ట్రంలో టీడీపీ కనుమరుగైపోతుందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

**కాంగ్రెస్ నేతలకూ గాలం!**

జాతీయాధ్యక్షుడు అమిత్‌షా నేతృత్వంలో జరుగుతున్న ఆపరేషన్‌తో రాష్ట్రంలో బలమైన పునాదులు వేసుకోవాలని ప్రయత్నిస్తోన్న బీజేపీ.. కాంగ్రెస్ నేతలకూ గాలమేస్తోంది. బీజేపీ వర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం కాంగ్రెస్ నుంచి ఆ పార్టీలోకి వెళ్లాలనుకుంటున్న వారి జాబితా చాంతాడంత ఉంది. మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహతో పాటు ఇద్దరు మాజీ ఎంపీలు, 10 మందికి పైగా మాజీ ఎమ్మెల్యేలతో తాము చర్చలు జరుపుతున్నామని, వారంతా పార్టీలోకి వచ్చేందుకు రంగం సిద్ధమవుతోందని బీజేపీ నేతలు బహిరంగంగానే చెపుతున్నారు. అయితే, అదంతా బీజేపీ ప్రచారం మాత్రమేనని, ఒకరిద్దరు తప్ప అందరూ పార్టీలోనే ఉంటారని కాంగ్రెస్ నేతలంటున్నారు. కాగా, రంగారెడ్డి జిల్లాకు చెందిన మాజీ ఎంపీ ఒకరు బీజేపీ అధిష్టానంతో పూర్తిస్థాయిలో టచ్‌లోకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఢిల్లీలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను ఆయన కలిశారని, ఇటీవలే హైదరాబాద్‌లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్‌తోనూ ఆయన భేటీ అయ్యారని తెలుస్తోంది. ఆయన దాదాపు బీజేపీలోకి వెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, అమిత్‌షా పర్యటనలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకుంటారని సమాచారం. మొత్తంమీద అటు టీడీపీ, ఇటు కాంగ్రెస్ నేతలకు గాలం వేస్తున్న బీజేపీ.. ఎట్టి పరిస్థితుల్లో 2023 నాటికి ప్రత్యామ్నాయంగా ఎదగాలన్న బలమైన ఆకాంక్షతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ముందుకెళ్తుండడం.. రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

### బాబు అనుమతితోనేనా?

టీటీడీపీ నేతలు బీజేపీలోకి వెళుతుండటం వెనుక చంద్రబాబు వ్యూహముందనే చర్చ జరుగుతోంది. ఆయన అనుమతితోనే వీరంతా కమలతీర్థం పుచ్చుకుంటున్నారని, తనకెలాంటి ఇబ్బందుల్లేకుండా ఉండేందుకు తెలంగాణ పార్టీని చంద్రబాబు పణంగా పెడుతున్నారని 'తమ్ముళ్లు'బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. చంద్రబాబు సూచనల మేరకు ఆయన సన్నిహితుడు, వ్యాపారభాగస్వామి, రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు టీడీపీలోకి వెళుతున్నారని అంటున్నారు. ఏపీకి చెందిన టీడీపీ ఎంపీలు సుజనా చౌదరి, సీఎం రమేశ్‌లు కూడా బాబు కనుసన్నల్లో కాషాయ కండువా కప్పుకున్నారంటూ వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ నేతలను కూడా బీజేపీలోకి పంపడం ద్వారా వ్యక్తిగతంగా తనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

# కెనడాలో తెలుగు విద్యార్థి మృతి

- నదిలో పడి మృతిచెందిన జగన్
- నేడు హైదరాబాద్‌కి రానున్న భౌతికకాయం

**హైదరాబాద్:** ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నదిలో పడి దుర్మరణం పాలయ్యాడు. కొడుకు ప్రయోజకుడై కుటుంబానికి అండగా ఉంటాడనుకున్న తల్లికి తీరని శోకం మిగిల్చాడు. రంగారెడ్డి జిల్లా మంకల్ గ్రామానికి చెందిన బుస్సు నరేందర్‌రెడ్డి, శైలజ దంపతుల కుమారుడు జగమోహన్‌రెడ్డి (29). హైదారాబాద్‌లోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాడు. ఉన్నత చదువుల కోసం 2012 డిసెంబర్ 30న కెనడా వెళ్లాడు. గత నెల 27 లేదా 28న జగన్ ప్రమాదవశాత్తు టొరంటోలోని ఓ నదిలో పడి ఉండటాన్ని స్థానిక పోలీసులు గమనించారు. శవాన్ని వెలికితీసి జేబులో లభించిన బస్‌పాసు ఆధారంగా న్యూయార్క్‌లో ఉండే తమ బంధువుకు సమాచారం అందించారని జగన్ కుటుంబసభ్యులు తెలిపారు. జగన్ తండ్రి గతంలోనే గుండెపోటుతో మృతి చెందగా తల్లి కుటుంబ భారాన్ని తనపై వేసుకుంది. తన ముగ్గురు పిల్లలతో కలిసి పదేళ్ల క్రితం జిల్లెలగూడ వివేక్‌నగర్‌కు వచ్చింది. కష్టపడి పిల్లలను చదివించింది. కూతురు రాజేశ్వరికి వివాహం కాగా పెద్ద కుమారుడు జగదీశ్‌రెడ్డి ఓ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. చిన్న కుమారుడైన జగన్ ఉన్నత చదువుల కోసం 2012లో కెనడా వెళ్లాడు. అప్పుడు వెళ్లిన జగన్.. తరచూ కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడటం తప్ప ఎప్పుడూ ఇండియా రాలేదని సోదరుడు తెలిపారు.

**నెల క్రితం ఫోన్ చేశాడు..**

జగన్ నెల క్రితం ఇంటికి ఫోన్ చేసి యోగక్షేమాలు తెలుసుకున్నాడని, అదే చివరి ఫోన్‌కాల్ అవుతుందని ఊహించలేదని కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. కొడుకు మృతి వార్త తెలిసిన నాటి నుంచి శైలజ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుమారుడి జ్ఞాపకాలను తలచుకుంటూ కన్నీటి పర్యంతమవుతోంది. కాగా, గురువారం తెల్లవారుజామున 5.30కి జగన్ భౌతికకాయం నగరానికి వస్తుందని మృతుడి సోదరుడు తెలిపాడు. అదే రోజు జిల్లెలగూడలోని స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తామని పేర్కొన్నాడు.



## అభినందన్ వర్ధమాన్‌కు వీరచక్ర

**న్యూఢిల్లీ:** పాకిస్తాన్‌కు చెందిన శత్రు విమానాన్ని కూల్చేసిన అనంతరం మూడు రోజులపాటు పాక్‌లో బందీగా ఉన్న భారత వాయుసేన (ఐఏఎఫ్) వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌కు వీరచక్ర శౌర్య పురస్కారం లభించింది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సైనిక పురస్కారాలను రక్షణ శాఖ ప్రకటించింది. ఆర్మీలో రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన సప్పర్ ప్రకాశ్ జాధవ్‌కు ఆయన మరణానంతరం రెండో అత్యున్నత శౌర్య పురస్కారమైన కీర్తి చక్రను కేంద్రం ఇచ్చింది. ఫిబ్రవరి 27న పాకిస్తాన్‌తో భారత్ ఆకాశంలో తలపడినప్పుడు స్క్వాడ్రన్ లీడర్‌గా ఉండి విమానాలను నియంత్రించిన మింటీ అగర్వాల్‌కు యుద్ధ సేవా పతకం దక్కనుంది. వాయుసేనకు 5 యుద్ధ సేవ, 7 వాయుసేన పతకాలు సహా మొత్తం 13 పురస్కారాలు దక్కనున్నాయి. ఫిబ్రవరి 26న పాకిస్తాన్‌లోని



బాలాకోట్‌లో ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసిన ఐదుగురు యుద్ధ పైలట్లకు పురస్కారాలు లభించాయి. ఆర్మీకి 8 శౌర్య చక్ర పురస్కారాలు, 98 సేనా పతకాలు దక్కాయి. నౌకాదళానికి ఒక శౌర్య చక్ర పురస్కారం లభించింది. పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో ఉన్న జైషే మహ్మద్ ఉగ్రసంస్థ శిక్షణా శిబిరంపై ఫిబ్రవరి 26న భారత వాయుసేన దాడులు చేయడంతో మరుసటి రోజే పాక్ ప్రతిదాడికి ప్రయత్నించడం తెలిసిందే. ఆ సమయంలో పాక్‌కు చెందిన ఎఫ్–16 విమానాన్ని వర్ధమాన్ కూల్చేశారు. తాను నడుపుతున్న మిగ్–21 విమానం దాడికి గురవ్వడంతో ఆయన కిందకు దూకేసి ప్రాణాలతో బయటపడినప్పటికీ పాకిస్తాన్‌లో దిగారు. దీంతో ఆయనను పాకిస్తాన్ మూడురోజులపాటు బందీగా ఉంచుకున్న అనంతరం భారత్‌కు అప్పగించింది.



ముంబైలో జాతీయ జెండాతో సినీ నటి నిత్యా మీనన్

### తెలుగు విద్యార్థికి జైలుశిక్ష



**వాషింగ్టన్:** కళాశాలలోని కంప్యూటర్లను ఉద్దేశపూర్వకంగా పాడుచేసిన నేరానికి అమెరికాలో చదువుకున్న విద్యార్థి, తెలుగు వ్యక్తి ఆకుతోట విశ్వనాథ్‌కు అక్కడి కోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. కంప్యూటర్లను రిపేర్ చేయించేందుకు అవసరమైన 58,471 డాలర్లను (దాదాపు రూ. 41.75 లక్షలు) చెల్లించాలని కోర్టు మంగళవారం ఆదేశించింది. ఆల్బనీ పట్టణంలోని సెయింట్ రోజ్ కళాశాలలో విశ్వనాథ్ 2015–17కాలంలో ఎంబీయే చదివాడు. ఈ ఏడాది ఫిబ్రవరి 14న కాలేజీకి వెళ్లి యూఎస్‌బీ కిల్లర్ అనే పరికరాన్ని పలు కంప్యూటర్లకు అనుసంధానించాడు. దీంతో 66 కంప్యూటర్లు, కంప్యూటర్ మానిటర్లు, కంప్యూటర్‌తో పనిచేసే ఒక పోడియం చెడిపోయాయి.

### ఎర్రకోట నుంచి ఆరోసారి..

**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ వరుసగా ఎర్రకోట నుంచి ఆరోసారి స్వాతంత్య్ర దినోత్సవ సందేశాన్ని ఇవ్వనున్నారు. 2019 ఎన్నికల్లో ఘన విజయం తర్వాత మోదీ తొలి స్వాతంత్య్ర దినోత్సవ సందేశమిదే. సందేశంలో ఆయన కశ్మీర్ అంశం సహా దేశ ఆర్థిక వ్యవస్థ గురించి కూడా మాట్లాడతారని పరిశీలకులు భావిస్తున్నారు. గతంలో బీజేపీ తరఫున వాజ్‌పేయి ఒక్కరే వరుసగా ఆరు సార్లు (1998–2003) స్వాతంత్య్ర దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. ప్రతి సంవత్సరం ఆయన సందేశంలో ఏదో ఒక ఆసక్తికర అంశం ఉంటుందని, ఈ సారి దాన్ని కొనసాగించే అవకాశం ఉందని బీజేపీ నేతలు అంటున్నారు.

### ఆడుకునే వయసులో అధిరోహించాడు



**న్యూఢిల్లీ:** తొమ్మిదేళ్ల వయసు పిల్లలు ఆటలు ఆడుతూ కాలం గడుపుతుంటే అదే వయసున్న ఓ పిల్లాడు కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించాడు. పుణెకు చెందిన అద్విత్ భాటియా జూలై 31న ఈ ఘనత సాధించాడు. ఆఫ్రికాలోని అత్యంత ఎత్తయిన శిఖరమైన కిలిమంజారోను శిక్షకుడు సమీర్ పథం సారథ్యంలో అద్విత్ అధిరోహించినట్లు బాలుడి తల్లి వెల్లడించింది. ఆక్సిజన్ స్థాయి 50 శాతానికి పడిపోవడం, మైనస్ 25 డిగ్రీల ఉష్ణోగ్రతా పరిస్థితులు సవాలుగా నిలిచాయని అన్నాడు. అద్విత్ 2016లో ఎవరెస్ట్ బేస్ క్యాంపుకు చేరుకున్నాడు.

### 700 జిల్లాల్లో గ్రామీణ పారిశుద్ధ్య సర్వే

**న్యూఢిల్లీ:** దేశాన్ని ఓడీఎఫ్‌గా మార్చే దిశగా కేంద్రప్రభుత్వం ముందడుగు వేసింది. కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్రసింగ్ బుధవారం 'స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ్–2019'ను ప్రారంభించారు. దీన్ని గతంలో ప్రభుత్వం ప్రారంభించిన గ్రామీణ పారిశుద్ధ్య సర్వేకు మూడు రెట్లు పెద్దదిగా రూపొందించారు. 34 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో ఉన్న సుమారు 700 జిల్లాల్లోని 17వేల గ్రామాల్లో ఈ సర్వేను నిర్వహించనున్నారు. 2018లో నిర్వహించిన మొదటి దఫా సర్వేను దేశవ్యాప్తంగా ఉన్న 6వేల గ్రామాల్లో నిర్వహించారు. ఈ ఏడాది సర్వేలో ఘన వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించనున్నారు. దీని ద్వారా గ్రామాలను బహిరంగ మల విసర్జన రహితంగా (ఓడీఎఫ్‌గా) మార్చే దిశగా ముందడుగు వేశామని తెలిపారు.

### మోదీ నేతృత్వంలో అంతర్రాష్ట్ర మండలి

**న్యూఢిల్లీ:** రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలపై విచారణ జరిపి, సలహాలు ఇవ్వాల్సిన బాధ్యత కలిగిన అంతర్రాష్ట్ర మండలి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మరోసారి ఏర్పాటైంది. ఆరుగురు కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల/కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు/పాలనాధికారులు కూడా ఈ మండలిలో సభ్యులుగా ఉంటారు. మరో 10 మంది కేంద్ర మంత్రులు మండలిలో శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు. రాజ్యాంగంలోని 263వ అధికరణం ప్రకారం అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేస్తారు. కాగా, అంతర్రాష్ట్ర మండలి స్థాయీ సంఘాన్ని కూడా కేంద్రం మరోసారి ఏర్పాటు చేసింది.

# మోదీకి జైకొట్టిన భారత్

- ప్రధాని మోదీ పాలన బాగుందని 71 శాతం మంది కితాబు
- దేశంలోనే నాలుగో అత్యుత్తమ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఇండియా టుడే–కార్వీ 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో వెల్లడి



**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీకి మరోసారి భారత్ జైకొట్టింది. మోదీ పాలన బాగుందని 71 శాతం మంది చెప్పినట్లు ఇండియాటుడే–కార్వీ సర్వే తెలిపింది. పాక్‌ను మోదీ ప్రభుత్వం దీటుగా ఎదుర్కొంటున్నట్లు 75 శాతం మంది ప్రజలు అంగీకరించారని వెల్లడించింది. ఇక మోదీ పనితీరుపై తాము సంతృప్తిగా ఉన్నామని 69 శాతం మంది చెప్పినట్లు పేర్కొంది. కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370 రద్దుకు ముందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక సహా 19 రాష్ట్రాల్లో 'మూడ్ ఆఫ్ ది నేషన్' పేరుతో ఈ సర్వేను చేపట్టారు. జులై 22 నుంచి 30 వరకూ దేశవ్యాప్తంగా 12,126 మందిని ఇంటర్వ్యూ చేశారు. వీరిలో 67 శాతం మంది గ్రామీణులు కాగా, 33 మంది పట్టణ ప్రాంతావాసులు కావడం గమనార్హం.

**కులతత్వమే ప్రధాన ముప్పు..**

భారత అంతర్గత భద్రతకు కుల హింస ప్రధాన ముప్పుగా మారిందని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడ్డారు. కులహింస కారణంగా ముప్పుందని 25 శాతం మంది తెలపగా, సీమాంతర ఉగ్రవాదం ప్రమాదకరమని 25 శాతం మంది, మత హింసతో జాతిభద్రతకు ముప్పుందని 23 శాతం మంది తెలిపారు. కాగా, అసహనంతో జరిగే దాడులు అంతర్గత భద్రతకు ప్రమాదకరమని కేవలం 10 శాతం మంది మాత్రమే చెప్పారు. సర్వేలో ముఖ్యాంశాలు..

- అయోధ్యలోని వివాదాస్పద స్థలంలో రామాలయం నిర్మించాలన్న డిమాండ్‌కు 61 శాతం మంది ఆమోదం తెలపగా, 32 శాతం మంది వ్యతిరేకించారు. ఈ సర్వేలో పాల్గొన్న ముస్లింల్లో 33 శాతం మంది రామమందిరం నిర్మించాలని కోరడం గమనార్హం.
- ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళలకు సాధికారత చేకూరుతుందని 66 శాతం మంది చెప్పగా, సాధికారత చేకూరదని 24 మంది తెలిపారు. ఈ నిర్ణయాన్ని సర్వేలో పాల్గొన్న ముస్లింలలో 49 శాతం(పురుషులు 47 శాతం, మహిళలు 50 శాతం) మంది సమర్థించారు
- యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రి అని సర్వేలో పాల్గొన్న 20 శాతం మంది తెలపగా, బిహార్ సీఎం నితీశ్ కుమార్(10 శాతం మంది) రెండోస్థానంలో నిలిచారు. మహారాష్ట్ర, ఢిల్లీ, ఒడిశా ముఖ్యమంత్రులు ఫడ్నవీస్, కేజ్రీవాల్, నవీన్ పట్నాయక్(8 శాతం) సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచారు. ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ జాబితాలో 7 శాతం మంది మద్దతుతో నాలుగో స్థానంలో నిలిచారు. అతి స్వల్ప కాలంలోనే వైఎస్ జగన్ ఈ ఘనత సాధించడం విశేషం. ఐదోస్థానంలో బెంగాల్ సీఎం మమతాబెనర్జీ ఉన్నారు.
- మోదీ ఇమేజ్ కారణంగానే 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని 35 శాతం మంది తెలిపారు. ఇక బాలాకోట్ దాడుల వల్ల గెలుపొందిందని 16 శాతం మంది, ప్రకటనలపై ఖర్చుతో విజయం సాధించారని 8 శాతం చెప్పారు.
- బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజారిటీ రావడం మంచిదేనని 64% మంది తెలపగా, దేశంలో నియంతృత్వం నెలకొనే ప్రమాదముందని 27% మంది అన్నారు.
- విపక్షాలకు ఓ ప్రధాని అభ్యర్థి అంటూ లేకపోవడం వల్లే యూపీఏ ఓడిపోయిందని 31 శాతం మంది చెప్పారు. విపక్షాల మధ్య అనైక్యత కారణమని 21 శాతం మంది చెప్పారు.

### అత్యుత్తమ ప్రధాని మోదీ

ఇప్పటివరకూ భారత ప్రధానిగా పనిచేసినవారిలో మోదీనే అత్యుత్తమని తేలింది. ఈ సర్వేలో 37 శాతం మంది మోదీనే అత్యుత్తమం అని చెప్పగా, ఇందిర 14 శాతం, వాజ్‌పేయి 11 శాతం, నెహ్రూ 9 శాతం, మన్మోహన్ 5శాతంఓట్లతో తర్వాతి స్థానంలో నిలిచారు. రాబోయే ఐదేళ్లలో కశ్మీర్ సమస్యను మోదీ పరిష్కరిస్తారా? అనే ప్రశ్నకు 65 శాతం మంది అవునని జవాబిచ్చారు. ఇక పాక్ విషయంలో మోదీ సర్కారు సరిగ్గానే వ్యవహరిస్తోందని ఏకంగా 75 శాతం మంది అభిప్రాయపడ్డారు. మోదీ బలమైన నేత అని 18 శాతం, అన్నివర్గాలను కలుపుకుని వెళుతున్నారని 15 శాతం చెప్పారు. పాకిస్తాన్‌తో ఎట్టి పరిస్థితుల్లోనూ చర్చలు జరపరాదని 65 శాతం మంది చెప్పగా, చర్చలు జరపాలని 27 శాతం మంది సూచించారు. ప్రధాని మోదీ సాధించిన అతిపెద్ద విజయం అవినీతి నిర్మూలనే అని 20 శాతం మంది చెప్పారు. నల్లధనాన్ని అరికట్టడం(11 శాతం), పెద్ద నోట్లరద్దు(10) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

- ప్రస్తుతం ప్రతిపక్షాలకు నాయకత్వం వహించేందుకు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీయే సరైన నేతని సర్వేలో తేలింది. ఈ సర్వేలో మమతకు 19 శాతం మంది ప్రజలు జైకొట్టగా, ఎస్పీ అధినేత అఖిలేశ్‌కు 12 శాతం, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు 12 శాతం మంది మద్దతు తెలిపారు.
- కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తుందని 66 శాతం మంది చెప్పారు.




ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో బుధవారం తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్న కమాండోలు

## రైల్వే భద్రతకు 'కోరాస్'

**న్యూఢిల్లీ:** రైళ్ల భద్రత కోసం ఇకపై కమాండోలు రంగంలోకి దిగనున్నారు. కమాండోస్ ఫర్ రైల్వే సేఫ్టీ (కోరాస్) యూనిట్‌ను రైల్వే మంత్రి గోయల్ బుధవారం ప్రారంభించారు. కోరాస్ కమెండోలకు అంతర్జాతీయ శిక్షణ ఇవ్వాల్సిందిగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్పీఎఫ్)కు సూచించినట్లు తెలిపారు. కోరాస్ యూనిట్‌ను మొదట ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో మోహరించనున్నట్లు వెల్లడించారు. కశ్మీర్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలు, తీవ్రవాద కార్యకలాపాలు ఎక్కువగా ఉండే ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బెంగాల్, జార్ఖండ్, బిహార్ రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కమాండోలు భవిష్యత్‌లో సేవలు అందించనున్నట్లు తెలిపారు. రైల్వేలకు నష్టం, అంతరాయం, రైళ్లపై దాడి, హైజాక్, విపత్తులకు సంబంధించిన ఏ పరిస్థితుల్లో అయినా కమాండోలు సేవలు అందిస్తారని ఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ అరుణ్‌కుమార్ తెలిపారు.

# కశ్మీరీలకు భారీ ప్రయోజనాలు

- ఆర్టికల్ 370 రద్దుతో వారికే అత్యంత లాభం
- 'జీవిద్దాం, జీవించనిద్దాం' అనేది భారతీయులు అనుసరించే సూత్రం
- స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి కోవింద్



**న్యూఢిల్లీ:** రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని రద్దు చేయడం, జమ్మూ కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడగొట్టడం వల్ల ఆ రాష్ట్ర ప్రజలు అత్యంత భారీ ప్రయోజనాలను పొందుతారని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బుధవారం విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం 73వ స్వాతంత్య్ర దినోత్సవాలను జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్రపతి జాతినుద్దేశించి ప్రసంగించారు. మిగతా దేశ పౌరులంతా ఏయే హక్కులు, ప్రయోజనాలు, సౌకర్యాలను పొందుతున్నారో.. ఆ లాభాలను ఇకపై జమ్మూ కశ్మీర్, లదాఖ్ ప్రజలు కూడా పొందగలరని కోవింద్ అన్నారు. తక్షణ ట్రిపుల్ తలాక్‌ను శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తూ ఇటీవలే పార్లమెంటు ఆమోదం పొందిన చట్టం తదితరాలు జమ్మూ కశ్మీర్‌లోని ఆడబిడ్డలకు కూడా న్యాయం అందిస్తాయని కోవింద్ తెలిపారు. జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ రాజ్యాంగంలో ఉన్న 370వ అధికరణాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం పది రోజుల క్రితమే తొలగించి, జమ్మూ కశ్మీర్‌ను అసెంబ్లీ సహిత కేంద్రపాలిత ప్రాంతంగాను, లదాఖ్‌ను ఆ రాష్ట్రం నుంచి విడదీసి అసెంబ్లీ రహిత కేంద్రపాలిత ప్రాంతంగాను మార్చాలని ప్రతిపాదించడం తెలిసిందే. దేశ తొలి హోం మంత్రి సర్దార్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31 నుంచి ఈ కొత్త కేంద్రపాలిత ప్రాంతాలు ఉనికిలోకి వస్తాయి.

**స్వాతంత్య్రమంటే అధికార మార్పిడి కాదు..**

స్వాతంత్య్రం కోసం పోరాడిన పాత తరాన్ని కోవింద్ గుర్తు చేసుకుంటూ 'స్వాతంత్య్రమంటే కేవలం అధికార మార్పిడేనని పెద్దలు అనుకోలేదు. జాతి నిర్మాణమనే సుదీర్ఘ, విస్తృత ప్రక్రియలో అదో మెట్టు మాత్రమేనని ఆ మహోన్నత వ్యక్తులు భావించారు. ప్రతీ వ్యక్తి, ప్రతీ కుటుంబం.. అలా మొత్తంగా సమాజ జీవితం బాగుండాలనేది వారి ఆశయం' అని అన్నారు. ఒకరి జీవన విధానాన్ని లేదా పద్ధతులను చాలా తక్కువ సందర్భాల్లోనే భారత్ వేలెత్తి చూపిందనీ, ఇక్కడ అంతా అన్నింటినీ తేలిగ్గా తీసుకుంటూ, 'మనం బతుకుదాం, ఇతరులను బతకనిద్దాం' అనే సూత్రాన్ని అనుసరిస్తారన్నారు. అత్యంత దుర్బలమైన వ్యక్తుల గొంతుకను వినగలిగే సామర్థ్యాన్ని భారత్ ఎన్నటికీ కోల్పోదని తాను విశ్వసిస్తున్నట్లు చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొన్న ప్రజలను కోవింద్ అభినందిస్తూ, ప్రతీ ఎన్నిక ఓ కొత్త ప్రారంభాన్ని తెస్తుందని, భారత ప్రజల ఉమ్మడి ఆశలకు ఊపిరి పోస్తుందని అన్నారు.

## పలు పుస్తకాల్లో అయోధ్య గురించి ప్రస్తావించారు

- రామజన్మస్థలంపై సుప్రీంకోర్టులో పిటిషనర్లు



**న్యూఢిల్లీ:** రామ జన్మస్థలం గురించి పలు ఇంగ్లిష్ పుస్తకాల్లో ఉన్న విషయాలను రామ్‌లల్లా విరాజ్‌మాన్ హిందూ సంస్థ తరఫు వాదనలు వినిపిస్తున్న లాయర్ వైద్యనాథన్ సుప్రీంకోర్టులో ప్రస్తావించారు. ఇంగ్లిష్ వ్యాపారి విలియం ఫించ్ 1608–1611కాలంలో భారత్‌ను సందర్శించినపుడు 'ఎర్లీ ట్రావెల్స్ టు ఇండియా' పుస్తకం రాశాడని, ఆ పుస్తకంలో రామజన్మస్థలం ప్రస్తావించాడని కోర్టుకు తెలిపారు. అయోధ్యలోని ఓ కోటలో రాముడు జన్మించాడని హిందువులు విశ్వసిస్తున్నట్లు విలియమ్ తన పుస్తకంలో పేర్కొన్నాడని చెప్పారు. దీంతో పాటు బ్రిటీష్ సర్వేయర్ మాంటిగోమేరీ మార్టిన్, జోసెఫ్ టైఫెంథ్లర్ అనే జుసెట్ మిషనరీలు తమ ట్రావెలర్స్‌లో రామజన్మస్థలాన్ని ప్రస్తావించారని కోర్టుకు నివేదించారు. అయితే ఈ ప్రదేశం మొట్టమొదటిసారిగా బాబ్రీ మసీదు అని ఎప్పుడు పిలవబడిందో చెప్పాలని ధర్మాసనం వైద్యనాథన్‌ను ప్రశ్నించింది. 19వ శతాబ్దంలో అలా పిలవబడి ఉండొచ్చని ఆయన తెలిపారు. 19వ శతాబ్దానికి ముందు అలా పిలవబడిందనడానికి ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. దీని గురించి బాబర్‌నామాలో (బాబర్ గురించి రాసిన పుస్తకం) ఏం రాయలేదా అని అడిగగా.. లేదని వైద్యనాథన్ సమాధానమిచ్చారు.

## మూకదాడి కేసులో వారంతా నిర్దోషులే

**జైపూర్:** పెహ్లూఖాన్ మూకదాడి కేసులో ఆరుగురు నిందితులనూ ఆల్వార్ కోర్టు బుధవారం నిర్దోషులుగా ప్రకటించింది. ఆవులను తరలిస్తున్నారన్న కారణంతో పెహ్లూఖాన్ (55) అతని కుమారులపై రెండేళ్ల క్రితం మూకదాడి చోటు చేసుకోగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పెహ్లూఖాన్ చనిపోయారు. ఈ కేసులో నిందితులైన ఆరుగురిని కోర్టు నిర్దోషులుగా పేర్కొంటూ తీర్పునిచ్చింది. ఈ తీర్పును పై కోర్టులో సవాల్ చేస్తామని రాజస్తాన్ హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ అన్నారు. తీర్పుకు సంబంధించిన పత్రాలు ఇంకా రాలేదని ప్రభుత్వం తరఫు న్యాయవాది యోగేంద్ర ఖటనా తెలిపారు. కోర్టు తీర్పుతో తాము సంతోషంగా లేమని పెహ్లూఖాన్ కుమారుడు ఇర్షాద్ ఖాన్ అన్నారు. పైకోర్టులో అయినా తమకు న్యాయం అందుతుందని భావిస్తున్నట్లు బాధితుల తరఫు న్యాయవాది ఖాసిం ఖాన్ తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్షనేత గులాబ్‌చాంద్ కటారియా మాట్లాడుతూ ఘటన జరిగినపుడు బీజేపీ ప్రభుత్వం తీసుకోదగ్గ అన్ని చర్యలు తీసుకుందన్నారు. కోర్టు నిర్దోషులుగా తీర్పునిచ్చిన వారిలో విపిన్ యాదవ్, రవీంద్ర కుమార్, కలురామ్, దయానంద్, యోగేశ్ కుమార్, భీమ్ రాతిలు ఉన్నారు. ఈ కేసులో మరో ముగ్గురు మైనర్ నిందితులు ఉన్నారు.

# మోదీ చివరి అస్త్రం వాడారు

- ఆర్టికల్ 370 రద్దుతో మోదీ వ్యూహాత్మక తప్పిదం చేశారు
- కశ్మీరీలకు అంతర్జాతీయ వేదికలపై రాయబారిగా నిలుస్తా
- పాక్ ప్రధాని ఇమ్రాన్ ప్రసంగం



**ఇస్లామాబాద్/శ్రీనగర్/న్యూఢిల్లీ:** కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దుచేయడం ద్వారా భారత ప్రధాని మోదీ వ్యూహాత్మక తప్పిదానికి పాల్పడ్డారని పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ విమర్శించారు. పాక్ స్వాతంత్య్ర దినోత్సవం నేపథ్యంలో బుధవారం పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే) అసెంబ్లీలో ఇమ్రాన్ మాట్లాడారు. 'మోదీ తన చివరి అస్త్రాన్ని ప్రయోగించారు. ఈ నిర్ణయం మోదీకి, బీజేపీకి చాలా ఖరీదైన వ్యవహారంగా మారబోతోంది. ఎందుకంటే కశ్మీర్ సమస్యను వారు అంతర్జాతీయం చేసేశారు. భారత్‌లో కర్ఫ్యూ సందర్భంగా ఏమేం జరిగిందో మేం అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకెళతాం. ప్రతీ అంతర్జాతీయ వేదికపై కశ్మీరీలకు నేను రాయబారిగా నిలుస్తా' అని వెల్లడించారు. కశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులపై అంతర్జాతీయ సమాజం ఎందుకు మౌనం వహిస్తోందని ఆయన ప్రశ్నించారు. జమ్మూకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పిస్తున్న ఆర్టికల్ 370ని కేంద్రం రద్దుచేసిన సంగతి తెలిసిందే. భారత్ చర్యకు నిరసనగా దౌత్య, వాణిజ్య సంబంధాలను తెంచుకున్న పాక్, ఆగస్టు 14ను కశ్మీరీలకు సంఘీభావ దినంగా పాటిస్తామని ప్రకటించింది.

**భారత్ దాడికి సిద్ధమైంది..**

భారత్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా పాక్ దీటుగా తిప్పికొడుతుందని ఇమ్రాన్ హెచ్చరించారు. 'భారత్ దుందుడుకు చర్యలు తీసుకునేందుకు సిద్ధమైందని మా ఆర్మీకి పూర్తి సమాచారం ఉంది. మీకు(భారత్‌కు) నేను చెప్పేదొక్కటే. భారత్ విసిరే ప్రతీ ఇటుకకు రాయితో జవాబిస్తాం. మీరు ఎలాంటి చర్య తీసుకున్నా, మేం చివరి వరకూ పోరాడుతాం. భారత్–పాకిస్తాన్‌ల మధ్య యుద్ధమే జరిగితే అందుకు ప్రపంచశాంతి కోసం ఏర్పడ్డ అంతర్జాతీయ సంస్థలే బాధ్యత వహించాల్సి ఉంటుంది' అని ఇమ్రాన్ హెచ్చరించారు.

### జమ్మూలో ఆంక్షల ఎత్తివేత..

శాంతిభద్రతలు అదుపులోనే ఉన్న నేపథ్యంలో బుధవారం జమ్మూలో ఆంక్షలను ఎత్తివేశారు. ఈ విషయమై జమ్మూకశ్మీర్ అదనపు డీజీపీ మునీర్ ఖాన్ మాట్లాడుతూ..'జమ్మూలో విధించిన ఆంక్షలను పూర్తిగా ఎత్తివేశాం. స్కూళ్లు, ఇతర కార్యాలయాలు సాధారణంగానే నడుస్తున్నాయి. కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఆంక్షలు కొనసాగుతున్నాయి. కర్ఫ్యూ సందర్భంగా అక్కడక్కడా చెదురుమదురు సంఘటనలు చోటుచేసుకున్నాయి. కొందరికి పెల్లెట్ గాయాలయ్యాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు' అని తెలిపారు. సామాజికమాధ్యమాల ఆధారంగా పాక్ తప్పుడు వార్తల్ని వ్యాప్తిచేస్తోందనీ, ఈ విషయంలో తాము చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

### 'పళని' పంచామృతానికి జీఐ గుర్తింపు



**సాక్షి, చెన్నై:** తమిళనాడులో ప్రసిద్ధి చెందిన పళని పంచామృతానికి జీఐ గుర్తింపు లభించింది. ఈ విషయాన్ని జియోగ్రాఫిక్ ఇండెక్షన్ డిప్యూటీ రిజిస్ట్రార్ చిన్నరాజ్ చెప్పారు. దిండుగల్ జిల్లా పళనిలో దండాయుధపాణి స్వామిగా వెలసిన సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ఉంది. పళని అంటే పంచామృతం. సహజ సిద్ధంగా ఐదు రకాల వస్తువులతో ఈ ప్రసాదం తయారు చేస్తారు. అరటి, బెల్లం, ఆవు నెయ్యి, స్వచ్ఛమైన తేనె, కర్జూరం వంటి వాటితో సిద్ధం చేస్తున్న ఈ పంచామృతం కొనుగోలుకు భక్తులు బారులు తీరుతుంటారు. దీని విక్రయాలు, అన్ని రకాల హక్కులు పళని ఆలయ పాలక మండలికే అప్పగించారు. ఈ నేపథ్యంలో ప్రసిద్ధి చెందిన ఈ పంచామృతానికి జీఐ గుర్తింపు కల్పించేందుకు తగ్గ చర్యలు చేపట్టి, సెంటర్ ఫుడ్ టెక్నాలజీ పరిశోధన కేంద్రంలో అన్ని రకాల పరిశోధనలు చేశారు. ప్రక్రియలన్నీ ముగియడంతో పళని పంచామృతానికి జీఐ గుర్తింపు కల్పిస్తూ బుధవారం సంబంధిత వర్గాలు ప్రకటించాయి.

సాక్షి

గురువారం, ఆగస్టు, 15

## హంతకుల్లేని హత్య!

ఉన్మాద మూకలు అమాయకుల్ని కొట్టి చంపుతున్న ఉదంతాల్లో చాలా కేసులకు ఏ గతి పట్టిందో రాజస్తాన్‌లోని పెహ్లూ ఖాన్ హత్యోదంతంలోనూ అదే జరిగింది. రెండేళ్లక్రితం రాజస్తాన్‌లోని ఆళ్వార్ జిల్లాలో 55 ఏళ్ల పెహ్లూఖాన్ అనే వ్యక్తిని ఒక మూక కొట్టి చంపిన కేసులో ఆరుగురు నిందితులూ నిర్దోషులని జిల్లా కోర్టు బుధవారం తీర్పునిచ్చింది. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు మైనారిటీ తీరనివారు గనుక వారిపై బాల నేరస్తుల కోర్టులో విచారణ జరుగుతోంది. హర్యానాకు చెందిన డెయిరీ రైతు పెహ్లూ ఖాన్, ఆయన కుమారులిద్దరూ జైపూర్ పశువుల సంతలో ఆవుల్ని కొని స్వస్థలానికి వెళ్తుండగా ఉన్మాద మూక వారిపై దాడి చేసింది. పశువుల్ని అక్రమ రవాణా చేస్తున్నారన్న అనుమానమే ఈ దాడికి కారణం. మూడు గంటలపాటు పెహ్లూఖాన్‌నూ, ఇతరులనూ కొట్టి తీవ్రంగా గాయపరిస్తే రెండు రోజుల తర్వాత పెహ్లూ ఆసుపత్రిలో కన్నుమూశాడు. ఇలాంటి దాడులు గత అయిదేళ్లలో వందకుపైగా చోటుచేసుకోగా వేళ్లమీద లెక్కపెట్టదగ్గ కేసుల్లో మాత్రమే నిందితులకు శిక్షలు పడ్డాయి. ఆ కేసుల్లో కూడా ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. మూకదాడులు చోటు చేసుకున్నప్పుడల్లా కాస్త వెనకో ముందో అధికార, విపక్ష నేతలు ఖండిస్తూనే ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా భిన్న సందర్భాల్లో ఈ తరహా దాడుల్ని సహించేది లేదని హెచ్చరించారు. కానీ కింది స్థాయిలో పరిస్థితులు దానికి తగినట్టుగా లేవు. ఘటన జరిగాక అరెస్టులు చేస్తున్నా దర్యాప్తులో, సాక్ష్యాధారాల సేకరణలో పోలీసులు ఘోరంగా విఫలమవుతున్నారు. చాలా సందర్భాల్లో కావాలని నీరుగారుస్తున్నారు. పెహ్లూఖాన్ ఉదంతంలో వీడియో దృశ్యాలున్నాయి. ఫొటోలున్నాయి. ఒక న్యూస్ చానల్ చేసిన స్టింగ్ ఆపరేషన్‌లో నిందితుడొకరు అతన్ని ఎలా కొట్టి చంపిందీ కళ్లకు కట్టినట్టు వివరించాడు. ఇవన్నీ న్యాయస్థానం ముందు వీగిపోయాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వార్తల్లోకెక్కిన కేసు స్థితే ఇలా ఉంటే దేశంలో చట్టపాలనపై ఎవరికైనా విశ్వాసం ఉంటుందా?

ఇలాంటి దాడులు జరిగినప్పుడల్లా కాంగ్రెస్, దాంతోపాటు ఇతర పార్టీలు బీజేపీ, సంఘ్ పరివార్‌లను తప్పుబడతాయి. ఆ సంస్థలు ఖండిస్తాయి. అక్కడితో అది ముగిసిపోతుంది. పెహ్లూఖాన్ ఉదంతంలో కాంగ్రెస్ ఎంత హడావుడి చేసిందో ఎవరూ మరిచిపోరు. బహుశా దాని పర్యవసానం కావొచ్చు... నిరుడు జరిగిన రాజస్తాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకుంది. ప్రత్యేకించి ఆళ్వార్ జిల్లాలో కాంగ్రెస్, బీఎస్పీలు అత్యధిక స్థానాలు గెల్చుకున్నాయి. రాజస్తాన్‌లో జరిగిన మూడు మూక హత్యలూ ఈ ప్రాంతంలో చోటుచేసుకున్నవే. కనీసం ఈ కేసును సవాలుగా తీసుకుని దోషుల్ని దండించడానికి ప్రయత్నిద్దామన్న స్పృహ రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోయింది. ఈ కేసులో పోలీసులు నిందితులపై సరైన సెక్షన్లు పెట్టలేదని ఆరోపణలొచ్చినా దానికి పట్టలేదు. నడిరోడ్డుపై బహిరంగంగా కొట్టి తీవ్రంగా గాయపరిచి చంపితే నిందితులపై పదేళ్ల జైలు శిక్ష పడే అవకాశమున్న సెక్షన్ 307(హత్యాయత్నం)ను పెట్టలేదు. దానికి బదులు 'ప్రాణనష్టం జరిగినా హత్యగా పరిగణించవీల్లేని' చర్యగా సెక్షన్ 308కింద నేరారోపణ చేశారు. పైగా బాధితులపైనే రెండు నెలలక్రితం మరో చార్జిషీటు దాఖలు చేశారు. పెహ్లూఖాన్, అతని కుమారులు, ట్రక్కు యజమాని పశువుల్ని అక్రమంగా తరలిస్తున్నారన్నది దాని సారాంశం. హర్యానా–రాజస్తాన్ సరిహద్దుల్లోని ఆళ్వార్ తదితర ప్రాంతాల్లో పాడి పరిశ్రమ ఉంది. అక్కడ పశువుల్ని ఇటునుంచి అటూ, అటునుంచి ఇటూ తరలించడం, అమ్మడం రివాజు. పశువుల్ని రాష్ట్ర సరిహద్దులు దాటించాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి అవసరమన్న నిబంధన ఉన్నా చాలామంది దాన్ని పట్టించుకోకుండా వ్యాపార లావాదేవీలు సాగిస్తుంటారు. ఇలా నిబంధనలు ఉల్లంఘించిన సందర్భాల్లో అధికారులకు వర్తమానం ఇచ్చి నిందితులను పట్టి ఇవ్వొచ్చు. కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ఇలా కొట్టి చంపడం, ఆ కేసు కాస్తా వీగిపోవడం, చివరకు బాధితులపై స్మగ్లింగ్ కేసు నమోదు కావడం దిగ్భ్రాంతికలిగిస్తుంది. పెహ్లూ, అతని కుమారులపై చార్జిషీటు నమోదైనప్పుడే కొన్ని సంస్థలు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాయి. కానీ ఫలితం లేకపోయింది.

దర్యాప్తులోనూ, సాక్ష్యాధారాల సేకరణలోనూ పోలీసులు విఫలమైనప్పుడు న్యాయస్థానాలు నిస్సహాయంగా మిగిలిపోతాయి. ఈ కేసులో ప్రభుత్వాసుపత్రి వైద్యులిచ్చిన పోస్టుమార్టం నివేదికకూ, దెబ్బలుతిన్నవారికి తొలుత చికిత్స చేసిన ప్రైవేటు ఆసుపత్రి వైద్యుడి పోస్టుమార్టం నివేదికకూ పొంతన లేదు. ఒంటినిండా తీవ్ర గాయాలు కావడం వల్లా, షాక్‌కి గురికావటం వల్లా పెహ్లూ మరణించి ఉండొచ్చని ప్రభుత్వాసుపత్రి వైద్యుల నివేదిక చెప్పగా, అతను గుండెపోటుతో చనిపోయాడని ప్రైవేటు ఆసుపత్రి తేల్చిచెప్పింది. నిబంధనల ప్రకారం పెహ్లూ మరణ వాంగ్మూలంపై మేజిస్ట్రేట్ సంతకం చేయాల్సి ఉండగా అది జరగలేదు. ఇక వీడియో తీసిన వ్యక్తి సాక్ష్యం చెప్పడానికి ముందుకు రాలేదన్న కారణంతో ఆ సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకునేందుకు కోర్టు నిరాకరించింది. నిరుడు సెప్టెంబర్‌లో మూకదాడి కేసులో జరిగే విచారణకు హాజరుకావడానికొచ్చిన బాధితులపై దుండగులు దాడిచేశారు. పెహ్లూఖాన్ తరహాలోనే అంతం చేస్తామని తమను హెచ్చరించారని బాధితులు ఫిర్యాదు చేశారు. కానీ అదంతా నిజం కాదని పోలీసులు తేల్చారు. ఇలాంటి పరిస్థితులున్నప్పుడు వీడియో తీసిన వ్యక్తయినా, దాన్ని ప్రత్యక్షంగా చూసిన మరెవరైనా సాక్ష్యం ఇవ్వడానికి ముందుకు రాగలరా? మూకదాడులపై ప్రత్యేక చట్టం తెచ్చే అంశాన్ని పరిశీలించమని 2015లో సుప్రీంకోర్టు సూచించింది. కానీ దర్యాప్తు సంస్థల్లో నిబద్ధత కొరవడినప్పుడు ఎన్ని చట్టాలుండి ఏం ప్రయోజనం? ఉదాసీనతతో లేదా ఉద్దేశపూర్వకంగా నిందితులకు తోడ్పడే అధికారులను సైతం నేరాల్లో భాగస్వాములుగా పరిగణించే నిబంధనలుంటేతప్ప ఈ ధోరణి ఆగదు.

### గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు శ్రావణ మాసం, తిథి పౌర్ణమి సా.4.20 వరకు, తదుపరి బ.పాడ్యమి నక్షత్రం శ్రవణం ఉ.7.47 వరకు, తదుపరి ధనిష్ఠ, వర్జ్యం ప.12.11 నుంచి 1.56 వరకు, దుర్ముహూర్తం ఉ.9.57 నుంచి 10.48 వరకు తదుపరి ప.3.02 నుంచి 3.52 వరకు, అమృతఘడియలు... రా.10.44 నుంచి 12.28 వరకు, రాఖీపండుగ.

సూర్యోదయం : 5.45
సూర్యాస్తమయం: 6.24
రాహుకాలం : ప.1.30 నుంచి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుంచి 7.30 వరకు

# స్వరం మారిన స్వాతంత్య్రం

**మన స్వాతంత్ర్య సమరయోధులనుంచి ఆధునిక భారత నిర్మాతల వరకు దేశభక్తికి నిర్వచనం ఒక్కటే.. అదే ప్రేమభావన. న్యాయకాంక్షను వ్యక్తీకరించే ప్రేమభావంతోటే బంకించంద్ చటోపాధ్యాయ సుజలాం సుఫలాం అంటూ ఈ నేల గురించి పారవశ్యంతో పాడుకున్నారు. ఠాగూర్ 'జయహే జయహే' అంటూ దేశాలాపన చేశారు. మహమ్మద్ ఇక్బాల్ 'సారే జహాసే అచ్ఛా' అంటూ దేశ ప్రేమకు విశ్వజనీన నిర్వచనం ఇచ్చారు. లక్షలాదిమంది స్వాతంత్ర్య సమరయోధులు చివరి శ్వాస వరకు దేశంపట్ల ప్రేమతత్వంతోనే జ్వలించారు. మనిషి పట్ల ప్రేమ, నేలపై ప్రేమ, దేశమాతపై ప్రేమ, తమ స్వాతంత్ర్యంపై ప్రేమ.. ఇదే మన సమరయోధుల జ్ఞాపకాలకు శాశ్వతత్వం కలిగించింది. ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత దేశం పట్ల ప్రేమ, దేశభక్తి తమ నిర్వచనం మార్చుకున్నాయేమో.. ప్రేమ స్థానంలో ద్వేషం, విభజనతత్వం రాజ్యమేలుతున్నాయేమో! ఇవన్నీ ఈ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంలో అవలోకించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.**

నేడు భారతదేశం 73వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న శుభదినం. భారతదేశ చరిత్రలో మరచిపోలేని, మరపురాని చారిత్రక క్షణాలకు అద్దం పట్టే రోజిది. బ్రిటిష్ నిరంకుశ రాజరికపు పదఘట్టనలలో దాదాపు రెండు శతాబ్దాల పాటు తీవ్ర పోరాటాలు, సంఘర్షణల మధ్య జాతి మొత్తం నలిగిపోయిన అనంతరం భారతీయ ఉపఖండం స్వాతంత్ర్యం పొందిన దినం ఆగస్టు 15. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతే భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామికంగా అవతరించిందన్నది వాస్తవం. శ్వేత జాత్యహంకారం ఈ నేలమీద నివసించే ప్రజ లను నల్లకుక్కలుగా ముద్రించి శ్వాస పీల్చడానికి కూడా అనుమతి పొందాలంటూ ఆదేశించిన బ్రిటిష్ దుర్భర పాలన నుంచి అష్టకష్టాలు పడి సిద్ధింపజేసుకున్న స్వాతంత్ర్యం మనది. అహింసా పోరాటాలు, హింసాత్మక పోరాటాలు, జాతీయ విప్లవోద్యమాలు ముప్పేటగా తలపడిన అనంతరం మాత్రమే పరాయి పాలన నుంచి మనం స్వతంత్ర వాయువులను పీల్చుకోగలిగాం. ఈ దేశం కోసం నిండు మనస్సుతో తపనపడిన లక్షలాది స్వాతంత్ర్య పోరాట వీరుల, వీరనారుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం. వారి చిరకాల స్వప్నాలు సాకారమైన క్షణం నుంచే, వారి ప్రాణ త్యాగాలు ఫలించిన క్షణం నుంచే మనం స్వతంత్ర భారతీయులమయ్యాం. జాతీయవాదం, దేశభక్తి రెండు జోడెద్దుల్లా దేశ పునర్నిర్మాణానికి నాంది పలికిన రోజు 1947 ఆగస్టు 15.

ఈ ఆగస్టు 15కి ఎన్నడూ లేని ప్రత్యేకత ఉంది. భారతదేశం నుంచి తమకు స్వాతంత్ర్యం కావాలని ప్రజానీకం కోరుకుంటున్న ఒక భూభాగాన్ని పూర్తి స్థాయిలో దేశంలో విలీనం చేసుకున్న ఘట్టాన్ని మనం నేడు చూస్తున్నాం. ఒక మాజీ సంస్థాన రాజ్యమైన జమ్మూకశ్మీర్ స్వయంప్రతిపత్తికి చెందిన చివరి అవశేషాలను భారత ప్రభుత్వం అత్యంత సాహసికంగా తొలగించి దాయాది దేశాన్ని సవాలు చేసిన ఉత్కంఠ భరితక్షణాల్లో మనం 73వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం. గాయపడిన కశ్మీరీ ప్రజల హృదయాలకు ఎలా సాంత్వన పలకగలం అనే దానిపై ఆధారపడే ఇకపై భవిష్యత్ భారత ముఖచిత్రం రూపొందనుంది. అదే సమయంలో దేశ పునర్నిర్మాణానికి నాందిపలికిన జాతీయవాదం, దేశభక్తి భావనలే తీవ్ర చర్చనీయాంశాలుగా మారి దేశానికి దేశమే రెండుగా చీలిపోయిన విపరిణామాలకు కూడా ఈ 73వ స్వాతంత్ర్య దినోత్సవ ఘట్టం అద్దం పడుతోంది. గత ఏడు దశాబ్దాలుగా దేశం వివిధ రంగాల్లో అసాధారణ విజయాలు పొందటం వాస్తవం. అదే సమయంలో దేశప్రజలకు ఓటు వేసే స్వాతంత్ర్యం తప్ప నిజమైన స్వాతంత్ర్యం ఇంకా సిద్ధించలేదనే వాదనలు కూడా బలం సంతరించుకోవడమన్నదీ వాస్తవమే. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్యానికి, నిజమైన స్వాతంత్ర్యానికి మధ్యగల తేడాను కొత్తగా నిర్వచించుకోవలసిన క్షణం కూడా వచ్చేసింది. అందుకు చరిత్ర మూలాలు తడమటం తప్పనిసరి.

బ్రిటిష్ ఏలుబడిలోని భారత ప్రభుత్వ చట్టం 1935 ద్వారా ఏర్పడిన భారత సమాఖ్యలో చేరింది మొదలుకుని భారతీయ సంస్థానాల అధికారాలు, సంస్థానాధిపతుల హక్కులు తగ్గుముఖం పట్టే ప్రక్రియ



నేడు 73వ స్వాతంత్ర్య దినోత్సవం

ప్రారంభమైంది. తమ సొంత ఆస్తులు, బిరుదులు, సౌకర్యాలను మాత్రమే తమ వద్ద ఉంచుకునే స్వాతంత్ర్యం సంస్థానాధిపతుల అనుభవం లోకివచ్చింది. స్వాతంత్ర్యం సిద్ధించాక కూడా సంస్థానాధీశులు వీటిని పొందుతూ వచ్చారు కానీ 1970లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ రాజ్యాంగ సవరణ ద్వారా సంస్థానాధిపతుల ప్రత్యేక స్వాతంత్రం ఉనికిలో లేకుండా పోయింది. బ్రిటిష్ ప్రభుత్వ హయాం నుంచి స్వతంత్ర భారత ప్రభుత్వం వరకు సంస్థానాధీశులు పొందుతూ వచ్చిన రాజభరణాలు ఒక్క కలంపోటుతో రద్దయ్యాయి. ఈ క్రమంలో పాత భూస్వామ్య సంస్థానాధీశులు రూపం మార్చుకుని కొత్త ప్రభువులుగా అధికార పార్టీల్లో, అధికార స్థానాల్లో బలం పుంజుకున్నారు తప్పితే అప్పుడూ ఇప్పుడూ సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదు. వ్యవస్థ మారకుండానే దాన్ని వారసత్వంగా పొందే అవకాశం కులీనులకు, భూస్వామ్య ప్రభువులకు అయాచితంగా వరించింది.

ఏడు దశాబ్దాల తర్వాత కూడా భారత ప్రజాస్వామ్యం భూస్వామ్య అవశేషాల ప్రతిరూపంగానే ఉంటోంది. ప్రజలందరికీ ఓటు వేసే స్వాతంత్ర్యం మాత్రమే టెక్నాలజీ ప్రభావంతో దక్కింది కానీ నిజమైన రాజకీయ స్వాతంత్రం ఇప్పటికీ విస్తృత ప్రజానీకానికి అందుబాటులో లేదు. మనకంటే చాలా ఆలస్యంగా బ్రిటిష్ పాలన నుంచి పూర్తి స్వాతంత్ర్యం పొందగలిగిన కెనడా (1982), ఆస్ట్రేలియా (1986), న్యూజిలాండ్ (1986) దేశాలు ఆర్థికాభివృద్ధిలో, పౌరుల సామాజిక, వ్యక్తిగత స్వాతంత్ర్యాల విషయంలో ఎంతో ముందంజ వేయగా 1947లోనే బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన భారత దేశంలో సమాజం కానీ, ప్రజలు కాని ఆ దేశాల కంటే ఎంతో తక్కువ స్థాయిలో స్వేచ్ఛను అనుభవిస్తూండటం గమనార్హం.

ఒక దేశ పటం కానీ, జాతీయ జెండా కానీ ఒక నిర్దిష్ట భూభాగంలో నివసించే ప్రజల నిజమైన స్వాతంత్ర్యాన్ని స్ఫురింపజేయలేవు. ఇక ఓటుహక్కును కలిగి ఉండటం మాత్రమే స్వాతంత్ర్యం కాదు. జాతీయ పటం, జాతీయ జెండా, సార్వత్రిక ఓటు అనేవి సుందరమైన భావనలు మాత్రమే. ఏ హక్కులూ లేనిచోట ఓటుహక్కునైనా కలిగి ఉండటం చాలా మంచిదే కావచ్చు కానీ డబ్బు, కండబలం లేకుండా ఎన్నికల్లో గెలవడం అసాధ్యమైపోయిన చోట ప్రజల ఓటుహక్కు దాని నిజమైన అర్థంలో ప్రాభవాన్ని కలిగి ఉన్నట్లు కాదు.

మన ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చాలామంది మాజీ లేక ప్రస్తుత భూస్వామ్య దొరలే కావడం పరమవాస్తవం. ఉన్నావ్ బాధితురాలిపై అత్యాచారం కేసులో ఆరోపణలకు గురైన మాజీ బీజేపీ ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెంగార్ తన నియోజక వర్గ ప్రజలకంటే ఎక్కువ స్వాతంత్ర్యాన్ని పొందుతుండడం ఈ వాస్తవానికి మరొక రూపం మాత్రమే.

ఇక భారత ప్రజల విషయానికి వస్తే కోట్లాదిమంది ఇప్పటికీ కుటుంబం, ఉద్యోగం, సమాజం అనే జైలు గోడల మధ్య ఖైదీలుగా, జైలు గార్డుల్లాగా జీవితాలు గడుపుతున్నారు. అక్షరాలా వీరు తమ తమ బోనుల్లో ఎలాంటి జీవితం గడపాలని తమకు పాలకులు నిర్దేశిస్తున్నారో సరిగ్గా అలాంటి జీవితాన్నే గడుపుతూ వస్తున్నారు. వారి పుట్టుక, వారి మరణం వరకు వారి జీవిత పర్యంతమూ ఇతరుల నిర్ణయానుసారమే నిర్ణయమవుతున్నాయి. సంవత్సరంలో ఒక్క రోజు కూడా వారు తమ ఇష్ట ప్రకారం జీవించలేకపోతున్నారు. ఏం తినాలి, ఏం తాగాలి, వేటిని ధరించాలి అన్నీ కూడా పాలకులు, నిర్దేశించిన మార్గాల్లోనే సాగుతున్నాయి. సమాజ నిబంధనలు, పాలకుల ఆదేశాలు, నిర్ణయాలకు తలొగ్గి మాత్రమే మనం జీవించాల్సి వస్తోంది. అందుకే మన స్వాతంత్ర్యం ఇంకా మన ఇళ్లలోకి రాలేదు. ఇంటిబయటనే తచ్చాడుతోంది అంటూ మేధో చింతన మొత్తుకుంటోంది. ఇది నిజమైన స్వాతంత్ర్యం కాదు. ఇది మారాలి. చంద్రయాన్, మంగళయాన్, సౌరయాన్ వరకు మన అంతరిక్ష ప్రయోగాలు విజయబాటలో నడుస్తున్నప్పటికీ, ప్రపంచంలోని చాలా దేశాలకంటే మిన్నగా మనం ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు నిండైన అర్థంలో గుబాళించే తరహా విముక్తి మన పౌరజీవితంలో సాధ్యం కాలేదు. కశ్మీర్ నుంచి, కన్యాకుమారి వరకు భారత సమాజంలో జరగాల్సిన నిజమైన మార్పు ఇదే. ఈ 73వ స్వాతంత్ర్య దినోత్సవం మనందరిపై విధించిన పెద్ద బాధ్యత ఇదే.

ఇవ్వాళ మన దేశభక్తి, నిజంగా ప్రేమకు సంబంధించిందేనా? అంతరాంతరాల్లో అవును అనిపిస్తున్నప్పటికీ ఎక్కడో సందేహం. కించిత్ అనుమానం.. మన దేశ ప్రేమ మన సోదరులపైనే ద్వేషంగా మారుతోందా? ప్రేమ, ద్వేషం ఒకే నాణేనికి రెండు వైపులుగా ఉంటున్నాయి. ఒకే హృదయంలో రెండు విరుద్ధ భావోద్వేగాలు కలిసి ఉంటున్నాయి. ఒక గణతంత్ర రాజ్యం మనగలిగేందుకు అస్కారమివ్వని అనారోగ్యపరిస్థితి ప్రస్తుతం దేశంలో అలుముకుంటోంది. జాతి మూలాలను పెకిలిస్తున్న ఉగ్రవాదంతో ఏ దేశమైనా కాంతివేగంతో తలపడాల్సిందే. కానీ ప్రతీకారం కోసం ప్రతిజ్ఞ చేయడం మన దేశభక్తి కారాదు. మానవత్వం కోసం పరితపిస్తున్నవారిని ద్వేషించడం మన భావజాలం కారాదు. ప్రజలందరూ నా కన్నబిడ్డలే అనే అశోకుడి తత్వాన్ని జాతీయ చిహ్నంగా మార్చుకోవడం సరే. దేశం అంతరంగంలో ఆ భావన గుబాళించాలి. దీనికి భిన్నంగా కులం, మతం, రంగు, జాతి, తిండి, అలవాట్లు, సంస్కృతి భేదాల పట్ల మనం ప్రదర్శించే ద్వేషభావం మన రిపబ్లిక్ లేక మన స్వాతంత్ర్య మూలాలనే పెకిలించివేస్తుంది. 73 సంవత్సరాల స్వాతంత్ర్యం దేశంముందు విసురుతున్న సవాలు ఇదే.

– కె. రాజశేఖర రాజు

---

**సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!**




సోషల్ మీడియా

### అరెస్ట్



"కశ్మీర్ నాయకులందరినీ శ్రీనగర్‌లో గృహనిర్బంధంలో ఉంచినది సరిపోనట్టు బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఐఏఎస్ టాపర్ షా ఫసల్‌ను కూడా గృహ నిర్బంధంలో ఉంచింది. ఢిల్లీ నుంచి విదేశాలకు వెళుతుండగా ఆయనను అరెస్ట్ చేశారు. విదేశాలకు వెళ్లడం నేరమా? ప్రభుత్వం పౌరులను ఇలా విచక్షణారహితంగా అరెస్ట్ చేయొచ్చా?"

– షమా మహమద్, కాంగ్రెస్ నేత

### అప్పీలు



"పెహ్లూఖాన్ మృతిపై స్థానిక కోర్టు ఇచ్చిన తీర్పుపై రాజస్తాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టుకు అప్పీలుకు వెళ్లాలి. పోలీసు విచారణ సరిగా సాగినట్లు కనిపించడం లేదు. ఈ కేసును సీబీఐకి బదిలీ చేయాలి. గోరక్షకులుగా చెప్పకుంటున్నవారు పెహ్లూఖాన్‌పై దాడి చేసి చితకబాదారు. ఆ వీడియో వైరల్ అయ్యింది. దాడికి పాల్పడినవారి ఆరుగురు పేర్లూ పెహ్లూ తన మరణ వాంగ్మూలంలో పేర్కొన్నాడు. సాధారణంగా దాన్ని తిరుగులేని సాక్ష్యంగా పరిగణిస్తారు. వీరిలో కొందరికి బీజేపీతో సంబంధాలు ఉన్నాయి. బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద కోర్టు అందరినీ వదిలిపెట్టేసింది"

– సంజుక్త బసు, ఫొటోగ్రాఫర్

### స్వేచ్ఛ



"ఈ రోజు ఆగస్టు 14 సందర్భంగా భారతీయులంతా బలూచిస్తాన్‌కు మద్దతు తెలుపుతున్నారు. స్వేచ్ఛ కోసం వాళ్లు జరుపుతున్న పోరాటానికి అండగా నిలుస్తారు. బలూచిస్తాన్‌ను అన్యాయంగా ఆక్రమించుకున్న తరువాత పాకిస్తాన్ లక్షలాది మందిని అపహరించుకుపోయి హతమార్చింది. బలూచిస్తాన్‌లో బలవంతపు అదృశ్యాలను, మారణహోమాన్ని, మానవ హక్కుల కార్యకర్తలను హింసించడం నిలిపివేయాలి. బలూచిస్తాన్‌లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనను, మహిళల అపహరణను, పాక్ సైన్యం సాగిస్తున్న అరాచకాలను ప్రపంచం ఎందుకు చూడలేకపోతోంది?"

– వినిత రాజ్‌పుత్, జర్నలిస్ట్

### అధ్యయనం



"మనకు అధ్యయన వేదికలు కావాలి. నిశ్శబ్దంగా చదువుకుని, చర్చించుకోవాలి. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ స్పందిస్తున్నారు. దాని వలన ఉపయోగం లేదు. అది ఎక్కువగా ప్రకటనలకే పరిమితమవుతుంది. అయితే, ప్రతిసారీ విషయాన్ని వదిలేసి ప్రకటనలు చేయడం సరికాదు"

– మానష్ ఫిరఖ్, రచయిత

### రాఖీ



"మన సోదర సోదరీమణులు అందించే ప్రేమ, మద్దతు జీవితంలో లభించే అద్భుతమైన బహుమతులు. మీ అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు"

– అజింక్యా రహానే, క్రికెటర్

---

## 'ప్రతిజ్ఞ' సృష్టికర్త

భారత రాజ్యాంగంలో పొందుపరచబడ్డ విలువల్ని కేవలం తొమ్మిది వాక్యాల్లో 'ప్రతిజ్ఞ' రూపంలో వ్యక్తంచేసిన ఘనత పైడిమర్రి వెంకటసుబ్బారావుకి దక్కుతుంది. ప్రతి పాఠ్య పుస్తకంలో కనిపించే ప్రతిజ్ఞ గురించీ అందరికీ తెలుసు. కానీ, దాని రచయిత గురించి తక్కువమందికి తెలుసు. ప్రతిజ్ఞ ఒక వాగ్దానం. బహుళత్వమే మన బలమని చాటిచెబుతుంది 'ప్రతిజ్ఞ'. నీతి నిజాయితీగల ప్రభుత్వ ఉద్యోగిగా, కవిగా, రచయితగా, సంగీత విద్వాంసుడుగా, వైద్యునిగా, బహుభాషాకోవిదుడిగా పైడిమర్రి పేరు పొందారు. సింగపురీ నృసింహ శతకం, గీతా మీమాంస, బాలరామాయణం, శ్రీ వెంకటేశ్వర స్తుతి, దైవభక్తి, మీమాంసాత్రయం, కాలభైరవుడు అనే నవల, ఉషస్సు అనే కథాసంపుటిని రచించారు. 1945–46లో నల్లగొండలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు వార్షికోత్సవాలలో ప్రముఖ పాత్ర వహించారు. వీరి పద్యాలు గోలకొండ కవుల సంచికలో ముద్రింపబడ్డాయి. 1976లో నల్లగొండ గ్రంథాలయ సంస్థ వారు ప్రచురించిన సావనీరులో పది పద్యాలు రాశారు. 1962లో ఆయన



ప్రతిజ్ఞని రచించారు. 1965 నుండి దేశవ్యాప్తంగా అన్ని పాఠ శాలల్లో ప్రతిజ్ఞ ఆలపిస్తున్నారు. పైడిమర్రికి తెలుగు, హిందీ, సంస్కృతం, ఇంగ్లీష్, ఉర్దూ, అరబ్బీ పట్టు ఉంది.

1916 జూన్ 10న నల్గొండ జిల్లా, అన్నేపర్తి గ్రామంలో జన్మించిన పైడిమర్రి బాల్యంలో పలు కష్టాలని చవిచూశారు. 'మనిషికెంత భూమి కావాలి' అనే విప్లవాత్మక రచనలు చేశారు. ఇంకా 'బ్రహ్మచర్యం', 'గృహస్థ జీవితం', 'స్త్రీ ధర్మం' 'తార' 'శ్రీమతి' వంటి నాటకాల్ని కూడా రాశారు. సుబ్బారావు సమగ్ర రచనలు ఒక్క దగ్గర వెలువరించడానికి తగిన కృషి జరగాల్సి ఉంది. పైడిమర్రిపై ఎలికట్టె శంకరరావు సంపాదకీయంలో 'ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి' పేరుతో వ్యాస సంపుటి వెలువడింది. ఆయన జీవిత చరిత్రని విజిఎస్ ప్రచురణసంస్థ 'భారతదేశం నా మాతృ భూమి' పేరుతో ప్రచురించింది. ఈ నెల 13న పైడిమర్రివారి వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండీలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి అభిమానులు ఘన నివాళులు అర్పించారు.

యం. రాంప్రదీప్, సికింద్రాబాద్

## స్వాతంత్ర్య ఫలాల్లోనూ వెనుకబాటు

**సందర్భం**



దాసు సురేష్

ఎందరో త్యాగధనుల పోరాట ఫలితం ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. స్వేచ్ఛ, సమానత్వం, సాధికారత వంటివన్నీ స్వాతంత్ర్యంతో సాకారం అవుతాయనుకున్నారు. భారతదేశంలో సామాన్యుడికి అవసరమైన విద్య, వైద్య, ఉద్యోగాలు, వనరులపై సాధికారత సాధ్యమవుతుందనుకున్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ నిర్మాణంతో మన హక్కులు పరిరక్షింప బడతాయనుకున్నారు. కానీ నేటి భారత దేశ సమకాలీన ఆర్థిక రాజకీయ సామాజిక వాతావరణంలో భారత స్వాతంత్ర్య మూల సిద్ధాంతం విస్మరించబడి ధనికులు ఇంకా ధనికులుగా మారుతుంటే, పేదవారు దుర్భర పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారు.

నేడు ప్రపంచపటంలో అఖండంగా వెలిగిపోతున్న భారతావని, సాంకేతిక ఎదుగుదలతో అద్భుతాలను సృష్టిస్తూ అంతరిక్షంలో చంద్రయాన్ లాంటి వినూత్న ఆవిష్కరణలతో ప్రపంచానికే మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇంకోపక్క బాలలపై హత్యాచారాలు, బలహీనులపై బలవంతుల దోపిడీ, పీడన, సమాన హక్కులు సాకారమవ్వకపోవడం, ఆదివాసులపై, దళితులపై దాడులు, రైతన్నల, నేతన్నల ఆత్మహత్యలు, పెరుగుతున్న నిరుద్యోగం, జల వివాదాలు, దిగజారుతున్న విద్యా, వైద్య ప్రమాణాలు స్వతంత్ర భారతావనిని తీవ్రంగా బాధిస్తూనే వున్నాయి.

భారత రాజ్యాంగంలో భారతీయుడిగా పేర్కొన్న ప్రతి మనిషికి ఒకే ఓటు, ఒకే విలువ, సమానత్వం అనేవి స్వతంత్ర భారతావనిలో చాలా ఉన్నతమైన అవకాశాలు.. భారతదేశం ముందు ఎన్నడూ ఎరుగని ఒక మహోన్నత అవకాశం ఈ సామాజిక సమానత్వం ద్వారా భారత పౌరులకు సిద్ధించాయి. కానీ స్వాతంత్ర్యానంతరం పాత సంస్థానాధీశులు, రాజులు, రాజ ఉద్యోగులు, అడ్వకేట్లు, విద్యావంతులు సింహభాగం పొందుతూ రావడం జరిగింది. తదనంతరం బడుగు బలహీన అణగారిన వర్గాలకు విద్య, పరిపాలన, రాజకీయ వ్యవస్థలలో సమాన నిష్పత్తిలో అవకాశాలు లేనందున వారి కోసం పూలే, అంబేడ్కర్, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్, రామ్ మనోహర్ లోహియా మండల్ వంటివారు కృషి చేశారు.

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్నా దేశంలోని 18 రాష్ట్రాల నుండి బీసీల నుండి ఒక లోక్ సభ సభ్యుడు కూడా ఎన్నిక కాకపోవడం గమనార్హం. 12 వందలకు పైగా బీసీ కులాలు ఇప్పటికీ సంచార జాతులుగా జనాభా లెక్కలకు దూరంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా బతుకుతున్నారు. ప్రజలకు విద్య, వైద్యం రాజ్యాంగబద్ధంగా ఉచితంగా ఇవ్వవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. కానీ ఇది ఆచరణలో మాత్రం ఇప్పటికీ అంతంతమాత్రంగానే వుంది. దేశ జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు పార్లమెంటులో 14 శాతం కూడా వాటా రాలేదు. దేశంలో 2600 బీసీ కులాలు ఉండగా 2550 బీసీ కులాలు పార్లమెంటు గేటు దాటలేదు.. దేశంలోని 28 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాల నుండి బీసీ కులానికి చెందిన పార్లమెంటు సభ్యులు కూడా లేరు. తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బిహార్ రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాలలో 10% ప్రాతినిధ్యం కూడా పార్లమెంట్లో బీసీలకు లేదు. దేశంలో ప్రస్తుత ప్రభుత్వంలో 545 పార్లమెంటు స్థానాలకు కేవలం 96మంది సభ్యులు మాత్రమే బీసీలు వున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కొన్ని వర్గాలు అధికారం చేజిక్కించుకోవడానికి ధనబలాన్ని, అంగబలాన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నాయి. ఈ సందర్భంలో దేశ ప్రజల మధ్య వ్యత్యాసాలు తగ్గి ప్రజాస్వామ్య పద్ధతిలో మంచి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పుడే అన్ని వర్గాల మధ్య అంతరాలు తగ్గి భారత స్వతంత్ర అభీష్టం సిద్ధిస్తుంది.

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం ఒక ఉత్సవంగా జరుపుకొని సెలవుగా ప్రకటించినంత మాత్రాన మన బాధ్యత తీరదు. స్వాతంత్ర్యం ద్వారా మనకు సిద్ధించిన ఫలాలను అనుభవిస్తూ, బాధ్యతలు నిర్వహిస్తూ, విధి విధానాలను పాటిస్తూ కులం, మతం, వర్గం, లింగం అన్ని అంశాలను సమాన ప్రతిపత్తిలో ఆదరించినప్పుడే స్వాతంత్ర్యానికి అసలైన గౌరవం.

వ్యాసకర్త జాతీయ బీసీ అధికార ప్రతినిధి, కన్వీనర్, బడుగు బలహీనవర్గాల రాజకీయ ఐక్య వేదిక I 91773 58286

## రక్షా బంధనం

రాఖీ పూర్ణిమ. కొత్త బట్టలతో కళకళలాడుతూ, పండుగ వెలుగంతా తన ముఖానే నింపుకొని ఆరేళ్ల పాప తన ఎనిమిదేళ్ల అన్న దగ్గరికి వస్తుంది. అమ్మ పర్యవేక్షణలో అన్నను నాలుగుకాళ్ల పీటమీద కూర్చోబెడుతుంది. అమ్మ సహాయంతో అతడి నుదుట తిలకం దిద్దుతుంది. అందాల రాఖీని అన్న చేతికి ఆనందంగా కడుతుంది. అమ్మ సహకారంతో అన్నకు హారతిస్తుంది. అమ్మ అందించిన మిఠాయి అన్న నోటికి అందిస్తుంది.

అన్న, చెల్లిని దగ్గరకు తీసుకొని చిన్న కానుకను అందిస్తాడు. తమ అనుబంధం జన్మసిద్ధంగా దేవుడు ఏర్పరచిందనీ, ఆజన్మాంతమూ కొనసాగేదని ఆ చిన్నారులు మౌన భాషలో గుర్తు చేసుకొంటారు. మధుర భావనలతో, ఇంటిల్లిపాదికీ ఒళ్లు పులకిస్తుంది. కళ్లు తడి అవుతాయి. కుటుంబ జీవితంలో ఇలాంటి పర్వదినాలు మధుర ఘట్టాలు.

తనే ఒక ద్వీపంగా జీవించే మనిషికంటే, పలురకాల పరస్పర సంబంధాలు పరిపుష్టి చేసుకొని, అన్ని సంబంధాలలో మాధుర్యాన్నీ ఆస్వాదించగలవాడు ధన్యుడు. ఆహారంలో ఆరు రుచుల సమ్మేళనం లాగా, కావ్యాలలో నవరసాల కలగలుపులాగా, అన్ని సంబంధాలలోని సౌరభాన్నీ ఆఘ్రాణించగల జీవితమే అర్థవంతం. అందులో, సోదర సోదరీ సంబంధాల ప్రత్యేకత దానిదే. ఆ అనుబంధం, ఆప్యాయతా, ఆత్మీయతా అనుభవవేద్యం.




కానీ ఏ సంబంధమైనా కూడా ప్రయత్నపూర్వకంగా పరిరక్షించుకొంటూ ఉండకపోతే కాలగతిలో దూరాల బారిపడి, కళతప్పి, మసకబడుతుంది. ఒక తల్లి కడుపున పుట్టి, ఒకే ఇంట్లో అత్యంత సన్నిహితంగా పెరిగినవారే అయినా సోదరుడూ, సోదరీ కాల క్రమంలో ఎవరి ఇళ్లు వాళ్లు ఏర్పరచుకొని భౌతికంగా దూరమవటం సాధారణం. ఆ దూరం భావపరంగా దూరాన్ని పెంచకుండా, బంధనాన్ని బలహీనపరచకుండా ఉండాలంటే, అప్పుడప్పుడూ సంబంధాలను ప్రయత్నపూర్వకంగా పెనవేసుకోవాలి. సోదర సోదరీ బంధాలు కేవలం ఏకోదరుల మధ్యనే ఉండనక్కర్లేదు. సర్వ మానవ సౌభ్రాత్ర భావన మనసులో ఎంత ఉదారంగా నిలుపుకొంటే మనిషికి అందరూ సోదరీ సోదరులే.

– ఎం. మారుతి శాస్త్రి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 270 1083

epaper.sakshi.com



## వీరుల త్యాగ ఫలితమే...



ఎన్నో సంవత్సరాలు, ఎంతో మంది అవిశ్రాంత పోరాటం చేసినందుకే మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. ఈ క్రమంలో ఎంతోమంది అమరులయ్యారు. వారి పోరాట ఫలితం కారణంగానే నేడు మనం స్వేచ్ఛగా, స్వాతంత్ర్యంగా జీవిస్తున్నాం. నా దృష్టిలో స్వాతంత్ర్య దినోత్సవమంటే మన పోరాటానికి ఫలితం దక్కిన రోజు. మీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. జైహింద్!

–పీవీ సింధు, భారత బ్యాడ్మింటన్ స్టార్



## జాతీయ పండుగలాంటిది...

నా దృష్టిలో స్వాతంత్ర్య దినోత్సవమంటే జాతీయ పండుగలాంటిదే. దేశంలోని అన్ని చోట్లా ఈ రోజు సందడి సందడిగా ఉంటుంది. ప్రజలందరూ ఎంతో ఉత్సాహంతో ఈ వేడుకల్లో పాలు పంచుకుంటారు. విద్యార్థిగా నాకెన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం వస్తుందంటే కొన్ని రోజుల ముందు నుంచే స్కూల్‌లో కోలాహలం నెలకొని ఉండేది. పాఠశాల విద్యార్థిగా ఉన్నపుడు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉన్నాను. అయితే చెస్‌ను సీరియస్‌గా తీసుకున్నాక టోర్నమెంట్‌లు ఆడేందుకు విదేశాలకు వెళ్లాల్సి రావడంతో చాలా సందర్భాల్లో విదేశాల్లోనే ఈ వేడుకలు చేసుకున్నాను. ఇక 2008 ఆగస్టు 15వ తేదీ నా జీవితంలో చిరస్మరణీయ రోజు. ఆ రోజును నేనెప్పటికీ మర్చిపోలేను. ఎందుకంటే టర్కీ వేదికగా జరిగిన ప్రపంచ జూనియర్ చెస్ చాంపియన్‌షిప్‌లో ఆగస్టు 15వ తేదీన నేను విశ్వవిజేతగా అవతరించాను. వేదికపై స్వర్ణ పతకాన్ని అందుకున్నాను. టోర్నీలు ఆడేందుకు ఈసారి విదేశాల్లో ఉన్నందున అక్కడే ఈ వేడుకలు చేసుకుంటాను.

–ద్రోణవల్లి హారిక, భారత చెస్ గ్రాండ్‌మాస్టర్ (ఆంధ్రప్రదేశ్)

# విండీస్ 240/7

- మూడో వన్డేకూ తప్పని వాన బెడద
- ఇన్నింగ్స్ 35 ఓవర్లకు కుదింపు
- రాణించిన క్రిస్ గేల్, లూయిస్

**పోర్ట్ ఆఫ్ స్పెయిన్:** కరీబియన్ పర్యటనలో టి20 సిరీస్ నుంచి వెంటాడుతున్న వరుణుడు ఆఖరి వన్డేకూ అడ్డు తగిలాడు. బుధవారం ఇక్కడ ప్రారంభమైన మూడో వన్డేలో భారత్, వెస్టిండీస్ పరస్పరం పై చేయికి ప్రయత్నిస్తున్న సమయంలో నేనున్నానంటూ వర్షం పలుకరించింది. మొత్తం మీద మూడు గంటలకుపైగా అంతరాయం కలిగించింది. దాంతో మ్యాచ్‌ను 35 ఓవర్లకు కుదించారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 22 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 158/2తో ఉండగా వాన ఆటను నిలిపివేసింది. విధ్వంసక ఓపెనర్ క్రిస్ గేల్ (41 బంతుల్లో 72; 8 ఫోర్లు, 5 సిక్స్‌లు)కు తోడు మరో ఓపెనర్ లూయిస్ (29 బంతుల్లో 43; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) చెలరేగి ఆతిథ్య జట్టు భారీ స్కోరుకు బాటలు వేశారు. వీరిద్దరు స్వల్ప వ్యవధిలో ఔటైనప్పటికీ తర్వాత వచ్చిన బ్యాట్స్‌మెన్ కూడా దూకుడుగా ఆడారు. దాంతో విండీస్ 35 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసి భారత్ ముందు 241 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.

### వాన... పరుగుల ఉప్పెన

భువనేశ్వర్ మెయిడిన్‌తో ప్రారంభమైంది విండీస్ ఇన్నింగ్స్. రెండో ఓవర్‌లో నోబాల్ సహా నాలుగు బంతులు పడ్డాయో లేదో వర్షం ప్రారంభమైంది. దాదాపు పది నిమిషాల అనంతరం తెరపినివ్వడంతో ఆటగాళ్లు మళ్లీ మైదానంలోకి వచ్చారు. మూడో ఓవర్లో భువీ ఒక్క పరుగే ఇవ్వడం, తర్వాత షమీ మెయిడిన్‌తో మ్యాచ్ నిస్సారంగా సాగేలా కనిపించింది. కానీ, వానను మించిన పరుగుల ఉప్పెన ఐదో ఓవర్ నుంచి మొదలైంది. భువీ బౌలింగ్‌లో లూయిస్ రెండు ఫోర్లు, సిక్స్ కొట్టడంతో ఏకంగా 16 పరుగులు వచ్చాయి. అవతలి ఎండ్‌లో గేల్... షమీని ఆరేశాడు. మధ్యలో ఖలీల్‌పై లూయిస్ ప్రతాపం చూపాడు. 5 నుంచి 10వ ఓవర్ మధ్య విండీస్ ఓపెనర్లు ఏకంగా 101 పరుగులు పిండుకున్నారు. వరద గేట్లెత్తిన తరహాలో వరుసగా 16, 20, 14, 16, 18, 17 చొప్పున పరుగులు వచ్చాయి. నాలుగో ఓవర్ ముగిసే సరికి 3.25తో ఉన్న కరీబియన్ల రన్‌రేట్ పదో ఓవర్ తర్వాత 11.40గా మారడం గమనార్హం. ఈ క్రమంలో 114/0తో 2015 ప్రపంచ కప్ తర్వాత పవర్ ప్లేలో అత్యధిక పరుగులు చేసిన జట్టుగా విండీస్ నిలిచింది. అయితే, చహల్ వస్తూనే లూయిస్‌ను ఔట్ చేయడం, గేల్ ఔటవడంతో ప్రత్యర్థికి కళ్లెం పడింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో హోప్, హెట్‌మైర్ 11 నుంచి 22వ ఓవర్ మధ్య 44 పరుగులే చేయగలిగారు. విండీస్ 158/2 వద్ద ఉండగా వర్షం 2 గంటలపైగా అడ్డంకిగా నిలిచింది. పలు సార్లు తగ్గినట్టే తగ్గినా తిరిగి ప్రారంభమైంది.

### గేల్ వీడ్కోలు... ఘనంగా... ఉద్వేగంగా

ఆటలో, ఆహార్యంలో, ప్రవర్తనలో దేనిలో చూసినా క్రిస్ గేల్ అంటేనే ప్రత్యేకత. అందుకే అతడు యూనివర్సల్ బాస్‌గా ప్రసిద్ధుడయ్యాడు. అలాంటి గేల్ చివరి వన్డే ఆడేశాడు. అది కూడా కాస్త ఘనంగానే...! కొంతకాలంగా పరుగులకు ఇబ్బందిపడుతున్న అతడు ఓ చక్కటి ఇన్నింగ్స్‌తో కెరీర్‌కు ముగింపు పలికాడు. బుధవారం 301వ వన్డే ఆడిన గేల్... ప్రతీకాత్మకంగా అదే నంబరు జెర్సీతో మైదానంలో దిగాడు. ఇక మూడో వన్డేలో ఇన్నింగ్స్ 8వ బంతికి వచ్చిన నోబాల్ ఫ్రీ హిట్‌ను డీప్ మిడ్ వికెట్‌లోకి సిక్స్ కొట్టడంతో గేల్ ప్రతాపం మొదలైంది. షమీ వేసిన ఆరో ఓవర్లో సిక్స్, మూడు ఫోర్లు సహా 20 పరుగులు పిండుకుని పూర్వపు విశ్వరూపాన్ని చూపాడు. మధ్యలో భువీని ఫోర్, సిక్స్‌తో సత్కరించిన గేల్ అనంతరం కుర్ర ఖలీల్ అహ్మద్‌కు రెండు సిక్స్‌లు, ఫోర్‌తో దడ పుట్టించాడు. సిక్స్‌తోనే అర్ధసెంచరీ (30 బంతుల్లో) అందుకున్నాడు. ఖలీల్ బౌలింగ్‌లో ఫోర్‌తో 70ల్లోకి వెళ్లిన గేల్ దూకుడు చూస్తే సెంచరీ చేయడం ఖాయంగా కనిపించింది. అయితే, ఆ వెంటనే భారీ షాట్ ఆడబోయి కోహ్లికి మిడాఫ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిగిరాడు. భారత ఆటగాళ్ల నుంచి వీడ్కోలు అభినందనలు అందుకుంటూ, ప్రేక్షకుల కరతాళ ధ్వనులకు ప్రతిగా అభివాదం చేస్తూ, తనదైన శైలిలో హెల్మెట్‌ను బ్యాట్ హ్యాండిల్‌కు తగిలించి పైకెత్తి చూపుతూ మైదానాన్ని వీడాడు. ఈ సందర్భంగా గేల్–కోహ్లి ప్రత్యేక రీతిలో అభివాదం చేసుకోవడం విశేషం. 20 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ప్రపంచవ్యాప్తంగా 23 జట్లకు ప్రాతినిధ్యం వహించిన ఘనత గేల్ సొంతం. వీటిలో ఎక్కువగా టి20 జట్లు ఉన్నప్పటికీ మరే క్రికెటర్‌కూ ఇది సాధ్యం కానిదే. భారత్‌తో తలపడే విండీస్ టెస్టు జట్టులో గేల్‌కు చోటు దక్కలేదు. టి20ల నుంచి తప్పుకోవడంపై అతడు స్పష్టమైన ప్రకటన చేయాల్సి ఉంది.

### స్కోరు వివరాలు

**వెస్టిండీస్ ఇన్నింగ్స్:** గేల్ (సి) కోహ్లి (బి) ఖలీల్ అహ్మద్ 72; లూయిస్ (సి) ధావన్ (బి) చహల్ 43; షై హోప్ (బి) జడేజా 24; హెట్‌మైర్ (బి) షమీ 25; పూరన్ (సి) మనీశ్ పాండే (సబ్) (బి) షమీ 30; హోల్డర్ (సి) కోహ్లి (బి) ఖలీల్ అహ్మద్ 14; బ్రాత్‌వైట్ (సి) పంత్ (బి) ఖలీల్ అహ్మద్ 16; అలెన్ (నాటౌట్) 6; కీమో పాల్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (35 ఓవర్లలో ఏడు వికెట్లకు) 240**

**వికెట్ల పతనం:** 1–115, 2–121, 3–171, 4–171, 5–211, 6–221, 7–236. **బౌలింగ్:** భువనేశ్వర్ 5–1–48–0, షమీ 7–1–50–2, ఖలీల్ 7–0–68–3, చహల్ 7–0–32–1, కేదార్ జాదవ్ 4–0–13–0, జడేజా 5–0–26–1.



గేల్

## దీపక్‌కు స్వర్ణం



**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో 18 ఏళ్ల విరామం తర్వాత భారత్‌కు మళ్లీ స్వర్ణ పతకం లభించింది. ఎస్తోనియాలో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో పురుషుల 86 కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో దీపక్ పూనియా విశ్వవిజేతగా అవతరించాడు. ఫైనల్లో అలిక్ షెబ్‌జుకోవ్ (రష్యా)పై దీపక్ విజయం సాధించాడు. చివరిసారి 2001లో భారత్ తరఫున ప్రపంచ జూనియర్ చాంపియన్‌షిప్‌లో రమేశ్ కుమార్ (69 కేజీలు), పల్విందర్ సింగ్ చీమా (130 కేజీలు) పసిడి పతకాలు గెలిచారు.

## తొలిరోజు వర్షార్పణం

**లండన్:** ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్ మైదానంలో బుధవారం మొదలు కావాల్సిన రెండో టెస్టుకు వరుణుడు అడ్డుపడ్డాడు. ఎడతెరిపిలేని వర్షంతో మైదానం చిత్తడిగా మారింది. ఇరు జట్ల ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితమయ్యారు. దీంతో కనీసం టాస్ అయినా వేయలేని పరిస్థితి వచ్చింది. ఇక చేసేదేమీ లేక ఫీల్డు అంపైర్లు అలీమ్ దార్, క్రిస్ గఫానీ తొలి రోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంగ్లండ్ వేదికగా ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో 22 ఏళ్ల తర్వాత తొలిరోజు ఆట వర్షార్పణమైంది. 1997లో లార్డ్స్‌లో రెండో టెస్టులో తొలిరోజు ఆట జరగలేదు.

## న్యూజిలాండ్ 203/5



**గాలే:** శ్రీలంక స్పిన్నర్ అఖిల ధనంజయ (5/57) న్యూజిలాండ్‌ను తిప్పేశాడు. తొలి టెస్టు తొలిరోజు ఆట పూర్తిగా సాగకపోయినా... సగం వికెట్లను పడగొట్టేశాడు. వర్షం ఆఖరి సెషన్‌ను దాదాపు తుడిచి పెట్టింది. రాస్ టేలర్ (86 బ్యాటింగ్; 6 ఫోర్లు) నిలువడంతో... బుధవారం ఇక్కడ ప్రారంభమైన తొలి టెస్టులో తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 68 ఓవర్లలో 5 వికెట్లకు 203 పరుగులు చేసింది. టేలర్‌కు జతగా సాన్‌ట్నర్ (8 బ్యాటింగ్) క్రీజులో నిలిచాడు.

దేశవాసులందరికీ
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలకు భారతీయులందరూ అంజలి ఘటిస్తున్నారు
జైహింద్
73rd
స్వాతంత్ర్య దినోత్సవం
15 ఆగస్టు 2019



సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం
ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉదయం 6.25 గంటల నుండి దూరదర్శన్‌లో ప్రత్యక్ష ప్రసారం
davp 22201/13/0091/1920





స్టాక్ మార్కెట్లు

| దేశీ సూచీలు | | |
|---|---|---|
| సెన్సెక్స్ | 353 ▼ | 37,312 |
| నిఫ్టీ | 104 ▲ | 11,029 |

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)

| సూచీ | విలువ | మార్పు |
|---|---|---|
| నాస్‌డాక్ | 7,784 | ▼ 233 |
| డోజోన్స్ | 25,582 | ▼ 700 |
| ఎఫ్‌టీఎస్‌ఈ 100 | 7,148 | ▼ 103 |
| డాక్స్ | 11,493 | ▼ 257 |
| షాంఘై | 2,809 | ▲ 12 |
| నికాయ్ | 20,655 | ▲ 200 |

అమెరికా బ్రిటన్ జర్మనీ చైనా జపాన్

# ఎగుమతులు పెరిగాయ్... దిగుమతులు తగ్గాయ్!

- జూలైలో ఎగుమతులు 2.25 శాతం అప్
- దిగుమతులు 10.43 శాతం క్షీణత
- వెరసి తగ్గిన వాణిజ్య లోటు
- 13.43 బిలియన్ డాలర్లు



**న్యూఢిల్లీ:** భారత్ ఎగుమతులు 2019 జూలైలో కేవలం 2.25 శాతం (2018 జూలైతో పోల్చి) పెరిగాయి. విలువ రూపంలో 26.33 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. 2018 జూలైలో ఈ విలువ 25.75 బిలియన్ డాలర్లు. కాగా అయితే దిగుమతులు మాత్రం 10.43 శాతం తగ్గాయి. విలువ రూపంలో 39.76 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దీనితో ఎగుమతులు–దిగుమతుల మధ్య నికర వ్యత్యాసం 13.43 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. ఇది నాలుగు నెలల కనిష్టస్థాయి. చమురు, బంగారం దిగుమతులు పడిపోవడం వాణిజ్యలోటు తగ్గుదలపై సానుకూల ప్రభావం చూపింది. ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన తాజా గణాంకాల్లో కొన్ని ముఖ్యాంశాలు చూస్తే...

- రసాయనాలు, ఇనుము, ఫార్మా రంగాల నుంచి ఎగుమతులు భారీగా పెరిగాయి.
- అయితే రత్నాలు, ఆభరణాలు (–6.82 శాతం), ఇంజనీరింగ్ గూడ్స్ (–1.69 శాతం), పెట్రోలియం ప్రొడక్టుల (–5%) ఎగుమతులు పెరక్కపోగా క్షీణించాయి.
- పసిడి దిగుమతులు 42.2 శాతం పడిపోయి 1.71 బిలయన్ డాలర్లుగా నమోదయ్యాయి.
- చమురు దిగుమతులు 22.15% క్షీణించి 9.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. చమురేతర దిగుమతులు 5.92 శాతం పడిపోయి, 30.16 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

**తొలి నాలుగు నెలల్లో నీరసం**

2019 ఏప్రిల్ నుంచి జూలై వరకూ ఎగుమతులు 0.37 శాతం క్షీణించి (2018 ఇదే నెలలతో పోల్చి) 107.41 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దిగుమతులు సైతం 3.63 శాతం క్షీణించి 166.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. వెరసి వాణిజ్యలోటు 59.39 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ కాలంలో చమురు దిగుమతులు 5.69 శాతం తగ్గి 44.45 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది.

2019 జూన్‌లో విడుదల చేసిన ఒక నివేదికలో ప్రపంచబ్యాంక్ గ్లోబల్ ఎగుమతులపై ప్రతికూల అవుట్‌లుక్‌ను ఇచ్చింది. 2019లో కేవలం 2.6 శాతంగా గ్లోబల్ ట్రేడ్ నమోదవుతుందని నివేదిక తెలిపింది. అంతక్రితం అంచనాకన్నా ఇది ఒకశాతం తక్కువ.

**అంతర్జాతీయ ప్రతికూలత**

ఎనిమిది నెలల తర్వాత జూన్‌లో భారత ఎగుమతులు మొదటిసారి క్షీణతలోకి జారాయి. ఈ క్షీణత 9.71 శాతంగా నమోదయ్యింది. జూలైలో కొంత మెరుగుదలతో 2.25 శాతంగా నమోదయ్యాయి. అయినా ఉత్సాహకరమైన పరిస్థితి ఉందని చెప్పలేం. వాణిజ్య యుద్ధం, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి పరిస్థితులు భారత్ ఎగుమతులపై ప్రభావం చూపుతున్నాయి. ఎగుమతిదారులకు సంబంధించి దేశీయంగా వేగవంతమైన రుణ లభ్యత, వడ్డీల తగ్గింపు, అగ్రి ఎగుమతులకు రాయితీలు, విదేశీ పర్యాటకులకు అమ్మకాలపై ప్రయోజనాలు, జీఎస్‌టీ తక్షణ రిఫండ్ వంటి అంశాలపై కేంద్రం తక్షణం దృష్టి సారించాలి.

– శరద్ కుమార్ షరాఫ్, ఎఫ్ఐఈఓ ప్రెసిడెంట్

**రూపాయి క్షీణత ప్రభావమే..**

జూన్ నెలలో క్షీణత బాట నుంచి జూలైలో వృద్ధి బాటకు భారత్ ఎగుమతులు వచ్చాయంటే, డాలర్ మారకంలో రూపాయి గడచిన ఆరు వారాల 3.5 శాతం క్షీణించడమే కారణం. స్వల్పకాలికంగా ఎగుమతుల్లో సానుకూలత రావడానికి ఇదే కారణం.

– మోహిత్ సింగ్లా, టీపీసీఐ ఛైర్మన్

## ఐడీబీఐ బ్యాంక్ నష్టాలు రూ.3,801 కోట్లు

**రూ.5,924 కోట్లకు తగ్గిన మొత్తం ఆదాయం**



**న్యూఢిల్లీ:** ఐడీబీఐ బ్యాంక్ నికర నష్టాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక కాలంలో మరింతగా పెరిగాయి. గత క్యూ1లో రూ.2,410 కోట్లుగా ఉన్న నికర నష్టాలు ఈ క్యూ1లో రూ.3,801 కోట్లకు పెరిగాయని ఐడీబీఐ బ్యాంక్ తెలిపింది. మొండి బకాయిలు తగ్గినా, వాటికి కేటాయింపులు పెరగడంతో నికర నష్టాలు కూడా పెరిగాయని వివరించింది. మొత్తం ఆదాయం రూ.6,403 కోట్ల నుంచి రూ.5,924 కోట్లకు తగ్గిందని పేర్కొంది. నికర వడ్డీ ఆదాయం రూ.1,639 కోట్ల నుంచి రూ.1,458 కోట్లకు తగ్గిందని తెలిపింది.

**తగ్గిన మొండి బకాయిలు.....**

మొండి బకాయిలు తగ్గాయని బ్యాంక్ వెల్లడించింది. గత క్యూ1లో 30.78%గా ఉన్న మొండి బకీలు ఈ క్యూ1లో 29.12%కి తగ్గాయి. విలువ పరంగా, స్థూల మొండి బకాయిలు రూ.57,807 కోట్ల నుంచి రూ.51,658 కోట్లకు తగ్గాయని తెలిపింది. నికర మొండి బకాయిలు 18.76% నుంచి 8.02%కి చేరినట్లు పేర్కొంది.

**పెరిగిన కేటాయింపులు.....**

గత క్యూ1లో రూ.4,603 కోట్లుగా ఉన్న మొండి బకాయిలకు కేటాయింపులు ఈ క్యూ1లో రూ.7,009 కోట్లకు పెరిగాయని ఐడీబీఐ బ్యాంక్ తెలిపింది. మొండి బకాయిలు, ఇతరాలకు కూడా కలుపుకొని మొత్తం కేటాయింపులు రూ.5,236 కోట్ల నుంచి రూ.6,332 కోట్లకు చేరాయని పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ఈ బ్యాంక్‌లో 51% వాటాను ఎల్ఐసీ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.

ఇక ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో ఐడీబీఐ బ్యాంక్ షేర్ 1.3 శాతం లాభంతో రూ. 27.15 వద్ద ముగిసింది.

## అమ్మకానికి కాఫీ డే 'గ్లోబల్ పార్క్'

- కొనుగోలు చేసిన బ్లాక్‌స్టోన్
- డీల్ విలువ రూ. 3,000 కోట్లు
- అల్ఫాగ్రెప్ సెక్యూరిటీస్‌లో రూ. 28 కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్
- రుణభారం తగ్గేందుకే అమ్మకాలు



**న్యూఢిల్లీ:** వ్యవస్థాపకుడు వీజీ సిద్ధార్థ ఆత్మహత్యకు ఆర్థిక సమస్యలే కారణమన్న వార్తల నేపథ్యంలో కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ (సీడీఈ) తాజాగా రుణాల భారం తగ్గించుకోవడంపై మరింతగా దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా బెంగళూరులోని గ్లోబల్ విలేజ్ టెక్ పార్క్‌ను అమెరికన్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ బ్లాక్‌స్టోన్‌కు విక్రయించాలని నిర్ణయించుకుంది. ఈ డీల్ విలువ దాదాపు రూ. 3,000 కోట్ల దాకా ఉంటుంది. అలాగే, అనుబంధ సంస్థ అల్ఫాగ్రెప్ సెక్యూరిటీస్‌లో కూడా వాటాలను ఇల్యూమినాటి సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించే ప్రతిపాదనకు కూడా సీడీఈ బోర్డు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. 'రుణభారం తగ్గించుకునే మార్గాలపై డైరెక్టర్ల బోర్డు చర్చించింది. ఈ సందర్భంగా అనుబంధ సంస్థ టాంగ్లిన్ డెవలప్‌మెంట్స్‌లో భాగమైన గ్లోబల్ విలేజ్ టెక్ పార్క్‌ను బ్లాక్‌స్టోన్‌కి విక్రయించే ప్రతిపాదనను ఆమోదించింది. ఈ డీల్ విలువ సుమారు రూ. 2,600 కోట్ల నుంచి రూ. 3,000 కోట్ల దాకా ఉంటుంది. మదింపు ప్రక్రియ, నియంత్రణ సంస్థల నుంచి అనుమతులు లభించడం మొదలైనవన్నీ పూర్తయ్యాక వచ్చే 30–45 రోజుల్లో ఈ డీల్ పూర్తి కావచ్చు' అని స్టాక్ ఎక్స్ఛేంజీలకు సీడీఈ తెలియజేసింది. ఈ రెండు ఒప్పందాలతో కాఫీ డే గ్రూప్ రుణభారం గణనీయంగా తగ్గగలదని పేర్కొంది. ఇన్వెస్టర్లు, రుణదాతలు, ఉద్యోగులు, కస్టమర్లు మొదలైన సంబంధిత వాటాదారులందరికీ ఈ డీల్స్ ప్రయోజనకరంగా ఉండగలవని వివరించింది.

ఆతిథ్య, రియల్టీ తదితర రంగాల్లోని అన్‌లిస్టెడ్ వెంచర్స్ కారణంగా వీజీ సిద్ధార్థ నెలకొల్పిన సీడీఈ రుణభారం రెట్టింపై రూ. 5,200 కోట్లకు చేరింది. ఈ పరిణామాల నేపథ్యంలో గత నెల సిద్ధార్థ అదృశ్యం కావడం, ఆ తర్వాత నేత్రావతి నదిలో శవమై తేలడం ఆయన మరణంపై సందేహాలు రేకెత్తించాయి. సిద్ధార్థ అకాల మరణంతో జూలై 31న స్వతంత్ర డైరెక్టర్ ఎస్‌వీ రంగనాథ్ సీడీఈ తాత్కాలిక చైర్మన్‌గా నియమితులయ్యారు. రంగనాథ్‌తో పాటు సీవోవో నితిన్ బాగ్మానె, సీఎఫ్‌వో ఆర్ రామ్‌మోహన్‌లతో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటైంది. కాఫీ డే గ్రూప్ రుణభారాన్ని తగ్గించుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను ఈ కమిటీ పరిశీలిస్తోంది.

## భారత్ ఇంకా వర్ధమాన దేశమేమీ కాదు..

- ఇకపై అక్రమంగా ప్రయోజనాలు తీసుకోనిచ్చేది లేదు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు



**వాషింగ్టన్:** నిత్యం వివాదాస్పద వ్యాఖ్యలతో ఇతర దేశాలపై విరుచుకుపడే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి భారత్, చైనాపై విమర్శలు చేశారు. ప్రపంచ బ్యాంకు ఇచ్చిన 'వర్ధమాన దేశాల' హోదా ముసుగులో భారత్, చైనా అక్రమంగా ప్రయోజనాలు పొందుతున్నాయని వ్యాఖ్యానించారు. ఇకపై ఇలాంటివి సాగనిచ్చేది లేదని స్పష్టం చేశారు. భారత్, చైనాలు ఆసియాలో ప్రస్తుతం ఆర్థిక దిగ్గజాలుగా ఎదిగాయని.. అవి ఇంకా వర్ధమాన దేశాలేమీ కాదని పేర్కొన్నారు. కానీ వర్ధమాన దేశాలనే హోదాను అడ్డం పెట్టుకుని అమెరికా నుంచి ఏళ్ల తరబడి ప్రయోజనాలు పొందుతూనే ఉన్నాయన్నారు. 'డబ్ల్యూటీవో ఇప్పటికీ కొన్ని దేశాలను ఇంకా ఎదుగుతున్న దేశాలుగానే చూస్తోంది. కానీ వాస్తవానికి అవి ఎప్పుడో ఎదిగేశాయి. అన్ని దేశాలూ ఎదుగుతున్నాయి.. ఒక్క అమెరికా తప్ప. ఇకపై మాత్రం అలాంటి దేశాలు అక్రమంగా వర్ధమాన దేశాల హోదాను వాడుకుని అక్రమంగా ప్రయోజనాలు పొందనిచ్చేది లేదు' అని వ్యాఖ్యానించారు.

### ప్రాఫిట్ ప్లస్ | డైలీ

**ఐసీఐసీఐ బ్యాంకు ఎఫ్‌డీల రేట్లు మారాయి...**



ప్రైవేటు రంగంలోని ఐసీఐసీఐ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. 7 రోజుల నుంచి పదేళ్ల కాల వ్యవధి కలిగిన డిపాజిట్ల రేట్లలో మార్పులు చేసింది. 7–14 రోజుల డిపాజిట్లపై 4%, 15–29 రోజుల ఎఫ్‌డీలపై 4.25%, 30–45 రోజుల ఎఫ్‌డీలపై 5.25%, 46–60 రోజుల ఎఫ్‌డీపై 5.75%, 61–90 రోజుల డిపాజిట్‌పై 5.75%, 91–120 రోజుల డిపాజిట్‌పై 5.75%, 185–289 రోజుల డిపాజిట్‌పై 6.25%, 290–ఏడాదిలోపు డిపాజిట్లపై 6.50%, ఏడాది నుంచి 389 రోజుల డిపాజిట్లపై 6.70%, 390 రోజుల నుంచి 18 నెలల్లోపు డిపాజిట్లపై 6.80%, 18నెలలు–2 ఏళ్ల డిపాజిట్లపై 7.10%, 2 ఏళ్లు దాటిన, మూడేళ్ల వరకు డిపాజిట్లపై 7.10%, మూడేళ్ల తర్వాత నుంచి పదేళ్ల వరకు డిపాజిట్లపై 7% వడ్డీ రేటు ఉంటుంది.

**ఏటీఎంలో విఫలమైన లావాదేవీలు లెక్కలోకిరావు**



ప్రతినెలా బ్యాంకులు వినియోగదారులకు అందించే ఉచిత ఏటీఎం కోటాలో విఫలమైన లావాదేవీలను లెక్కించవద్దని ఆర్‌బీఐ బుధవారం బ్యాంకులను కోరింది. సాంకేతిక కారణాల వల్ల లావాదేవీలు విఫలంకావడం, నగదులేక డబ్బు రాకపోవడం వంటి లావాదేవీలను కూడా బ్యాంకులు లెక్కలోకి తీసుకుంటున్నాయనే ఫిర్యాదులతో ఆర్‌బీఐ తాజా నిర్ణయం తీసుకుంది.

## టోకు ధరలు దిగొచ్చాయ్!

- జూలైలో కేవలం 1.08% పెరుగుదల
- 25 నెలల కనిష్టస్థాయి
- ఆహార వస్తువుల ధరలు తగ్గుదల



**న్యూఢిల్లీ:** టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం జూలైలో కేవలం 1.08 శాతంగా నమోదయ్యింది. అంటే 2018 జూలైతో పోల్చితే 2019 జూలైలో సూచీలోని వస్తువుల బాస్కెట్ మొత్తం ధర కేవలం 1.08 శాతమే పెరిగిందన్నమాట. గడచిన 25 నెలల్లో ఇంత తక్కువ స్థాయిలో (2017జూన్‌లో 0.9 శాతం) టోకు ద్రవ్యోల్బణం నమోదుకావడం ఇదే తొలిసారి. ఆహార వస్తువుల ధరలు అదుపులోఉండడం దీనికి ప్రధాన కారణం. గత ఏడాది జూన్‌లో టోకు ద్రవ్యోల్బణం 5.27 శాతం అయితే, ఈ ఏడాది జూన్‌లో ఈ రేటు 2.02 శాతంగా ఉంది.

## ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ రేటింగ్స్ కోత



**ముంబై:** గృహ రుణాల సంస్థ ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ (ఐబీహెచ్) దీర్ఘకాలిక కార్పొరేట్ రేటింగ్‌ను బీఏ1 నుంచి బీఏ2కి తగ్గిస్తున్నట్లు అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ వెల్లడించింది. అలాగే భవిష్యత్ అంచనాలను కూడా 'స్థిర' స్థాయి నుంచి 'నెగటివ్' స్థాయికి తగ్గించినట్లు తెలిపింది. దేశీయంగా ఐబీహెచ్‌తో పాటు ఇతరత్రా ఫైనాన్స్ సంస్థలు.. నిధుల లభ్యత, నిధుల సమీకరణ వ్యయాలపరంగా ఎదుర్కొంటున్న ఒత్తిళ్లను ఈ డౌన్‌గ్రేడ్ సూచిస్తుందని మూడీస్ పేర్కొంది.



తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన అపోలో టైర్స్ చైర్మన్ ఓంకార్ సింగ్ కన్వర్

## ఎన్‌బీఎఫ్‌సీలకు కష్టకాలం..

- జూన్ నెలలో మూడేళ్ల కనిష్టానికి రుణ వృద్ధి
- ఆటో, రియల్టీ తదితర రంగాల్లో డిమాండ్ తగ్గడం కారణం
- కష్టతరంగా నిధుల సమీకరణ
- సదరు సంస్థల ఆర్థిక ఫలితాలపై ప్రతికూల ప్రభావం



**న్యూఢిల్లీ:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు చాలా గడ్డుకాలం ఎదుర్కొంటున్నాయి. ఇటు రుణాలకు డిమాండ్ తగ్గి అటు నిధుల సమీకరణ కష్టతరంగా మారడంతో జూన్ త్రైమాసికంలో ఎన్‌బీఎఫ్‌సీల రుణ మంజూరు వృద్ధి రేటు గణనీయంగా క్షీణించి ఉంటుందన్న అంచనాలు నెలకొన్నాయి. మూడేళ్ల కనిష్ట స్థాయికి పడిపోయి ఉండొచ్చని పరిశ్రమవర్గాలు భావిస్తున్నాయి. ఆటో మొబైల్, రియల్ ఎస్టేట్, నాన్–రిటైల్ రంగాల్లో డిమాండ్ మందగించడం కొన్ని ఎన్‌బీఎఫ్‌సీలపై గణనీయంగానే ప్రతికూల ప్రభావం చూపించిందన్న అంచనాలు ఉన్నాయి.

జూన్ త్రైమాసికంలో మొత్తం మీద పరిశ్రమ రుణ వృద్ధి 15 శాతమే ఉండొచ్చని మోతీలాల్ ఓస్వాల్ అంచనా వేస్తోంది. 2017 మార్చి తర్వాత ఇది కనిష్ట స్థాయి. 'అంతటా మందగమనం కనిపిస్తోంది. నిధులపరమైన కొరతే కాకుండా రుణాలు తీసుకునే విభాగాల్లో కూడా తీవ్ర ఒత్తిడి ఉంది. ముఖ్యంగా ఆటోమొబైల్, రియల్టీ రంగాల్లో మందగమనం ఎన్‌బీఎఫ్‌సీ రుణ వృద్ధిపై ప్రతికూలంగా ఉండొచ్చు' అని మోతీలాల్ ఓస్వాల్ సంస్థలో ఎన్‌బీఎఫ్‌సీ విశ్లేషకుడు అల్పేష్ మెహతా చెప్పారు. గతేడాది సెప్టెంబర్ నుంచి వాహన దిగ్గజాల అమ్మకాలు మందగించాయి. ఈ ఏడాది మేలో మారుతీ సుజుకీ ఉత్పత్తిని సుమారు 18% తగ్గించుకుంది. డిమాండ్ బలహీనంగా ఉండటంతో ఉత్పత్తిలో కోత విధించుకోవడం వరుసగా ఇది 4వ నెల.

**కొన్నే మెరుగ్గా..**

అయితే హెచ్‌డీఎఫ్‌సీ, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్స్ వంటి బలమైన మాతృసంస్థలున్న ఎన్‌బీఎఫ్‌సీల ఆర్థిక ఫలితాలు మెరుగ్గానే ఉండొచ్చని అంచనా. మిగతా ఎన్‌బీఎఫ్‌సీలతో పోలిస్తే వీటికి బ్యాంకులు, మ్యూచువల్ ఫండ్స్ మొదలైన వాటి నుంచి పుష్కలంగా నిధుల లభ్యత ఉండటమే ఇందుకు కారణమని పరిశ్రమవర్గాలు చెబుతున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ, ఎంఏఎస్ ఫైనాన్షియల్, పీఎన్‌బీ హౌసింగ్ సంస్థల ఆదాయాల వృద్ధి మెరుగ్గా ఉండవచ్చని, మరోవైపు ఎల్అండ్‌టీ ఫైనాన్స్, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి సంస్థల ఆదాయాలు ఒక మోస్తరు స్థాయిలో ఉండొచ్చని మోతీలాల్ ఓస్వాల్ పేర్కొంది.

**తొలి త్రైమాసికం అంతంత మాత్రమే..**

సాధారణంగా తొలి త్రైమాసికంలో ఆటోమొబైల్ ఫైనాన్స్ సంస్థల పనితీరు అంతంతమాత్రంగానే ఉంటుంది. ఇక ఎన్నికలు ఆపై మందగమనం తదితర కారణాల వల్ల ఆ సంస్థల రుణాల పోర్ట్‌ఫోలియోల విశేషాలను త్రైమాసిక ఫలితాల్లో ఇన్వెస్టర్లు నిశితంగా పరిశీలించే అవకాశాలు ఉన్నాయి. 'ఆటో, హౌసింగ్ లోన్స్ సంస్థలకు తొలి త్రైమాసికం కాస్త బలహీనంగా ఉంటుంది. ఈ ఏడాది ఎన్నికల ప్రభావం తోడైంది. రిటైల్ రుణాల్లో మందగమనం, డెవలపర్ల సమస్యల్లో ఉండటం వంటి అంశాలు హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలపై ప్రతికూల ప్రభావం చూపొచ్చు' అని కన్సల్టెన్సీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ ఒక నివేదికలో పేర్కొంది.

ఇక, సాధారణంగా గృహ రుణాల మెచ్యూరిటీ గడువు అనేక సంవత్సరాల పాటు, కొన్నిసార్లు కొన్ని దశాబ్దాల పాటు ఉంటుంది. దీంతో ఎన్‌బీఎఫ్‌సీలకు ఆస్తులు, అప్పుల మధ్య సమన్వయం పాటించడం కష్టతరంగా మారుతోంది. ఈ సంస్థలు స్వల్పకాలిక రుణాలు తీసుకొచ్చుకుని.. దీర్ఘకాలిక ప్రాతిపదికన రిటైల్ రుణాలు ఇస్తున్నాయి. అయితే, ఇన్‌ఫ్రా రుణాల దిగ్గజం ఐఎల్అండ్ఎఫ్ఎస్ గతేడాది సెప్టెంబర్‌లో డిఫాల్ట్ అయినప్పట్నుంచి ఎన్‌బీఎఫ్‌సీలకు నిధులు దొరకడమే గగనంగా మారింది. డీహెచ్ఎఫ్ఎల్ విషయమే తీసుకుంటే భారీ ప్రొవిజనింగ్ చేయాల్సి రావడం, రుణ వితరణ తగ్గడంతో మార్చి త్రైమాసికంలో రూ. 2,223 కోట్ల మేర నష్టాలు ప్రకటించింది.

## ఎన్‌బీఎఫ్‌సీలకు మరిన్ని రుణాలతో బ్యాంకులకు సమస్యలు

**ఆర్‌బీఐ ప్రతిపాదనలపై ఫిచ్ హెచ్చరిక**

**బ్యాం**కింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు), రిటైల్ రుణ గ్రహీతలకు బ్యాంకులు మరిన్ని రుణాలు పంపిణీ చేసే దిశగా ఆర్‌బీఐ ఇటీవల తీసుకున్న పలు చర్యలు అంతిమంగా బ్యాంకింగ్ రంగానికి సమస్యలు తెచ్చిపెట్టేలా ఉన్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ హెచ్చరించింది. గతేడాది ఐఎల్అండ్ఎఫ్ఎస్ సంక్షోభం బారిన పడిన తర్వాత నుంచి ఎన్‌బీఎఫ్‌సీ రంగానికి నిధుల లభ్యత తగ్గిపోయిన నేపథ్యంలో... ఈ రంగానికి ఉపశమనం కల్పించే పలు నిర్ణయాలను ఆర్‌బీఐ ఎంపీసీ ఈ నెల మొదటి వారంలో ప్రకటించింది. ఇందులో బ్యాంకుల టైర్1 మూలధనంలో 15 శాతం వరకు ఒక ఎన్‌బీఎఫ్‌సీ సంస్థకు నిధులు సమకూర్చవచ్చన్న పరిమితిని 20 శాతానికి పెంచింది. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ రంగాలకు ఎన్‌బీఎఫ్‌సీ ఇచ్చే రుణాలను ప్రాధాన్యం రంగ రుణాలుగా పరిగణించడం, కన్స్యూమర్ రుణాల రిస్క్ వెయిటేజీని 125 శాతం నుంచి 100 శాతానికి తగ్గించడం జరిగింది. మందగమన సంకేతాల నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థలోకి రుణ వితరణ పెరిగేలా చేసేందుకు ఈ చర్యలు తీసుకున్నట్టు ఫిచ్ అభివర్ణించింది. అయితే, ఇలా అధికంగా రుణాలు మంజూరు చేయడం చివరకు బ్యాంకులకు ముప్పుగా పరిణమిస్తుందని, బ్యాంకులు అధిక క్రెడిట్ రిస్కును అంగీకరించాల్సి వస్తుందని ఫిచ్ తెలిపింది. అంతర్జాతీయంగా ఎన్‌బీఎఫ్‌సీలకు, బ్యాంకులకు మధ్య అనుసంధానతకు చెక్ పెట్టాలన్న ప్రయత్నాలకు, భారత్‌లో తాజా చర్యలు వైరుధ్యంగా ఉన్నట్టు పేర్కొంది. ఇలా చేయడం వల్ల ఎన్‌బీఎఫ్‌సీల సమస్యలు బ్యాంకులకు కూడా పాకుతాయని హెచ్చరించింది.









Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911, RNI Regn No. TELTEL/2008/23792

epaper.sakshi.com




స్వాతంత్ర్యానికి 'సైరా'
సినిమా పేజీలో...




# అన్నను కాపాడిన రాఖీ

**చెల్లెలి చేత రాఖీ కట్టించుకోవడం అంటే ఆమెకు రక్షగా ఉంటానని పునర్ వాగ్దానం ఇవ్వడమే. రాఖీ కట్టించుకున్న అన్నకు చెల్లెలి అనురాగమే బలం. మనోబలం. చెల్లెలిని ఆదరించని అన్న గుండె, రాఖీ కట్టించుకోని అతని చేయి అర్థరహితం. చెల్లెలే అన్నకు రక్షగా నిలవాల్సిన ఒక వాస్తవ కథ ఇది.**

'ఆ రోజు చాలా వాన పడుతోంది. నేను ఏడో క్లాస్ చదువుతున్నాను. మా చెల్లెలు అయిదో క్లాసు. మా స్కూల్ నుంచి వచ్చేదారిలో రెడ్డిగారి ఇల్లు ఉంది. ఆ గేటును ఆనుకునే అవతలి వైపు జామచెట్టు ఉంటుంది. దాని నిండా జామకాయలే. కాని పని వాళ్లు ఎప్పుడూ తిరుగుతూ ఉంటారు. ఆ జామచెట్టు వైపు పిల్లలు చూస్తే నాలుగు తగిలిస్తారు. అందువల్ల దాని వైపు చూడటమే తప్ప ఎప్పుడూ తిని ఎరగం. ఆ ముందు రోజు మా చెల్లెలు ఎప్పుడూ లేనిది అన్నయ్యా... ఒక జామకాయ కోసిపెట్టవా అని అడిగింది. కోయాలంటే ఎలా? చూస్తే కొడతారు. వద్దమ్మా... కుదరదు అని చెప్పి ఇంటికి తెచ్చేశాను. ఆ మరుసటిరోజు భారీ వాన. ఎవ్వరం స్కూళ్లకు వెళ్లలేదు. ఎవరూ వీధుల్లోకి రాలేదు. ఆకాశం మూసుకుపోయింది. పట్టపగలు చీకటి కమ్ముకుంది. ఇంట్లో అందరం పొయ్యి దగ్గర ముణగదీసుకొని కూచుని ఉన్నాం. కాని నాకు మాత్రం చెల్లెలు అడిగిన చిన్న కోరికే గుర్తుకు వస్తోంది. ఏమడిగిందని... మణులా మాణిక్యాలా... ఒక జామకాయేగా... ఈ వానలో రెడ్డిగారి ఇంటి గేటు దగ్గర ఎవరూ ఉండరని అనిపించింది. ఇంట్లో గొడుగు లేదు. వానకు తడిస్తే తుడుచుకోవడానికి సరైన తువ్వాలు కూడా లేనంత పేదరికం. అయినా అంతటి వానలో తలుపు తీసుకొని రివ్వున బయటకు పరిగెత్తాను. వాన తరుముతూ ఉన్నా తడుపుతూ ఉన్నా బాణాల్లా గుచ్చుతున్నా రెడ్డిగారి ఇంటికి చేరుకున్నాను. నేననుకున్నట్టుగానే గేటు దగ్గర ఎవరూ లేరు. చెట్టు నిండా జామకాయలు తడిసి దుమ్ము కడుక్కుని మెరుస్తున్నాయి. చకచకా గేటు మీద నుంచి చెట్టు మీదకు పాకి దొరికినన్ని కోసి దిగుతుండగానే కుక్క మొరిగింది. రెడ్డిగారి కుక్క. అంతే ఒక్క దూకు దూకాను. కాలు పూర్తిగా బెణికింది. అయినా పరుగు ఆపలేదు. ఇల్లు చేరి ఆ జామకాయలు మా చెల్లెలికి ఇచ్చి వాటిని తను తింటూ ఉంటే కాలు నొప్పి అంతా మర్చిపోయాను. మా చెల్లెలంటే అంత ఇష్టం మేడమ్ నాకు' అన్నాడతను లేడీ సైకియాట్రిస్ట్‌తో.

నలభై ఐదేళ్లు ఉంటాయి. మంచి ఉద్యోగం చేస్తున్న వ్యక్తి రూపం, వేషం ఉన్నాయి. కాని మనిషి సంతోషంగా లేడు. ఒక కన్ను లేకపోతే, ఒక చేయి లేకపోతే, ఒక ఊపిరితిత్తి లేకపోతే, ఒక మూత్రపిండం లేకపోతే మనిషికి సహజంగా ఒక దిగులు కమ్ముకునే అవకాశం ఉంది. అలాంటి దిగులుతో ఉన్నాడు. అతనికి అన్నీ ఉన్నాయి. మరి లేనిది ఏమిటి?

'మా చెల్లెలిని చూసి నేను పదేళ్లు అవుతోంది మేడమ్' అన్నాడు మళ్లీ.

అతడు రోజూ గత కొన్నాళ్లుగా రాత్రిళ్లు మంచం మీదకు చేరి దుప్పటి ముఖం మీదుగా కప్పుకొని తెల్లారే దాకా శోకిస్తున్నాడని అతడి భార్య డాక్టర్ దగ్గరకు తీసుకు వచ్చింది. ఎందుకు అలా ఏడుస్తున్నావని అడిగితే ఏమీ చెప్పడు. పగలంతా మామూలుగానే ఉంటాడు. ఉద్యోగానికి వెళతాడు. పిల్లల అవసరాలు చూస్తాడు. కాని రాత్రయితే బెడ్‌రూమ్‌లో దూరి ఎవరికీ కనపడకుండా ఏడుస్తూ ఉంటాడు. భార్య ఉండగా డాక్టర్ అడిగితే కారణం ఏమీ లేదని ఉండేవాడేమో కానీ భార్యను బయట కూచోబెట్టడం వల్ల కొద్ది కొద్దిగా ఓపెన్ అవుతూ ఉన్నాడు.

'పేదవాళ్ల బతుకులో అతి పెద్ద బరువు ఏమిటో తెలుసా డాక్టర్? బంధం. అవును.. అమ్మా నాన్నా అన్న బంధం. చెల్లెలు అన్న బంధం. కుటుంబం అన్న బంధం. మనిషి ఈ బంధాల కోసమే బతుకుతాడు. కాని పేదరికం ఉన్నప్పుడు ఈ బంధం లేనట్టే మరుపు నటిస్తాడు. నేను టెన్త్ క్లాస్‌కు వచ్చేటప్పటికే చాలా చురుకైన స్టూడెంట్‌నని మా చుట్టుపక్కల పల్లెల్లో బంధువుల్లో తెలిసిపోయింది. మా దూరపు బంధువు ఒకాయన ఒకరోజు మా ఇంటికి వచ్చి మా నాన్నతో– 'చూడు ఈశ్వరయ్య. నీ కొడుకు నీ దగ్గర ఉంటే మరుసటి సంవత్సరానికి నీలాగే మట్టిపనికి వెళ్లాలి. లేదంటే ఇక్కడి గవర్నమెంట్ కాలేజీలో ఏదో ఒక దిక్కుమాలిన కోర్సు చదవాలి. ఎందుకు కన్నావో కన్నావు. నేనెలా ఉన్నా పర్లేదు నా కొడుకు చల్లగా ఉంటే చాలనుకునే మనసు తెచ్చుకో. నీ కొడుకును నాకిచ్చెయ్. వాణ్ణి చదివించుకొని ఇంజనీరుని చేసి నా కూతురుకి ఇచ్చి చేసుకుంటా. నా మనిషిని చేసుకుంటా' అన్నాడు. అమ్మా నాన్న అది విని మూడురోజులు ఏడ్చారు. ఏడిస్తే కన్నీళ్లు వస్తాయి కాని డబ్బులు రావు. నన్ను మా బంధువుతో పంపించేశారు' అని తల దించుకున్నాడు.

కన్సల్టేషన్ రూమ్‌లో డాక్టర్‌తో పాటు గదిలో ఉన్న ప్రతి వస్తువు అతడు చెబుతున్న కథకు చెవి ఒగ్గినట్టుగా చాలా నిశ్శబ్దం ఉంది. అతడు కొనసాగించాడు.

'ఆ తర్వాత మా ఇంటిని పట్టించుకోలేదు. మా చెల్లెలిని పట్టించుకోలేదు. ప్రతి రాఖీనాడు మా చెల్లెలు అందమైన దారాలతో రాఖీ అల్లి దానిని కవర్‌లో పెట్టి నాకు పోస్ట్‌లో పంపేది. ఆ రాఖీకి బదులుగా చిన్న చాక్లెట్ పంపే వీలు కూడా నాకు ఉండేది కాదు. పాత లంపటాలు ఎక్కడ నన్ను వెనక్కు లాగుతాయో అని నన్ను తీసుకెళ్లినవాళ్లు ప్రతిదానికీ ఉలిక్కిపడుతూ ఉండేవారు. మా చెల్లెలికి ఊళ్లోనే మరో మట్టిపనివాడికిచ్చి పెళ్లి చేశారు. మా చెల్లెలు కంప్లయింట్ చేయలేదు. నేనొచ్చి నాలుగు అక్షింతలు వేయడమే పెద్ద కానుక అన్నట్టు సంతోషంగా నవ్వింది. దాని జీవితంలో నేను అన్నగా లేను. దాని పిల్లలకు మేనమామగా లేను. చివరకు నా తల్లిదండ్రులకు నేను కొడుకుగా కూడా లేను'... అతడి కళ్లు అంచు తెగకుండా నీళ్లు నిలిపి పెట్టి ఉన్నాయి.

'మా అమ్మా నాన్నలు చివరి రోజుల్లో చూసే మనిషి లేక అవస్థలు పడ్డారు. తీసుకెళ్లి ఉంచుకోవడానికి నా చెల్లెలు శ్రీమంతురాలు కాదు. నిరుపేద. తీసుకెళ్లి పెట్టుకోవాల్సినవాడిని నేను. కాని చేతులు కట్టివేయబడి ఉన్నాను. ఒకరోజు మా చెల్లెలు ఫోన్ చేసింది– 'అన్నయ్యా.. నా కోసం నిన్ను నేను ఏమీ అడగలేదు. అమ్మా నాన్న కోసం అడుగుతున్నాను. వాళ్లను బాధించక తీసుకెళ్లి నాలుగు ముద్దలు పెట్టరా' అంది. దొంగ సంజాయిషీలు చెప్పాను. ఇది జరిగి పదేళ్లు. పదేళ్లుగా మా చెల్లెలు నా ముఖం చూడలేదు. నాతో మాట్లాడలేదు. అన్నగా కాదు నన్నో మనిషిగా కూడా తన మనసులో నుంచి తీసేసింది. పోతే పోయిందిలే అని నేను హాయిగా ఉండొచ్చు. కాని అలా ఉండలేకపోతున్నాను. నా ఒంట్లో రక్తం ఉంది. మా చెల్లెలి ఒంట్లో కూడా రక్తం ఉంది. దానిని ఒక గర్భం నుంచి మేము పంచుకున్నాము. ఆ రక్తం ఏ అర్ధరాత్రో నన్ను లాగుతుంది. ప్రశ్నిస్తుంది. నిలదీస్తుంది. ఎందుకిలా చేశావ్ అని దోషిగా నిలబెడుతుంది. నాకు నిద్ర పట్టదు. ఏం చేయాలో తోచదు. అందుకే ఏడుస్తున్నాను డాక్టర్' అని ఆపిన కన్నీరును మనసు తేలిక పర్చుకోవడానికి చెంపల మీద కారనిచ్చాడు.

లేడీ సైకియాట్రిస్ట్ అంతా వింది.

ఇతనికి ఉన్న జబ్బుకు ఒకే ఒక మందు ఉంది. ఆ మందు పేరు చెల్లెలు. ఆ చెల్లెలు పెట్టాల్సిన క్షమాభిక్ష. అన్నను క్షమించడానికి ప్రతి చెల్లెలు సిద్ధంగా ఉంటుంది. ప్రయత్నించాల్సింది అన్నే.

సాధారణంగా ఆ సైకియాట్రిస్ట్ పేషంట్ చెప్పిన వివరాలను రికార్డ్ చేయదు. చేసినా అతడి సంబంధీకులకు వినిపించదు. కాని ఈ కేసును చేసింది. చేసి అతడి భార్యకు వినిపించింది.

'చూడమ్మా... దగ్గరలో రాఖీ పండగ ఉంది. ఏం చేయాలో నీ ఇష్టం' అంది.

'నీ భర్తకు చాలా క్షమాపణ అవసరం. నీకు కూడా అవసరం. బంధాలు కూలిపోయాయని కూల్చగలమని మనం అనుకోవచ్చు. కాని రక్తం ఎరుపుగా ఉన్నంత కాలం ఆ బంధం నిలిచే ఉంటుందని గ్రహిస్తే మేలు' అంది.

ఆమె అంగీకారంగా తల ఊపింది.

బహుశా ఈ రాఖీ పండుగ ఒక అన్నాచెల్లెళ్ల సంతోషకరమైన ఆలింగనంగా కళకళలాడే అవకాశం ఉంది.

– కథనం: సాక్షి ఫ్యామిలీ



**ఇతనికి ఉన్న జబ్బుకు ఒకే ఒక మందు ఉంది. ఆ మందు పేరు చెల్లెలు... ఆ చెల్లెలు పెట్టాల్సిన క్షమాభిక్ష. అన్నను క్షమించడానికి ప్రతి చెల్లెలు సిద్ధంగా ఉంటుంది. ప్రయత్నించాల్సింది అన్నే. దగ్గరలో రాఖీ పండగ ఉంది. ఏం చేయాలో నీ ఇష్టం. బంధాలు కూలిపోయాయని కూల్చగలమని మనం అనుకోవచ్చు. కాని రక్తం ఎరుపుగా ఉన్నంత కాలం ఆ బంధం నిలిచే ఉంటుందని గ్రహిస్తే మేలు.**

స్వేచ్ఛాబంధన్

# ఇట్లు భారతమాత

**భలే మంచి రోజు ఇది. బానిస శృంఖలాలు తెంచుకుని భరతమాత స్వేచ్ఛావాయువులు పీల్చిన రోజు. అంతేనా! రాఖీ పండుగ కూడా కలిసి వచ్చిన రోజు. ఈ రెండు వేడుకలను కలుపుకుంటూ భరతమాత చేసిన ఈ స్వగత రచనను ఆస్వాదించండి.**

ఎంతోమంది దేశభక్తులు తమ చేతులకు రాఖీలు కట్టించుకున్న రోజు ఇది. రుక్సానా తన చేతికి కట్టిన రాఖీ కోసం పురుషోత్తముడు గ్రీకువీరుడు అలెగ్జాండరును చంపకుండా విడిచిపెట్టాడు. ఎంత అద్భుతమైన పండుగ. కేవలం రాఖీ కారణంగానే అలెగ్జాండరును విడిచిపెట్టాడా. కాదు.. అదొక్కటే కారణం కాదు.. రాఖీలో దాగి ఉన్న విడదీయరాని ప్రేమ కారణంగానే పురుషోత్తముడు అంత ఉత్తమంగా ప్రవర్తించాడు. అందుకే ఈ రోజు నాకు రెండు పండుగల సంబరాలు జరుగుతున్నాయి. నా బిడ్డలందరూ నన్ను 'భరతమాత' అంటూ ఆప్యాయంగా పెనవేసుకుపోతున్నారు. నేను మాత్రం నా పుత్రసంతానం చేతులకున్న రాఖీలు చూస్తూ మురిసిపోతున్నాను. నా ఆడపిల్లలకు ఎంతో భరోసా ఇస్తున్న శుభ పండుగ ఇది. ఆడపిల్లలు అస్వతంత్రులేమీ కాదు, చేతకానివారూ కాదు. ఆప్యాయతను కోరే సున్నిత మనస్కులు. అందుకే సోదరుల ప్రేమను స్వార్థంగా వారందరినీ తలచుకుని మన మానసవీధిని నిలుపుకుని' అంటూ వీరుల త్యాగాలను స్మరించుకుంటున్నారు నా వారంతా.

నా మీద ఎంత ప్రేమ. కలం పట్టిన ప్రతి కవి సిరాలో నుంచి స్వేచ్ఛాసుమాల వర్ణాలు జాలువారుతూనే ఉన్నాయి. ఇదే సమయంలో నాకు స్వతంత్రం వచ్చిందనే విషయం పిల్లలకు గుర్తు చేయాలన్న లక్ష్యంతో పాఠశాలల్లో జెండాలు ఎగురవేస్తూ, బిళ్లలు పంచుతుంటే, పిల్లలంతా ముద్దు ముద్దు మాటలతో నన్ను కీర్తిస్తూ పాడుతుంటే, నా గురించి నా ఒళ్లే గగుర్పొడిచేలా ఉపన్యాసాలు చెబుతుంటే, నా మాతృహృదయం ద్రవించిపోదా. నాకు ఉత్తరాన ఉన్న హిమాలయాలు అవే కదా. ఈ చిన్నారుల మాటలకు అవి ద్రవించకుండా ఉంటాయా. ఈ పండుగతో పాటు నా పిల్లలంతా మరో పండుగ సంబరంగా జరుపుకుంటుటే, నా ఆనందం ద్విగుణీకృతమవుతోంది. నా నొసట అశోకుని ధర్మచక్రాన్ని కుంకుమగా దిద్దుతూ, మరోపక్క సోదరుల నుదుటన నిలువుగా కస్తూరీ తిలకం అద్దుతుంటే... అబ్బో... మళ్లీ ఎన్నాళ్లకు ఇంతటి సుందర దృశ్యాన్ని కళ్లారా చూసే అదృష్టం కలుగుతుందో అనిపిస్తోంది.



ఆశిస్తారు. నిస్వార్థంగా వారికి సేవలు అందిస్తారు. మన ఇంటి ఆడపడుచులను కంటికి రెప్పలా చూసుకోవాలని ఒక తల్లిగా నేను నిరంతరం ఆకాంక్షిస్తుంటాను.

ఒక పక్కన మువ్వన్నెల జెండాలతో నగరాలు, గ్రామాలు, పల్లెలు కళకళలాడుతుంటే, మరోపక్క నా పిల్లలు చేసుకుంటున్న అన్నచెల్లెళ్ల పండుగతో నాకు కన్నులపండువుగా ఉంది. నా అంతరంగం పరవళ్లు తొక్కుతోంది. రంగు రంగుల మిఠాయి బిళ్లలతో బడిపిల్లలు నోళ్లు తీపి చేసుకుంటుంటే ఎర్రగా మారిన వారి నోళ్లు చూసి నా హృదయం పసిపిల్లలా గెంతుతుంటే, పరవశించిపోతాను. 'హిమగిరీంద్రము నుండి అమృత వాహిని దాకా అఖిల భారత జనుల అలరించు తల్లీ' అంటూ దేశభక్తి గీతాలు ఆలపిస్తుంటే, నా మేను పులకరించిపోతోంది. 'కల గంటినే నేను కలగంటినే, కలలోన తల్లిని కనుగొంటినే, ఎంత బాగున్నదో నా కన్నతల్లి ఎన్నాళ్లకెన్నాళ్లకగుపించె మళ్లీ' అని కొన్ని సుస్వరాల ఆలాపన వింటుంటే, నా మనసు కోకిల గానం చేస్తోంది.

ఇంతలోనే 'అన్నయ్య హృదయం దేవాలయం, చెల్లెలె ఆ గుడి మణిదీపం' అంటూ చెల్లెమ్మలు అన్నయ్యను పొగడ్తలతో ముంచెత్తుతుంటే, నా బిడ్డలంతా అనురాగ బంధాన్ని పటిష్టం చేసుకుంటున్నందుకు నా మాతృ హృదయం పరవశించపోతోంది. 'ఎందరో వీరుల త్యాగఫలమే మన నేటి స్వేచ్ఛకే మూల బలం,

**ఒక పక్కన మువ్వన్నెల జెండాలతో నగరాలు, గ్రామాలు, పల్లెలు కళకళలాడుతుంటే.. మరోపక్క నా పిల్లలు చేసుకుంటున్న అన్నాచెల్లెళ్ల పండుగతో నాకు కన్నుల పండువుగా ఉంది. నా అంతరంగం పరవళ్లు తొక్కుతోంది.**

శ్రీకృష్ణుడు ద్రౌపదిని కాపాడి అన్నాచెల్లెళ్ల అనుబంధంలోని మాధుర్యాన్ని ఆస్వాదించాడు. సుభద్ర కోరుకున్న అర్జునుడికి ఇచ్చి వివాహం జరిపించి, పితృవాత్సల్యాన్ని అనుభూతి చెందాడు. ఒక తల్లిగా నేను ఇంతకంటె ఏం కోరుకుంటాను. ఇంతటి ఆనందానుభూతులన్నీ ఈ రోజు నా మనసు పొరల్లోంచి బయటకు వస్తున్నాయి.

ఈ రోజు నాకు మాత్రమే కాదు నా సంతానానికి కూడా జేజేలు పలుకుదాం.

నా వారందరికీ రక్షాబంధన శుభాశీస్సులు పలుకుతున్నాను.

సృజనాత్మక రచన: వైజయంతి పురాణపండ

పర్వదినం

# సోదరులకు రక్షాపూర్ణిమ



శ్రావణ పూర్ణిమ, వరలక్ష్మీ వ్రతం అంటే తెలియని వారు ఉండవచ్చునేమో కానీ, రాఖీపండగ అంటే తెలియని వారుండరు. చిన్న నుంచి పెద్ద వరకు పురుషులందరి చేతులూ రకరకాల రాఖీలతో తళతళ మెరిసిపోతుంటాయి.

శ్రావణ మాసంలో వచ్చే పూర్ణిమనాడు సోదరి చేత రక్ష కట్టించుకుంటే దేవతలందరి రక్షణ కలుగుతుందని ప్రాచీన కాలం నుంచి ఉన్న విశ్వాసం. భారతీయ సంప్రదాయం ప్రకారం ఇంటి ఆడపడచు శక్తి స్వరూపిణి. సాక్షాత్తూ శ్రీమహాలక్ష్మికి ప్రతిరూపం. అందుకే ఆమెను తల్లిదండ్రులు మంగళ, శుక్రవారాలలో పుట్టింటి నుంచి పంపరు. వివాహ సమయంలో అప్పగింతల కార్యక్రమం కూడా శుక్రవారం గడిచే దాకా ఆగి ఆ తర్వాతనే పూర్తి చేస్తారు. సోదరి చేత రక్షాబంధనం కట్టించుకుంటే అరిష్టాలన్నీ తొలగి దేవతలందరి అనుగ్రహం కలిగి, సర్వజగద్రక్ష ఏర్పడుతుందనే దృష్టితో ప్రాచీనులు ఈ సంప్రదాయాన్ని ఏర్పరిచారు.

### ఈవేళ ఇలా చేయాలి

శ్రావణపూర్ణిమనాడు సూర్యోదయకాలంలోనే స్నానం చేసి, మనం ఎవరి రక్షణ అయితే కోరుకుంటున్నామో– అంటే నేటి నుండి ఒక సంవత్సరం పాటు మనఃపూర్వకంగా ఎవరికి అండగా ఉండదలిచామో ఆ వ్యక్తి ముంజేతికి మనం కట్టబోయే రక్షిక (రాఖీ)ని దైవం ముందుంచి పూజ చేయాలి. వరుడు కట్టబోయే మంగళ సూత్రానికి ఎలా మాంగల్యబల పూజ చేస్తారో, ఆ పూజాశక్తి దానిలో ప్రవేశించి ఆ సూత్రాన్ని కట్టించుకున్న ఆమెకీ, కట్టిన వ్యక్తికీ ఆపదల్లేకుండా చేస్తుందో అంతటి శక్తి గల ఈ రక్షికకీ పూజ చెయ్యాలి. అంటే పూజాశక్తిని రాఖీలోనికి ప్రవేశింప చెయ్యాలన్నమాట. అలా పూజాశక్తితో కూడుకున్న ఈ రక్షికని సోదరుడు లేదా సోదర సమానంగా భావించిన వ్యక్తి ముంజేతికి కడుతూ– నేను ఫలాని వారికి రక్షణ కోసం కడుతున్నాను అని మనసు నుండా భావన చేసుకుని ఆ రక్షిక మీద అక్షతలని వేయాలి. ఆ తర్వాత తీపి తినిపించాలి.

*యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః*
*తేన త్వామపి బధ్నామి రక్షే! మా చల మాచల!*

రాక్షసులకి రాజూ, మహాబలవంతుడూ అయిన బలి చక్రవర్తి ఏ రక్షాబంధన శక్తి కారణంగా శ్రీహరికి వశమైపోయాడో, దేవతలంతా తమ తమ తపశ్శక్తిని శ్రీహరికి బాసటగా ఉంచుతూ రక్షికని కట్టారో, ఆ రక్షికా శక్తి నాలో ప్రవేశించిన నేను కూడ ఈ సోదరుడు లేదా మిత్రునికి ఈ రక్షికని ముడి వేస్తున్నాను. ఓ రక్షికా! రక్షణశక్తి నీనుండి తొలగకుండును గాక! అని పై శ్లోకానికి అర్థం. రక్షాబంధనం కట్టించుకున్న సోదరుడు ఆ సంవత్సరకాలం పాటూ ఆమెకి అన్నింటా అండగా నిలవాలి.



ఇది నేటి ఆచారం కాదనీ, ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయమేననీ పౌరాణిక, చారిత్రక గాథల ద్వారా తెలుస్తోంది. ఒకప్పుడు తెల్ల ఆవాలతోనూ, అక్షతలతోనూ పూజించిన సూత్రాన్ని పురోహితుడు ఆ దేశపు రాజు ముంజేతికి ముడి వేసేవాడు. క్రమేపీ ఇది కేవలం సోదరీ సోదరులకు మాత్రమే పరిమితమైన బంధంగా ముడిపడింది.

తన సోదరుని జీవితం ఎల్లప్పుడూ తియ్యగా ఉండాలని, తలపెట్టే ప్రతికార్యం విజయవంతం కావాలని, అతనికి సకల సంపదలు చేకూరాలని కోరుతూ తోబుట్టువులు సోదరుని చేతికి రక్షాబంధనం కట్టే ఈ పండుగ నుంచి గ్రహించవలసిన పరమార్థం ఏమంటే– ప్రతిఫలాన్ని ఆశించకుండా నిష్కల్మషమైన ప్రేమతో, స్వచ్ఛమైన మనస్సుతో జరుపుకునే ఈ పండుగ సమాజంలో అందరూ ఒకరికొకరు తోబుట్టువుల వంటి వారేనని, స్వంత సంబంధం లేకపోయినా, సామాజికంగా స్త్రీ పురుషుల మధ్య ప్రేమ, ఆత్మీయత, మమతానురాగాలు పరిఢవిల్లాలని, తోబుట్టువులు లేరని చింతించకుండా సోదర ప్రేమ కలిగిన వారికి రక్షణగా నిలిచినప్పుడే ఈ పండుగకు సార్థకత.

– డి.వి.ఆర్.




రాఖీ పండుగ రోజు సోదరుల చేతికి రాఖీ కట్టి కష్టసుఖాలలోసోదరుడు తోడు నీడై ఉండాలని కోరుకోవడం సహజం. అయితే అన్నతమ్ముల లేదా అక్కచెల్లెళ్లు లేనివారు ఏం చేయాలి? సోదరులుగా భావించే వారి చేతికి రక్షాబంధనం కట్టాలి. కానీ, అటువంటి అవకాశం కూడా లేనివారు ఏం చేయవచ్చంటే... ఒక పచ్చని చెట్టుకు లేదా ఒక మూగజీవికి రక్షాబంధనం కట్టచ్చు. ఆ చెట్టు లేదా ఆ మూగజీవి సంరక్షణ బాధ్యత తీసుకోవచ్చు. చెట్టుకు కడితే వృక్షబంధనమనీ, జీవ రక్షణమనీ పిలుచుకోవచ్చు. పేరు ఏదైతేనేం... రక్షన వహించడమే కదా అసలు ఉద్దేశ్యం. వృక్షాలైతే స్వచ్ఛమైన గాలితో పాటు పండ్లు ఫలాలు ఇస్తాయి. జంతువులైతే మానసిక ఆహ్లాదాన్నిస్తాయి.




● మేకింగ్ ఆఫ్ 'సైరా'



● చిరంజీవి

## ఎవరి పాత్రేంటి?

చిరంజీవి - ఉయ్యాలవాడ నరసింహారెడ్డి
నయనతార - సిద్ధమ్మ
అమితాబ్ బచ్చన్ - గోసాయి వెంకన్న
జగపతి బాబు - వీరారెడ్డి
'కిచ్చ' సుదీప్ - అవుకు రాజు
విజయ్ సేతుపతి - రాజా పాండీ
తమన్నా - లక్ష్మి
అనుష్క - ఝాన్సీ లక్ష్మీభాయ్



● అమితాబ్



● విజయ్ సేతుపతి

## సైరా బృందం

రచన : పరుచూరి బ్రదర్స్
దర్శకుడు : సురేందర్ రెడ్డి
నిర్మాత : రామ్‌చరణ్
ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవన్
కెమెరా మేన్ : రత్నవేలు
యాక్షన్ కొరియోగ్రాఫర్స్ : గ్రెగ్ పోవెల్, రామ్ లక్ష్మణ్, లీ వైట్కర్
కాస్ట్యూమ్ డిజైనర్ : అంజూ మోడీ, సుష్మితా కొణిదెల, ఉత్తరా మీనన్
వీఎఫ్‌ఎక్స్ సూపర్‌వైజర్ : కమల్ కణ్ణన్
సంగీతం : అమిత్ త్రివేది

# స్వాతంత్య్రానికి సైరా

**నేడు స్వాతంత్య్ర దినోత్సవం. మనం ఆనందిస్తున్న ఈ ఫ్రీడమ్‌ను మనకు అందించడం కోసం ఎందరో పోరాడారు. స్వాతంత్య్రం కోసం పోరాడిన వాళ్లలో తొలి తరం యోధుల్లో తెలుగు వీరుడు 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' ఒకరు. ఇప్పుడు ఆయన జీవితం ఆధారంగా 'సైరా: నరసింహారెడ్డి' చిత్రం తెరకెక్కుతుంది. చిరంజీవి లీడ్ రోల్‌లో ఈ చిత్రానికి సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించారు. సుమారు 250 కోట్ల బడ్జెట్‌తో కొణిదెల ప్రొడక్షన్స్ పతాకంపై రామ్ చరణ్ నిర్మించారు. దాదాపు 225 రోజుల పాటు చిత్రీకరణ జరిపారు. ఈ పీరియాడికల్ చిత్రాన్ని తెర మీదకు తీసుకు రావడానికి చిత్రబృందం పడిన శ్రమ, మేకింగ్ ఆఫ్ 'సైరా' గురించి కొన్ని విశేషాలు మీకోసం.**

రాజ్య వ్యవస్థలను, రాజులను ఆంగ్లేయులు తమ ఆధీనంలోకి తీసుకొని తమ అదుపులో ఉన్న ప్రాంతాలకు 'పాలెగాళ్ల'ను ఏర్పాటు చేసేవాళ్లు. అలాంటి ఓ పాలెగాడు నరసింహారెడ్డి. ఆంగ్లేయులపై ఎలా ఎదురుతిరిగాడు? ఈ ఉద్యమంలో ఎవరెవరిని తనతో కలుపుకుంటూ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాడు అనేది చిత్రకథ అని సమాచారం. ఈ చిత్రంలో అనుష్క ఝాన్సీ రాణిగా కనిపిస్తారు. సినిమా అనుష్క వాయిస్ ఓవర్‌తోనే మొదలవుతుందని తెలిసింది. చిరంజీవి గురువు పాత్రలో అమితాబ్ నటించారు. రాజ నర్తకి పాత్రలో తమన్నా, నరసింహారెడ్డి భార్య సిద్ధమ్మగా నయనతార నటించారు. నరసింహారెడ్డికి మద్దతుగా తమిళనాడు నుంచి వచ్చే దళ నాయకుడిగా విజయ్ సేతుపతి కనిపిస్తారు.

## రాజస్తాన్ స్పెషల్ కత్తి

యాక్షన్ సన్నివేశాలు ఎక్కువగా ఉన్న సినిమా కావడంతో ఈ సినిమా కోసం ప్రత్యేకంగా 150కు పైగా వివిధ రకాలైన కత్తులను తయారు చేయించారట. ప్రధానంగా చిరంజీవి రెండు కత్తులు వాడారని సమాచారం. ఒక కత్తిని ప్రత్యేకంగా రాజస్థాన్ నుంచి తెప్పించారట. ఇక్కడ డిజైన్ చేసి, రాజస్తాన్ పంపించి, ఆ కత్తిని తయారు చేయించారు. మరో కత్తిని హైదరాబాద్‌లోనే తయారు చేయించారు. ఇంకా మిగతా కత్తులను ఇక్కడ డిజైన్ చేసి, చెన్నైలో తయారు చేయించారు.



## రెండు భారీ యుద్ధాలు!

'సైరా' సినిమాలో రెండు భారీ యుద్ధాలు ఉంటాయని తెలిసింది. ఈ యుద్ధ సన్నివేశాల్లో ఒకటి జార్జియా దేశంలో, మరొకటి హైదరాబాద్‌లోని కోకాపేట్ సెట్లో షూట్ చేశారు. జార్జియాలో నెల రోజుల పాటు ఈ యుద్ధ సన్నివేశాలను చిత్రీకరించగా, కోకాపేట్‌లో దాదాపు 35 రోజులుపైగా నైట్ షూట్ చేశారట. సినిమాలో వచ్చే ఈ మేజర్ వార్ సీన్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలుస్తాయని తెలిసింది. ఇంకా ఇవి కాకుండా పోరాట దృశ్యాలు మరిన్ని ఉంటాయి. వాటిలో నీటి లోపల తీసిన అండర్ వాటర్ ఎపిసోడ్ ఓ హైలైట్ అని తెలిసింది. ఈ ఎపిసోడ్‌ను ముంబైలో వారం రోజులు షూట్ చేశారు.

## పదిహేను సెట్లు

'సైరా' చారిత్రాత్మక చిత్రం. స్క్రీన్ మీద ఆ కాలాన్ని ప్రతిబింబించాలంటే సెట్లు కచ్చితంగా నిర్మించాల్సిందే. 'సైరా' చిత్రాన్ని ఎక్కువ శాతం సెట్లోనే షూట్ చేశారు. దాని కోసం అల్యూమినియం ఫ్యాక్టరీలో రెండు సెట్లు, ఆర్ఎఫ్‌సీలో రెండు సెట్లు, కోకాపేటలో మూడు సెట్లు (టెంపుల్ సెట్, ప్యాలెస్ సెట్‌తో పాటు మరోటి), ఇంకా హైదరాబాద్‌లోనే రెండు సెట్లు, పాండిచెరీలో ఒకటి, మైసూర్, తమిళనాడులో హోగెనకల్‌లో ఒకటి, కేరళలో ఒకటి, రెండు సెట్లను రూపొందించారు. ఇలా 15కు పైగా భారీ సెట్లను ఈ సినిమా కోసం రూపొందించారు ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ ఆధ్వర్యంలో అద్భుతమైన సెట్లు తయారు చేశారు.



● నయనతార



● తమన్నా

## కాస్ట్యూమ్స్

ఇందులో చిరంజీవి సుమారు 50 కాస్ట్యూమ్స్‌లో కనిపిస్తారని సమాచారం. చిరంజీవి కాస్ట్యూమ్స్‌ను ఆయన కుమార్తె సుష్మితా కొణిదెల డిజైన్ చేశారు. తమన్నా నర్తకి పాత్రలో కనిపించనున్నారు. ఆమె కూడా ఓ 25 కాస్ట్యూమ్స్‌లో కనిపిస్తారట. నయనతారకి 20 డ్రస్ చేంజ్‌లు ఉంటాయని తెలిసింది. సినిమాలో ఎక్కువ కాస్ట్యూమ్స్ ఈ మూడు పాత్రలకే ఉంటాయి. అంజూ మోడీ, ఉత్తరా మీనన్‌లు కూడా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశారు.



## గెరిల్లా ఫైట్

నరసింహారెడ్డి ఆంగ్లేయులతో తలపడిన విధానాల్లో గెరిల్లా ఒక పద్ధతి. శత్రువుల్లో కలిసిపోయి అనూహ్యంగా దాడి చేయడం ఈ యుద్ధ విద్య విశేషం. సినిమాలో ఓ పాటలో ఈ గెరిల్లా పోరాటాన్ని చూపించనున్నారట చిత్ర బృందం. పాట బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఆ ఫైట్‌లో చిత్రకథానాయకుడు చిరంజీవితో పాటు దాదాపు 500మంది పాల్గొన్నారు.



**"సైరా'లో నా పాత్ర రెండు నిమిషాలు కూడా ఉండదు. కానీ మేకింగ్ వీడియోలో నా విజువల్స్ కూడా వేశారు చరణ్ (రామ్ చరణ్) అన్న. అది చాలా స్వీట్ అనిపించింది. అన్న స్టైలే అది. ఇలాంటి చిన్న చిన్న విషయాలతో మా అందర్నీ హ్యాపీగా ఉంచుతాడు. ఇది రక్షాబంధన్‌కి అడ్వాన్స్‌గా ఇచ్చిన గిఫ్ట్ అనుకుంటున్నాను" అని తన ఆనందాన్ని షేర్ చేసుకున్నారు నిహారిక. ఇందులో నిహారిక కాసేపు కనిపిస్తారు.**

## లవ్ డాక్టర్ — నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ సార్! ప్రేమకు చిరునామా మనసు. మనసుకు ప్రతిబింబం ప్రేమ. సార్.. ప్రేమ కోసం నేనైతే చావడానికి సిద్ధం. కానీ తను అలా కాదు. తనకి తన ఫ్యామిలీనే ముఖ్యమంటోంది. ఇప్పుడు నేను ఏం చెయ్యను? ప్లీజ్ హెల్ప్ మీ సార్!

– కిరణ్ వర్మ

ప్రేమకు చిరునామా కిరణ్ వర్మ!
వర్మ మనసుకు ప్రతిబింబం పిరికితనం!! ప్రేమకు జీవం జీవితం!
జీవితానికి ప్రతిబింబం ధైర్యం!!
గెలుపుకు చిరునామా ఓటమి!
ఓటమికి ప్రతిబింబం నిరాశ!!
రేపటికి చిరునామా ఆశ!
ఆశకు ప్రతిబింబం సంకల్పం!!
ప్రియురాలికి చిరునామా మనసు!
ప్రియురాలి మనసుకి ప్రతిబింబం???

*'వంకాయ పులుసు.. కదా సార్? ఓపెనింగ్ అంత బాగా చేసి.. క్లోజింగ్ ఇంత కామెడీ చేస్తారేంటి సార్? ఇలాంటి కామెడీ రాస్తే కిరణ్ వర్మ వెక్కివెక్కి ఏడుస్తాడేమో సార్!?'*

నీలూ! ఈ ప్రపంచంలో ఏదీ శాశ్వతం కాదు.. మనుషులు మారుతుంటారు. మనసులు మారుతుంటాయి..

చిరునామాలు మారుతుంటాయి.. ప్రతిబింబాలు మారుతుంటాయి..

*'కిరణ్..! లవర్ చిరునామా అంటే అడ్రస్ మార్చినప్పుడు మనమెక్కడ లవ్ లెటర్ పోస్ట్ చేసి ఏం లాభం చెప్పు? నువ్వు అధైర్యపడకు. ఇంకో అడ్రస్ దొరుకుతుంది. నువ్వు మళ్లీ కవిత్వం రాస్తావు'* అని నవ్వింది నీలాంబరి.

lovedoctorram@sakshi.com

## కాసుకో సుడోకు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 3 | | 7 | | | | 6 |
| 2 | 5 | | | 3 | 6 | | | 1 |
| | 9 | 4 | 5 | | 8 | | | 2 |
| 8 | | 1 | | 2 | | 9 | | |
| | | 2 | 1 | | 7 | 8 | | |
| | | 5 | | 6 | | 1 | | 7 |
| 7 | | | 3 | | 1 | 6 | 5 | |
| 5 | | | 6 | 8 | | | 3 | 4 |
| 3 | | | | 9 | | 2 | | |

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 2 | 9 | 6 | 7 | 8 | 4 | 5 |
| 4 | 9 | 6 | 8 | 2 | 5 | 3 | 7 | 1 |
| 8 | 5 | 7 | 3 | 4 | 1 | 2 | 6 | 9 |
| 9 | 1 | 3 | 6 | 7 | 2 | 4 | 5 | 8 |
| 7 | 8 | 5 | 4 | 3 | 9 | 6 | 1 | 2 |
| 6 | 2 | 4 | 5 | 1 | 8 | 9 | 3 | 7 |
| 3 | 7 | 1 | 2 | 9 | 6 | 5 | 8 | 4 |
| 2 | 6 | 8 | 7 | 5 | 4 | 1 | 9 | 3 |
| 5 | 4 | 9 | 1 | 8 | 3 | 7 | 2 | 6 |












# హ్యాపీ హెల్త్‌పెండెన్స్ డే!

73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాధుల నుంచి స్వేచ్ఛ కోసం 73 ఆరోగ్య సూత్రాలు

**డెబ్బయిమూడేళ్లు వచ్చాయి స్వాతంత్ర్యం వచ్చి. నూరేళ్లు బతకాలందరూ అనారోగ్యాల నుంచి స్వేచ్ఛతో. నువ్వు స్వస్థతతో ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుంది. హ్యాపీ హెల్త్‌పెండెన్స్ డే!**

ప్రతి ఒక్కరూ తమ అనారోగ్యాల నుంచి స్వేచ్ఛ పొందడం కోసం...

ఆరోగ్యంగా ఉంటే స్వతంత్రంగా జీవించడం కోసం...

ఈ డెబ్బయి మూడో స్వాతంత్ర దినోత్సవాన 73 ఆరోగ్య సూత్రాలివిగో మీ కోసం.

### ఆహారపరమైనవి...



**1** ఎప్పుడూ వేళకు భోజనం చేయండి. తినే సమయంలో కాస్తంత మితంగానే తినడం మంచిది.

**2** తక్కువ మోతాదుల్లో కొంత కొంతగా ఎక్కువ సార్లు తినండి. దీనివల్ల మీ శరీర జీవరసాయన క్రియలు (బాడీ మెటబాలిజం) సమర్థంగా జరుగుతాయి.

**3** తినేప్పుడు హడావుడిగా తినకండి. నింపాదిగా, నిదానంగా తినండి.

**4** రాత్రి భోజనం చాలా మితంగా ఉండాలి.

**5** మీ బాడీ మాస్ ఇండెక్స్ లెక్కగట్టుకొని, మీ బరువును ఎప్పుడూ మీ ఎత్తుకు తగినట్లుగా ఉండేలా జాగ్రత్త తీసుకోండి. (బీఎమ్ఐ తెలుసుకోవడం కోసం ఒక వ్యక్తి బరువును కిలోగ్రాములలో తీసుకోవాలి. ఆ విలువను అతడి ఎత్తు స్క్వేర్‌తో భాగించాలి. స్క్వేర్ అంటే అదే సంఖ్యను మళ్లీ అదే సంఖ్యతో గుణించడమన్న మాట. ఎత్తు విలువను మీటర్లలో తీసుకోవాలి. ఉదాహరణకు ఒక వ్యక్తి బరువు 130 కిలోలు. అతడి ఎత్తు 1.8 మీటర్లు అనుకుందాం. అప్పుడు అతడి బీఎమ్ఐ విలువ = 130 / 1.8 ఇంటూ 1.8 = 40.12 కి.గ్రా./మీ2. స్క్వేర్. ఇప్పుడు ఈ విలువను బీఎమ్ఐ పట్టికలోని విలువలతో సరిపోల్చుకుని మీరు ఏ స్థూలకాయ స్థాయిలో ఉన్నారో తెలుసుకోవచ్చు).

**6** మీరు బరువు తగ్గాలంటే మీలో పేరుకుపోయే అదనపు కొవ్వును తగ్గించుకోండి. అంతే తప్ప... తిండి మానేసి కండరాలను (మజిల్ మాస్‌ను) కరిగించుకోవడం కాదు.

**7** బరువు తగ్గడం కోసం డైటింగ్ పేరుతో మీరు ఇష్టపడే ఆహారపదార్థాలను పూర్తిగా నిలిపివేయక్కర్లేదు. తినే విషయంలో కాస్తంత సంయమనం పాటించండి చాలు. అంటే అదేపనిగా రోజూ మీకు ఇష్టమైనవి తీసుకునే బదులుగా పరిమితంగా అప్పుడప్పుడూ తీసుకోండి. ఇది మీకెంతో మేలు చేస్తుంది.

**8** భోజనానికి ముందర ఏదైనా హెల్దీ సూప్ తీసుకోండి. దాంతో మీరు తక్కువ తింటారు.

**9** మీరు మాంసాహారం తినేవారైతే మీ ఆహారంలో చేపలను ఒక భాగంగా చేసుకోండి. వాటిల్లో ఒమెగా ఫ్యాటీ యాసిడ్స్ అనే పోషకాలు ఉన్నాయి. వాటితో గుండెకు మంచి ఆరోగ్యం. పైగా ఇతర మాంసాహారాలతో కొవ్వులు పేరుకోవచ్చు. కానీ చేపలతో ఆ ముప్పు ఉండదు.

**10** రోజూ కూరగాయలు, పళ్లు తీసుకుంటే వాటిల్లోని పోషకాల వల్ల గుండెకు సంబంధించిన జబ్బులు, క్యాన్సర్ రిస్క్ దూరం. రోగనిరోధక శక్తి పెంపొంది సాధారణ ఆరోగ్యం కూడా బాగుంటుంది.

**11** మీరు తినే పండ్లు, ఆకుకూరలు తాజాగా ఉండేలా చూసుకోండి. ఫ్రిజ్జులో పెట్టినవాటిల్లో 50% – 60% పోషకాలు నశిస్తాయి.

**12** సమతుల ఆహారం తీసుకోండి. ఆకలిగా ఉన్నప్పుడే భోజనం చేయండి. బాగా ఆకలిగా ఉన్నప్పుడు పని ఉందంటూ భోజనాన్ని వాయిదా వేయకండి. శ్నాక్స్ అంటూ తరచూ ఏదో ఒకటి పంటికింద నములుతూ ఉండకండి.

**13** మీ వైద్య పరీక్షల్లో కొద్దిగా కొలెస్ట్రాల్ ఉందని వచ్చిందా? అది నార్మల్‌కు దగ్గరగా కాస్తంత అటు ఇటుగా ఉన్నా ఆందోళన వద్దు. నిజానికి కొలెస్ట్రాల్ కాస్త ఎక్కువగా ఉండటం కంటే పొగ తాగడం, ఎక్కువ బరువుండటమే ఇంకా హానికరం అని గుర్తించండి.

**14** కొలెస్ట్రాల్ పాళ్లు కాస్తంత అటుఇటుగా ఉన్నప్పుడు మీలో ఉన్న ఆ కొలెస్ట్రాల్‌ను వెల్లుల్లి, చేపలు, క్రమం తప్పకుండా చేసే వ్యాయామం... ఇవి స్వాభావికంగానే సమర్థంగా తగ్గిస్తాయని గుర్తు పెట్టుకోండి.

**15** ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ పెనంలో వేయకండి.

**16** కొలెస్ట్రాల్‌లోని హానికరమైన అంశాలను టొమాటో, నిమ్మ, పాలకూర, క్యారెట్, బ్రాకోలి, ఉల్లి, వెల్లుల్లి సమర్థంగా నిర్వీర్యం చేసేస్తాయి. తాజా పళ్లు, కూరగాయల్లో దొరికే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌కూ, శరీరంలోని విషపదార్థాలకు వ్యతిరేకంగా పనిచేసి, వాటిని తటస్థీకరించి (న్యూట్రలైజ్ చేసి) దేహాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

**17** ఆల్కహాల్ వీలైనంతమట్టుకు తీసుకోకండి. ఒకవేళ మీకు అసలు అలవాటే లేకపోతే ఎప్పటికీ తీసుకోకండి.

### ఒత్తిడి విషయానికి వస్తే...

**18** నిజానికి మన మనసును ఒత్తిడికి గురిచేస్తాయంటూ భావించే అంశాల్లో దాదాపు 90 శాతానికి పైగా అంత ఒత్తిడి కలిగించేవేమీ కాదు... అది మన అనవసర ఆందోళనే అన్న విషయాన్ని గ్రహించండి.

**19** మానసిక ఒత్తిడితో పురుషుల్లో కంటే మహిళలకే ఎక్కువగా హాని చేకూరుతుంది.

**20** పరిమితమైన ఒత్తిడి వల్ల కాస్తంత ప్రయోజనం కలుగుతుంది. మీ పనులు త్వరగా అయ్యేందుకు పరిమితమైన ఒత్తిడిని ఒక మంచి పనిముట్టుగా ఉపయోగించుకోండి. అంతేతప్ప ఒత్తిడి మితిమీరితే అది హానికరమని గుర్తుంచుకోండి.

### ఒత్తిడిని అధిగమించడం ఇలా...

**21** మీ వర్క్‌ప్లేస్‌లో మీ మీటింగ్స్‌లో లక్ష్యాలను నిర్దేశించుకున్న తర్వాత ఉమ్మడిగా శ్రమించండి. ఒత్తిడికి సంబంధించిన అంశాలేవైనా తలెత్తితే మీ కొలీగ్స్‌తో షేర్ చేసుకోండి. వాటిలో మీలోనే ఉండిపోయేలా చేసుకోకండి.

**22** బాగా ఒత్తిడిగా ఉన్నప్పుడు దీర్ఘశ్వాసలు తీసుకోండి. ప్రతి గంటకూ కాసేపు అటూ ఇటూ నడుస్తూ ఆఫీస్ ఒత్తిడి/పని తగ్గించుకోండి.

**23** మంచి అందమైన పూలకుండీలు, కుండీల్లోని మొక్కలు, అక్వేరియంలోని చేపల వల్ల ఒత్తిడి తగ్గుతుంది. అప్పుడప్పుడూ కాస్తంత ఒళ్లువిరుచుకుని ఒకసారి ఆవలించండి. ఒత్తిడి తగ్గుతుంది.



**24** పెంపుడు జంతువులు ఉన్నవాళ్లకు గుండె జబ్బులు తక్కువని తేలింది.

**25** ప్రకృతిలో వినిపించే ఆహ్లాదకరమైన శబ్దాలు... అంటే... నీటి ప్రవాహం, పక్షి కూతల వంటివి మనసుకు సాంత్వననిస్తాయి. రోగనిరోధక శక్తి పెంచుతాయి. ఆహ్లాదంగా ఉంచి జబ్బుపడటాన్ని నివారిస్తాయి.

**26** ఒత్తిడికి సంగీతం మంచి మందు. యోగా, ధ్యానం వంటి రిలాక్సేషన్ టెక్నిక్స్ కూడా బాగా ఉపయోగపడతాయి.

### ఎమోషనల్ ఆరోగ్యం...

**27** మీ అందమైన భవిష్యత్తు కోసం కలలు కనండి. వాటిని నెరవేర్చుకోడానికి లక్ష్యాలను ఏర్పరచుకోండి. కాని మితిమీరిన పెర్‌ఫెక్షనిజంతో అతిగా వ్యవహరించకండి.

**28** భావోద్వేగాలను అణచుకోకండి (కోపం, ప్రేమ, విచారం లాంటి ఫీలింగ్స్). వాటిని అణచుకోవడం వల్ల గుండెపోటు వచ్చే రిస్క్ ఎక్కువ.

**29** పనులన్నీ మీరే చేయకండి. కొన్నింటిని పక్కవారికీ అప్పజెప్పండి. వారూ అవి చేయగలరని నమ్మండి.

**30** మీ వల్ల ఏదైనా తప్పు జరిగితే వెంటనే అది తప్పని ఒప్పుకోండి. తప్పును ఒప్పుకునే ధైర్యం మీలో విశ్వసనీయతను, నిబద్ధతను పెంచుతుంది. పైగా మీరు తప్పు ఒప్పుకున్న తర్వాత మీలో ఒత్తిడి ఎంతో తగ్గుతుంది. ఒకవేళ అది తప్పని తెలిసినా మీ ఇగో కారణంగా దాన్ని ఒప్పుకోకపోతే దాన్ని కప్పిపుచ్చుకోడానికి (ఒత్తిడి కారణంగా) మరిన్ని తప్పులు చేస్తారు.

**31** ఎదుటివారి కోపాలకు పురుషుల కంటే మహిళలు చాలా కామ్‌గా స్పందిస్తారు. మహిళలు వ్యవహరించే తీరు ఈ విషయంలో మీకు మార్గదర్శకం.

**32** మీ బాధలను మీకు నమ్మకమైన వారితో పంచుకోండి. వాటిని మీలోనే దాచుకొని కుమిలిపోకండి.

**33** ఎల్లప్పుడూ పాజిటివ్‌గా ఆలోచించండి. ఆశావహ దృక్పథంతో ఉండండి.

**34** పాత ఫ్రెండ్‌షిప్స్ కొనసాగిస్తూ ఉండండి. కొత్త ఫ్రెండ్స్‌షిప్స్ చేసుకుంటూ ఉండండి.

**35** తన కోపమే తన శత్రువు అన్న విషయం గుండె జబ్బులకూ వర్తిస్తుంది. యాంగర్ మేనేజ్‌మెంట్‌తో కోపాన్ని తగ్గించుకోండి. ఫలితాలు మీకు స్పష్టంగా కనిపిస్తాయి.

**36** మీకేం కాదు అన్న నమ్మకం, మీ ఆత్మవిశ్వాసం మీ రోగనిరోధకశక్తిని మరింత బలోపేతం చేస్తుంది.

**37** మూఢ విశ్వాసాలు కానంతవరకు మీ నమ్మకాలనూ, సంప్రదాయాలను తప్పక ఆచరించండి. ఎందుకంటే... విశ్వాసాలను ఆచరించని వారి కంటే వాటిని ఆచరించేవారి ఆయుఃప్రమాణం కనీసం ఎనిమిది నుంచి పదేళ్లు ఎక్కువ.

**38** మీపై మీకు నమ్మకం ఉండటం, ఆత్మవిశ్వాసం కలిగి ఉండటం, పాజిటివ్ దృక్పథం వంటి అంశాల క్యాన్సర్, గుండెజబ్బులతో పాటు ఇతర వ్యాధులు ఉన్నవారిలో ఒక ఆత్మరక్షణ చర్యలా పనిచేస్తాయి. జబ్బులు లేని వారికి అవో రక్షణ కవచంగా ఉంటాయి.

**39** ఎప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా, ప్రసన్నంగా ఉంటే గుండెజబ్బులతో పాటు మరెన్నో జబ్బు వచ్చే రిస్క్ చాలా తక్కువ.

**40** ఎప్పుడూ నవ్వుతూ ఉండండి. దీని వల్ల గుండెజబ్బులు తగ్గుతాయని ఎన్నో అధ్యయనాల్లో వైజ్ఞానికంగా నిరూపితమయ్యింది. లాఫ్టర్ థెరపీ వల్ల రక్తపోటు, ఒత్తిడి, క్యాన్సర్, గుండెజబ్బుల రిస్క్ తగ్గుతుంది.

### ఆఫీసు పని... వాతావరణం...

**41** మీరు పనిలో మునిగిపోయే తీరు మిమ్మల్ని సంతృప్తిగానూ ఉంచుతుంది. లేదా అదేపని మితిమీరితే ఒక్కోసారి జబ్బుపడేలానూ చేయవచ్చు. కాబట్టి మీ పని మిమ్మల్ని జబ్బుపడేలా చేయకుండనంత పరిమితిలోనే ఉండాలని గుర్తుపెట్టుకోండి.

**42** ఆఫీస్‌లో కోపంతో గట్టిగట్టిగా అరవకండి. కోపంతో అరిచేవాళ్లే ఎక్కువగా జబ్బు పడతారనీ, ఎక్కువ సిక్‌లీవ్స్ తీసుకుంటారని ఒక అధ్యయనంలో తేలింది.

**43** ఆఫీసు ఒత్తిడుల కారణంగానే గుండెజబ్బుల రిస్క్ ఎక్కువ. మీ జాబ్ మిమ్మల్ని కుంగదీస్తున్నా లేదా డిప్రెషన్‌లోకి నెడుతున్నా... దాన్ని మార్చడం మీకు సాధ్యమేమో ఆలోచించండి.

**44** ఆఫీస్ రాజకీయాలు, క్యాంటిన్ పుకార్లు, గాసిప్స్ వంటివి ఒక్కోసారి చాలా ఒత్తిడిని కలగజేస్తాయి. చెప్పుడు మాటలు నమ్మకండి.

**45** మీరు ఏదైనా మంచి పని చేసి, మంచి ఫలితం చూపించినప్పుడు మిమ్మల్ని మీరు మెచ్చుకోండి. మీ పాజిటివ్ అంశాలను మీరే ప్రశంసించుకోవడం మీలో నూతన ఉత్సాహాన్ని నింపుతుంది. మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**46** ఒత్తిళ్లు, ఇబ్బందుల వల్ల జాబ్స్ మారాల్సి వచ్చి... అలా మారేందుకు అవకాశం ఉంటే మాత్రం తప్పక మారండి. ఆరోగ్యానికి మించినదేదీ లేదు. ఆరోగ్యంగా ఉంటే మరో పని మరింత సమర్థంగా చేయవచ్చు.

**47** ఎప్పుడూ సామర్థ్యం ఉన్న వాళ్ల మధ్యలో పని చేయండి. దాంతో మీ టీమ్ వర్క్ సంతృప్తికరంగా ఉంటుంది.

### నిత్యజీవితంలో గాడ్జెట్స్...

**48** మీ బెడ్‌రూమ్‌లో కంప్యూటర్లను, టీవీని అమర్చుకోకండి.

**49** టెలివిజన్‌కు అంటిపెట్టుకోవడం స్థూలకాయానికి ఓ ప్రధాన కారణం. ఇక ఆ స్థూలకాలం అనేక అనారోగ్యాలకు హేతువని తెలుసుకోండి.

**50** మితిమీరిన సెల్‌ఫోన్ వాడకం వల్ల స్ట్రెస్ పెరుగుతుంది. అందుకే మీ మొబైల్ మిమ్మల్ని ఎప్పుడూ (అంటే... టాయ్‌లెట్స్‌లో, మూవీకి వెళ్లినప్పుడు కూడా) మీతోనే అంటిపెట్టుకునే ఉండేలా చూసుకోకండి. కనీసం కొన్ని సమయాల్లోనైనా దాన్ని అవాయిడ్ చేయండి.

### మంచి ఆరోగ్యానికి విశ్రాంతి, రిలాక్సేషన్ కూడా అవసరమే...

**51** రోజంతా శ్రమించి ఎంతగా పనిచేసినా ఏ సాయంత్రాలో లేదా మీకు అనువైన సమయాన్ని మీకోసం ప్రత్యేకించి ఉంచుకోండి. ఆ సమయమంతా మీకు ఇష్టమైన హాబీల కోసమే.

**52** వారం మొత్తం మీరు ఆఫీస్ పని కోసం శ్రమించండి. అయితే వారంలో ఒక రోజు పూర్తిగా మీకోసం, మీ కుటుంబం కోసం వెచ్చించండి. ఒత్తిడితో ఉండే పని రోజుల తర్వాత పూర్తిగా హాయిగా గడిపే ఓ సెలవురోజు కావాల్సిందే.

**53** నిత్యం యాంత్రికంగా సాగే వారం రోజుల పని తర్వాత ఒకరోజు ట్రెక్కింగో లేదా ప్రకృతిని చూస్తూ పరవశిస్తూ నడిచే హైకింగ్ లాంటి సెలవు కావాల్సిందే.

**54** ఏడాది మొత్తం కష్టపడి పనిచేసేవారు సంవత్సరంలో కనీసం వారమో రెండు వారాలో హాలిడేకు వెళ్లడం మంచిదే. అది కచ్చితంగా హాలిడే డెస్టినేషనో, టూరో కావాల్సిన అవసరం లేదు. మీ సొంత ఊరో, లేదా మీ స్నేహితుల ఊరో కూడా కావచ్చు.

### నిద్రతో మంచి ఆరోగ్యం...

**55** మధ్యాహ్నం పూట తీసే చిన్న నిద్ర గుండెకూ, మెదడుకూ మంచిది. భోజనం తర్వాత ఓ చిన్న కునుకు తీయడం వల్ల (పవర్‌న్యాప్‌తో)మీ పని తీరు, సామర్థ్యం, జ్ఞాపకశక్తి పెరుగుతాయి.

**56** మరీ తక్కువ నిద్రపోవడం గుండెకు మంచిది కాదు. మరీ ఎక్కువ నిద్రపోవడం డిప్రెషన్‌కు సూచన.



**57** తక్కువ నిద్రపోయేవారిలో రక్తపోటు పెరిగే అవకాశాలు ఎక్కువ. తగినంత నిద్రపోయేవారితో పోలిస్తే తక్కువ నిద్రపోయేవారు 70 శాతం ఎక్కువగా జబ్బుపడతారు. నిద్రలేమి ఉండేవారిలో మిగతావారితో పోలిస్తే కనీసం 25% మెదడు సామర్థ్యం తక్కువ ఉంటుంది.

**58** నిద్రలేకపోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ప్రతిరోజూ కనీసం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం. ప్రతిరోజూ అదే వేళకు నిద్రపోయి, అదే వేళకు లేవండి. కోపంగా ఉన్న సమయంలో నిద్రకు ఉపక్రమించవద్దు. సిగరెట్, మద్యం అలవాట్లను వెంటనే మానేయండి...

**59** ప్రతి 10 సెకండ్లకు ఒకసారి ప్రపంచంలోని ఏదోమూల ఎవరో ఒకరు సిగరెట్ వల్ల చనిపోతున్నారు. గుండెకు సంబంధించిన రుగ్మతలతో చనిపోయేవారిలో కనీసం 35% మంది నేరుగా స్మోకింగ్ వల్ల ప్రభావితమై మృతిచెందేవారే.

**60** సిగరెట్ పొగలో కనీసం 4,000 రకాల హానికరమైన అంశాలుంటాయి. అవి శరీరాన్నీ, గుండెనూ, మెదడునూ ప్రభావితం చేస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ రీసెర్చ్ ప్రకారం గుండె జబ్బులకూ, క్యాన్సర్‌కు లోనవుతున్నవారిలో పొగతాగేవారే ఎక్కువ.

**61** పొగ తాగడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. పొగలోని కార్బన్‌మోనాక్సైడ్ వల్ల శరీరం మంచి కొలెస్ట్రాల్‌ను గ్రహించే శక్తి తగ్గుతుంది. దాంతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పాళ్లు పెరుగుతాయి.

**62** మద్యంతో కలిగే అనారోగ్యాలు అన్నీ ఇన్నీ కావు. మన దేహంలో అత్యంత కీలకమైన కాలేయం మద్యంతో దెబ్బతింటుంది. మద్యంతో గుండెకూ, మెదడుకూ ఎంతో హాని.

**63** పొగతాగే అలవాటు ఉన్నవారు ఏదైనా ఒక ఆటలో రోజూ పాల్గొనడం వల్ల క్రమంగా తమ దురలవాటునుంచి దూరం కావచ్చు.



**64** ఆల్కహాల్ అనానిమస్ వంటి సంస్థల్లో చేరడంతో మద్యం మానేయవచ్చు.

### నడక, వ్యాయామం

**65** బద్ధకంగా ఒకేచోట కదలకుండా ఉండటం చాలా హానికరం. పొగతాగడం వల్ల ఎలాంటి దుష్పరిణామాలు వస్తాయో, బద్ధకం కూడా అలాంటి ఫలితాలనే ఇస్తుంది. వ్యాయామం వల్ల గుండె బలంగా అవుతుంది. పది లక్షల సార్లు గుండె కొట్టుకుంటే కలిగే శ్రమను ఒకసారి చేసే వ్యాయామం దూరం చేస్తుంది.

**66** వ్యాయామాన్ని వార్మప్స్‌తో మొదలుపెట్టి క్రమంగా పెంచుకుంటూ పోవాలి. వ్యాయామం చేయడాన్ని ఒకేసారి ఆపకూడదు. క్రమంగా వ్యాయామం చేయడంలోని తీవ్రతను తగ్గించుకుంటూ రావాలి. దీనివల్ల రక్తపోటు, గుండెకొట్టుకోవడంనిర్దిష్ట క్రమంలో ఉంటాయి.

**67** వ్యాయామం వల్ల రక్త ప్రసరణ ప్రక్రియ మెరుగవుతుంది. శరీరంలో కొవ్వులు తగ్గుతాయి. ఎముకలు బలంగా మారతాయి. ఒత్తిడి తగ్గుతుంది. నిద్రలేమి వంటివీ తగ్గుతాయి. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

**68** మీ నడక, మీ వ్యాయామం వల్ల మీలో స్రవించే సంతోష రసాయనాలు మిమ్మల్ని ఆరోగ్యకరంగా ఉంచుతాయి. అవి మీ ఆయుర్దాయాన్ని పెంచడమే కాదు... మీ జీవనం నాణ్యంగానూ ఉండేలా చేస్తాయి... చూస్తాయి.

**69** మీరు నడుస్తున్నప్పుడు వేసే ప్రతి అడుగూ మీ ఆయుర్దాయాన్ని పెంచుతూ పోతుంది. మీరు ఒక గంట పాటు నడిస్తే మీ ఆయుష్షు 60 నిమిషాలు పెరిగినట్లే.

**70** వ్యాయామం వల్ల రక్తపోటు తగ్గుతుంది. కొలెస్ట్రాల్, మధుమేహం తగ్గుతాయి. వ్యాయామం ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**71** వ్యాయామం అన్ని కండరాల్లో బలం పెంచినట్లే, గుండె కండరాలనూ బలోపేతం చేస్తుంది. దాంతో వ్యాయామం వల్ల గుండెపోటు నుంచి రక్షణ కలుగుతుంది.

**72** ఈత అన్నది మనల్ని ఆహ్లాదకరంగా ఉంచుతూనే మనకు తెలియకుండా మనల్ని చాలా శ్రమించేలా చేసే మంచి వ్యాయామం.

**73** రోజూ ఆటలాడటం మంచిది. మీ రోజువారీ ఆటల్లో మీరు ఓడిపోవచ్చేమో గానీ... మీ ప్రతి ఆట ద్వారా మీకు వచ్చే క్యాన్సర్, హార్ట్‌ఎటాక్ వంటి జబ్బులను నిత్యం ఓడిస్తుంటారని గుర్తుపెట్టుకోండి.

ఒక మంచి నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేయవద్దు. బరువు తగ్గడం, పొగతాగడం వదిలేయాన్న నిర్ణయం గాని... వెంటనే అమలుపరచండి.

- డాక్టర్ కె. శివరాజు
సీనియర్ ఫిజీషియన్,
కిమ్స్ హాస్పిటల్, సికింద్రాబాద్





## సినిమా

# వారికి శర్వానంద్ ఆదర్శం

**- నితిన్**



● నాగవంశీ, కల్యాణి, నితిన్, శర్వానంద్, సుధీర్ వర్మ, పీడీవీ ప్రసాద్

‘‘ఏ బ్యాక్ సపోర్ట్ లేకుండా శర్వానంద్ ఈ స్థాయిలో ఉండటం నిజంగా గొప్ప విషయం. ఎంతోమంది యువ హీరోలకు శర్వానంద్ ఆదర్శం’’ అని హీరో నితిన్ అన్నారు. శర్వానంద్, కాజల్ అగర్వాల్, కల్యాణీ ప్రియ దర్శన్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం ‘రణరంగం’. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ చిత్రానికి సుధీర్ వర్మ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఈ రోజు విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రి–రిలీజ్ వేడుకలో అతిథిగా పాల్గొన్న నితిన్ మాట్లాడుతూ– ‘‘ ఈ కథ విన్నప్పుడు శర్వా ఈ సినిమాలో 45 ఏళ్ల వ్యక్తిగా ఎలా కనిపిస్తాడా? అనుకున్నా. కానీ పోస్టర్స్, ప్రోమోస్ చూస్తుంటే కరెక్ట్‌గా సెట్ అయ్యాడనిపిస్తోంది. డైరెక్టర్ సుధీర్ వర్మ మంచి టెక్నీషియన్’’ అన్నారు. ‘‘సినిమా బాగా వచ్చింది. దర్శకుడు సుధీర్ వర్మ టేకింగ్ సినిమాకు అదనపు ఆకర్షణ. నేను హ్యాపీగా ఉన్నానని వంశీ చెప్పడం ఇంకా హ్యాపీ. ‘రణరంగం’ చూసిన యూనిట్ అంతా సినిమా బాగుందంటున్నారు. ప్రేక్షకులు కూడా ఇదే అభిప్రాయం చెబుతారనుకుంటున్నా’’ అన్నారు శర్వానంద్. ‘‘ఇందులో హీరో శర్వానంద్ రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపిస్తారు. శర్వా బాగా నటించారు’’ అన్నారు సుధీర్‌వర్మ. ‘‘ శర్వానంద్ దగ్గర కొత్త విషయాలు నేర్చుకున్నా. అనుకున్న కథను స్క్రీన్‌పై అద్భుతంగా ప్రజెంట్ చేశారు సుధీర్‌వర్మగారు. నిర్మాతల సహకారం మరవ లేనిది’’ అన్నారు కల్యాణీ ప్రియదర్శన్.

# మైదా పిండి ఖర్చులు కూడా రాలేదు!


● అడివి శేష్

‘‘పాజిటివ్ క్యారెక్టరా? నెగటివ్ క్యారెక్టరా? అని కాదు. కథ బలంగా ఉండాలి. కథ నా పాత్ర చుట్టూ తిరగాలి. అలాంటి సినిమాలు చేయాలనుకుంటా’’ అన్నారు అడివి శేష్. వెంకట్ రామ్‌జీ దర్శకత్వంలో శేష్, రెజీనా, నవీన్ చంద్ర ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన చిత్రం ‘ఎవరు’. పెరల్ వి. పొట్లూరి, పరమ్ వి. పొట్లూరి, కెవిన్ అన్నే నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. అడివి శేష్ చెప్పిన విశేషాలు.

● ఈ సినిమాలో పదివేలు, ఇరవై వేలకు ఆశపడి తప్పులు చేసే విక్రమ్ వాసుదేవ్ అనే పోలీసాఫీసర్ పాత్రలో నటించాను. ఈ ‘ఎవరు’ చిత్రానికి హిందీ ‘బద్లా’తో ఏమైనా లింక్ ఉందా? అనే విషయం థియేటర్లోనే తెలుస్తుంది.

● ఇటీవల ఓ వేడుకలో పాల్గొన్నప్పుడు రామ్‌చరణ్ నాకు కంగ్రాట్స్ చెప్పారు. ట్రైలర్ నచ్చిందని రామ్ చరణ్ అన్నారు. బెటర్‌మెంట్ చేశాం. రీషూట్ చేశాం. ఫైనల్‌గా సాలిడ్ స్టాండర్డ్స్‌కు సినిమాను తీసుకువచ్చాం. రీషూట్స్ చేయడం అనేది ‘క్షణం’ నుంచి నాకు అలవాటైందని అనుకుంటున్నా. మంచి అవుట్‌పుట్ రావడం కోసం మార్పులు చేయడంలో తప్పులేదన్నది నా అభిప్రాయం.

● థ్రిల్లర్ మూవీస్‌ను మళ్లీ చూడాలనిపించదు. ట్విస్ట్స్ తెలిసిపోయినప్పుడు రెండోసారి చూడాలనిపించదు. కానీ ఆ ట్విస్ట్‌లకు స్ట్రాంగ్ ఎమోషనల్ టచ్ ఉంటే మళ్లీ మళ్లీ చూడొచ్చు. ‘క్షణం’ అలాంటిదే. మా అమ్మగారు ఆ సినిమాను ఐదుసార్లు చూశారు.

● నా సక్సెస్‌ఫుల్ కెరీర్‌లో రచయిత అబ్బూరి రవి గారి పాత్ర ఉంది. అలాగే శోభు యార్లగడ్డగారి వల్ల ‘పంజా, బాహుబలి’ సినిమాల్లో నటించాను. నేను ఫ్లాప్ డైరెక్టర్ని. నా ‘కిస్’ సినిమా ఆడలేదు. పోస్టర్స్ అతికించే మైదాపిండి ఖర్చు కూడా రాలేదు. ‘క్షణం, గూఢచారి’ సినిమాల బడ్జెట్ విషయాల్లో ఇన్‌వాల్వ్ అయ్యాను. ఆ సినిమాలకు కథ అందించింది నేనే. ‘మేజర్’ సినిమా అనౌన్స్‌మెంట్ అప్పుడు మేజర్ అనౌన్స్‌మెంట్ అని ట్విట్టర్‌లో పెడితే, నా పెళ్లి వార్త అనుకున్నారు. కానీ అది ‘మేజర్’ సినిమా గురించి. ‘గూఢచారి 2’ స్టార్ట్ ఉంటుంది. నా కమిట్‌మెంట్స్‌ని చూసుకుని ‘2 స్టేట్స్’ రీమేక్ గురించి ఆలోచిస్తా.

epaper.sakshi.com

# సాక్షి భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

గురువారం
15-8-2019


## ఉద్యోగ సమాచారం

### ఎస్ఎస్ఈ జేఈ ఎగ్జామినేషన్-2019

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలు/సంస్థల్లో ఖాళీగా ఉన్న జూనియర్ ఇంజనీర్ (జేఈ) పోస్టుల భర్తీకి సంబంధించిన జూనియర్ ఇంజనీర్ ఎగ్జామినేషన్-2019 ప్రకటనను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) విడుదల చేసింది.

- **విభాగాలు:** సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, క్వాంటిటీ సర్వేయింగ్ అండ్ కాంట్రాక్ట్స్.
- **అర్హత:** పోస్టులను బట్టి సంబంధిత బ్రాంచుల్లో డిప్లొమా లేదా ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట అనుభవం ఉండాలి.
- **వయసు:** 2020, జనవరి 1 నాటికి వాటర్ కమిషన్, పబ్లిక్ వర్క్స్ పోస్టులకు 32 ఏళ్లు; మిగిలిన వాటికి 30 ఏళ్లు ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు; ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, పీడబ్ల్యూడీలకు పదేళ్లు గరిష్ట వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** పేపర్-1 (కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్), పేపర్-2 (డిస్క్రిప్టివ్ టైప్) పరీక్ష, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.
- **పరీక్ష విధానం:** జేఈ ఎగ్జామినేషన్‌ను రెండు దశల్లో (పేపర్-1, 2) నిర్వహిస్తారు. 500 మార్కులకు జరిగే ఈ పరీక్షల్లో పేపర్-1కు 200 మార్కులు, పేపర్-2కు 300 మార్కులు కేటాయించారు.
- **పేపర్-1:** ఇది కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్. ఇందులో 200 మార్కులకు గాను 200 ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు ఉంటుంది. జనరల్ ఇంటెలిజన్స్ అండ్ రీజనింగ్ విభాగం నుంచి 50 ప్రశ్నలు, జనరల్ అవేర్‌నెస్ విభాగం నుంచి 50 ప్రశ్నలు, జనరల్ ఇంజనీరింగ్ (ఆప్షనల్ సబ్జెక్ట్) నుంచి 100 ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ విధానంలోనే ఉంటాయి. పరీక్ష సమయం 2 గంటలు. నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కులు కోత విధిస్తారు. పేపర్-1లో అర్హత సాధించిన వారు పేపర్-2 పరీక్షకు అర్హులు.
- **పేపర్-2:** ఇది డిస్క్రిప్టివ్ టైప్ పరీక్ష. మొత్తం 300 మార్కులకు ఈ పరీక్ష ఉంటుంది. సంబంధిత బ్రాంచ్‌లో డిప్లొమా/ఇంజనీరింగ్ సిలబస్ నుంచి ప్రశ్నలుంటాయి. అభ్యర్థులు సివిల్ అండ్ స్ట్రక్చరల్ లేదా ఎలక్ట్రికల్ లేదా మెకానికల్ విభాగాల్లో ఏదో ఒక విభాగంలో పరీక్ష రాయాల్సి ఉంటుంది. పరీక్ష సమయం 2 గంటలు. పేపర్-2 పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో కాకుండా ప్రతి ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానాలు రాయాల్సి ఉంటుంది. నెగెటివ్ మార్కులుండవు.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్షా కేంద్రాలు:** నెల్లూరు, చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** రూ.100 (మహిళలు, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు లేదు).
- **దరఖాస్తుకు చివరితేదీ:** సెప్టెంబర్ 12, 2019.
- **దరఖాస్తు ఫీజు చెల్లించడానికి చివరితేదీ:** సెప్టెంబర్ 14, 2019.
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://ssc.nic.in

ఎంబీఏ స్పెషల్

# బెల్ ద క్యాట్



క్యాట్.. దేశంలోని ప్రతిష్టాత్మక బీస్కూల్స్ ఐఐఎంల్లో ప్రవేశాలకు నిర్వహించే పరీక్ష. కామన్ అడ్మిషన్ టెస్టు(క్యాట్)-2019 నోటిఫికేషన్ వెలువడింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం), కోజికోడ్ ఈ ఏడాది క్యాట్ నిర్వహణను చేపట్టింది. కొద్దిరోజుల క్రితం పూర్తి స్థాయి నోటిఫికేషన్‌ను విడుదల చేయడం తోపాటు ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో.. క్యాట్ 2019 నోటిఫికేషన్ వివరాలు.. పరీక్షా విధానం.. ఎంపిక ప్రక్రియ.. ప్రిపరేషన్ గైడెన్స్.. క్యాట్‌తో ప్రయోజనాలపై ప్రత్యేక కథనం..

» వెలువడిన క్యాట్ 2019 నోటిఫికేషన్
» నవంబర్ 24న జరుగనున్న పరీక్ష
» దేశవ్యాప్తంగా 156 సెంటర్లలో క్యాట్ నిర్వహణ
» గతేడాది తరహాలోనే పరీక్ష విధానం

### ముఖ్యసమాచారం

- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 18
- అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్: అక్టోబర్ 23-నవంబర్ 24
- క్యాట్ నిర్వహణ తేదీ: నవంబర్ 24
- ఫలితాల వెల్లడి: 2020, జనవరి రెండో వారం
- దరఖాస్తు ఫీజు: రూ.1900, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.900
- వెబ్‌సైట్: https://iimcat.ac.in

### అర్హత

కనీసం 50 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 45 శాతం మార్కులు వచ్చి ఉండాలి. డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న, ఫలితాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు సైతం క్యాట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.

### 20 ఐఐఎంలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)లకు ప్రముఖ బీస్కూల్స్‌గా, టాప్ విద్యా సంస్థలుగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం అహ్మదాబాద్, అమృత్‌సర్, బెంగళూరు, బోధ్‌గయ, కలకత్తా, ఇండోర్, జమ్మూ, కాశీపూర్, కోజికోడ్, లక్నో, నాగ్‌పూర్, రాయ్‌పూర్, రాంచీ, రోహ్‌తక్, సంబల్‌పూర్, షిల్లాంగ్, సిర్మౌర్, త్రిచీ, షిల్లాంగ్, ఉదయ్‌పూర్, విశాఖపట్నాల్లో మొత్తం 20 ఐఐఎంలు ఉన్నాయి. వీటిలో పీజీపీ(2020-2022), ఇతర మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశించాలంటే.. క్యాట్‌లో ప్రతిభ చూపాల్సి ఉంటుంది.

### ఎంపిక ప్రక్రియ

ఐఐఎంల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశానికి క్యాట్ స్కోరు ప్రధాన కొలమానం. దీంతోపాటు గ్రూప్ డిస్కషన్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూల్లో విద్యార్థులు చూపిన ప్రతిభ, అకడెమిక్ రికార్డు, వర్క్‌ఎక్స్‌పీరియన్స్ తదితరాలను సైతం పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ప్రతి ఐఐఎంకు సొంత ఎంపిక విధానాన్ని అనుసరించే వెసులుబాటు ఉంది. ఆయా ఐఐఎంల వెబ్‌సైట్‌ల ద్వారా సంబంధిత ఇన్‌స్టిట్యూట్‌ల ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకోవచ్చు.



### పరీక్షా విధానం

పరీక్ష విధానం గురించి ప్రకటించకపోయినప్పటికీ.. ఈ ఏడాది సైతం గతేడాది తరహాలోనే క్యాట్‌ను నిర్వహించే అవకాశముంది. గతేడాది క్యాట్ పరీక్షా విధానం ప్రకారం- వెర్బల్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రెహెన్షన్ నుంచి 34 ప్రశ్నలు -102 మార్కులకు.. డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ విభాగంలో 32 ప్రశ్నలు-96 మార్కులకు.. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో 34 ప్రశ్నలు 102 మార్కులకు అడగటం జరిగింది. అంటే.. మొత్తం 100 ప్రశ్నలు-300 మార్కులకు క్యాట్‌పరీక్ష నిర్వహించే అవకాశముంది. పరీక్ష సమయం మూడు గంటలు.

### డేటా ఇంటర్‌ప్రిటేషన్, లాజికల్ రీజనింగ్ (డీఐఎల్ఆర్)

- ఈ విభాగంలో బార్‌గ్రాఫ్స్, కేస్‌లెట్స్, కాలమ్‌గ్రాఫ్స్, టేబుల్స్, లైన్‌ఛార్ట్స్, వెన్ డయాగ్రామ్స్, పై ఛార్ట్స్, కాంబినేషన్ ఆఫ్ టు ఆర్ మోర్ టైప్స్ లింక్డ్ టు ఈచ్ అదర్, బ్లడ్ రిలేషన్స్, క్యాలెండర్స్, క్యూబ్స్, క్లాక్స్, నంబర్ అండ్ లెటర్ సిరీస్, బైనరీ లాజిక్, సీటింగ్ అరేంజ్‌మెంట్ తదితర టాపిక్స్ నుంచి ప్రశ్నలు ఎదురయ్యే అవకాశముంది.
- అభ్యర్థులు డీఐఎల్ఆర్ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. చాలామంది మొత్తంగా మంచి పర్సంటైల్ సాధించినప్పటికీ.. ఈ విభాగంలో కటాఫ్ మార్కులు సాధించలేకపోవడంతో ఐఐఎంల నుంచి పిలుపు అందుకోలేకపోతున్నారు. కాబట్టి అభ్యర్థులు సెక్షనల్ కటాఫ్‌పైనా ప్రత్యేక దృష్టిపెట్టి ప్రిపరేషన్ సాగించాలి. గత క్యాట్‌ల డీఐ ప్రశ్నల శైలిని పరిశీలించడం, డేటా ఇంటర్‌ప్రిటేషన్స్ సంబంధించిన ప్రామాణిక పుస్తకాలను చదవడం లాభిస్తుంది.
- **లాజికల్ రీజనింగ్:** అభ్యర్థుల అనలిటికల్, లాజికల్ స్కిల్స్‌ని పరీక్షించడమే ఈ విభాగం ప్రధాన ఉద్దేశం. లాజికల్ రీజనింగ్ ద్వారా అభ్యర్థుల్లోని సిస్టమాటిక్ థాట్ ప్రాసెస్‌ని అంచనా వేస్తారు. లేటెస్ట్ ట్రెండ్స్ ఫాలో అవడం ద్వారా ఈ విభాగంలో మంచి మార్కులు పొందవచ్చు.

### వెర్బల్ రీజనింగ్ అండ్ రీడింగ్ కాంప్రెహెన్షన్ (వీఏఆర్‌సీ)

- వెర్బల్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రెహెన్షన్ విభాగంలో.. సినానిమ్స్, ఆంటోనిమ్స్, ఇంగ్లిష్ యూసేజ్ ఆఫ్ గ్రామర్, జంబల్డ్ పారాగ్రాఫ్, క్లోజ్ పాసేజ్, వెర్బల్ రీజనింగ్, ఫ్యాక్ట్స్,-ఇన్ఫీరియెన్సెస్,-జడ్జ్‌మెంట్స్ అంశాల నుంచి ప్రశ్నలు అడిగే అవకాశముంది.
- 2015 నుంచి క్యాట్ ప్రశ్నపత్రంలో వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రెహెన్షన్ కీలక విభాగంగా ఉంటోంది. ఇందులో అభ్యర్థుల భాషా (ఇంగ్లిష్) పొందిక, భాష వాడుకలో కచ్చితత్వం (పర్ఫెక్షన్)ను పరీక్షిస్తారు. ఈ విభాగంలో మంచి మార్కులు సాధించాలంటే.. పారాసమ్మరీ, జంబల్డ్ పారాగ్రాఫ్, పికింగ్ ఆడ్ సెంటెన్స్ ఔట్ ఆఫ్ జంబల్డ్ పారాగ్రాఫ్ తదితరాలపై దృష్టిపెట్టాలి.
- క్యాట్ ఔత్సాహికుల్లో ఎక్కువ మంది క్లిష్టంగా భావించే విభాగం రీడింగ్ కాంప్రెహెన్షన్. ఇందులో అడిగే ప్రశ్నలన్నీ మల్టిపుల్‌ఛాయిస్ విధానంలో ఉంటాయి. ఆన్‌లైన్ ప్రాక్టీస్, పాసేజ్ భావాన్ని అర్థం చేసుకోవడం ద్వారా ఆర్‌సీ ప్రిపరేషన్‌ను కొనసాగించాలి. దీన్నుంచి రీజనింగ్, అసంప్షన్, ట్రూ ఆర్ ఫాల్స్ కోణంలోనూ ప్రశ్నలు వస్తున్నాయి.

### క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌కి సంబంధించి మంచి పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా కాన్సెప్ట్యుల్ అవగాహన పెంచుకోవచ్చు. ఈ విభాగంలో అర్థమెటిక్, అల్‌జీబ్రా, జామెట్రీ, మోడ్రన్ మ్యాథ్స్ తదితరాలు ముఖ్య టాపిక్స్. బేసిక్స్‌పై పట్టుసాధిం చగలిగితే క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్‌లో మంచి మార్కులు సాధించొచ్చు.

### నాన్ ఎంసీక్యూస్

2015 నుంచి నాన్ ఎంసీక్యూ ప్రశ్నలు అడుగుతున్నారు. ఈ ప్రశ్నలకు ఎలాంటి ఆప్షన్లు ఉండవు. వీటికి సమాధానాన్ని మౌస్‌ని ఉపయోగించి వర్చువల్ కీబోర్డ్ ఆధారంగా టైప్ చేయాల్సి ఉంటుంది. ప్రతి విభాగంలో నాన్ ఎంసీక్యూస్ ఉంటున్నాయి. కానీ వీటి సంఖ్యపై మాత్రం ఎలాంటి నిర్దిష్టత లేదు. క్యాట్‌లో బేసిక్ కంప్యూటేషన్‌లో ఉపయోగపడేలా నాన్ సైంటిఫిక్ ఆన్ స్క్రీన్ క్యాల్‌కులేటర్ అందుబాటులో ఉంది.

### ప్రిపరేషన్.. టిప్స్

క్యాట్‌కి ప్రిపేరయ్యే అభ్యర్థులు ప్రశ్నకు సమాధానాలు గుర్తించే క్రమంలో కోర్ కాన్సెప్ట్‌పై అవగాహనతోనే ముందుకెళ్తున్నామా? లేదా? అనే విషయాన్ని గుర్తించాలి. కాన్సెప్ట్యువల్ అవగాహన లేమితో సమాధానాలు గుర్తించలేకపోయిన ప్రశ్నలను నోట్ చేసుకొని.. వెంటనే పుస్తకాలు లేదా క్యాట్ మెటీరియల్‌ను రిఫర్ చేయాలి. క్యాట్‌కి ప్రిపేరయ్యే అభ్యర్థులంతా మొదట స్వీయ బలాలు, బలహీనతలను గుర్తించాలి. అందుబాటులో ఉన్న సమయాన్ని విభాగాల వారీగా విభజించుకొని.. పట్టున్న విభాగాన్ని త్వరగా పూర్తి చేయాలి. అలాగే బలహీనంగా ఉన్న విభాగాలకు ఎక్కువ సమయం కేటాయించాలి.

#### మాక్ టెస్టులతో మేలు

క్యాట్ ప్రిపరేషన్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులది కీలక స్థానం. కంప్యూటర్ బేస్డ్ మాక్ టెస్టులకు హాజరవడం వల్ల అభ్యర్థులకు వాస్తవ పరీక్షా పరిస్థితులపై అవగాహన ఏర్పడుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనన్ని ఆన్‌లైన్ మాక్ టెస్టులకు హాజరవ్వాలి. దీంతోపాటు గత ప్రశ్నపత్రాల సాధనతో స్వీయ సామర్థ్యం, భవిష్యత్ ప్రిపరేషన్‌పై అంచనాకి రావొచ్చు. అభ్యర్థులు రోజూ స్వీయ పరీక్ష నిర్వహించుకొని.. క్యాట్ నమూనా పశ్నపత్రాలను సాధన చేస్తే సానుకూల ఫలితాలు ఉంటాయి. విభిన్న క్యాట్ మాక్‌టెస్ట్‌లకు హాజరవ్వడం వల్ల అన్ని విధాలా సన్నద్ధత లభిస్తుంది.

- మాక్‌టెస్టుకు హాజరైన వెంటనే అభ్యర్థులు పరీక్షలో చూపిన ప్రదర్శనను విశ్లేషించుకోవాలి. క్యాట్ పరీక్షా విధానాన్ని దృష్టిలో పెట్టుకొని విభాగాల వారీగా స్కోరింగ్ ఏరియాస్‌పై నిర్ణయానికి రావాలి. మాక్ టెస్టుల్లో కొన్నిసార్లు ఎక్కువ మార్కులు రావొచ్చు. కొన్నిసార్లు మరీ తక్కువమార్కులు రావొచ్చు. ఎక్కువ మార్కులు వచ్చినప్పుడు అతివిశ్వాసం ప్రదర్శించడం; తక్కువ మార్కులు వచ్చినప్పుడు కుంగిపోవడం సరికాదు. నిలకడతో కూడిన స్మార్ట్‌వర్క్‌తోనే క్యాట్‌లో సక్సెస్ కాగలరని గుర్తించాలి.

#### ప్రాక్టీస్ మంత్ర

అభ్యర్థులు ప్రాక్టీస్ ఎంత ఎక్కువగా చేస్తే పరీక్ష రోజు ప్రశ్నలతో అంత త్వరగా కనెక్ట్ అవగలుగుతారు. షెడ్యూల్ ప్రకారం ప్రాక్టీస్ చేయడం ద్వారా ప్రశ్నలను వేగంగా పరిష్కరించగలిగే నేర్పు, కూర్చుని ఏకధాటిగా మూడు గంటలపాటు పరీక్షకు ఎదుర్కొనే సామర్థ్యం అలవడుతాయి. క్యాట్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఓపెన్ మైండ్‌తో ఉండటం మంచిది. ముఖ్యంగా బలంగా ఉన్న విభాగాల్లోని అన్ని పశ్నలను అటెంప్ట్ చేసేందుకు ప్రయత్నించాలి. అలాగే ప్రతి విభాగంలో 20 వరకు ప్రశ్నలకు సమాధానాలు రాయగలిగేలా ప్రిపేరయితే మంచి పర్సంటైల్ సాధించొచ్చు.

#### టైం మేనేజ్‌మెంట్

క్యాట్‌లో సెక్షనల్ టైమ్ లిమిట్ ఉంటుంది. కాబట్టి అభ్యర్థులు వేగంగా ప్రశ్నలను సాధించే నైపుణ్యాలను అలవరచుకోవాలి. చూడగానే డౌట్‌గా అనిపించే ప్రశ్నలను తొలి విడతలో విడిచిపెట్టి.. ఆయా ప్రశ్నలకు రెండో రౌండ్‌లో సమాధానాలు గుర్తించేందుకు ప్రయత్నించాలి. ఎందుకంటే.. పరీక్ష ప్రారంభించిన వెంటనే వేగంగా కొన్ని ప్రశ్నలను సాధించడం ద్వారా ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. అదే ఉత్సాహంతో రెండో రౌండ్‌లో క్లిష్టమైన ప్రశ్నలను సాల్వ్ చేయడం ప్రయోజనకరంగా ఉంటుంది.

#### ప్రత్యామ్నాయాలు

సెకండ్ రౌండ్ అటెంప్ట్‌లో క్లిష్టంగా అనిపించే ప్రశ్నల విషయంలో ప్రత్యామ్నాయ వ్యూహాన్ని అమలుచేయాలి. ఇందులో భాగంగా ముందు ఆప్షన్లను స్కాన్ చేయాలి. కొన్నిసార్లు ప్రశ్న కింద ఇచ్చిన ఆప్షన్లు.. ప్రశ్న సాధనకు కావాల్సిన ఆలోచనను రేకెత్తిస్తాయి. ఈ దిశగా ముందు అన్ రిలేటెడ్ ఆప్షన్లను ఎలిమినేట్ చేయాలి. తద్వారా ఆప్షన్ల సంఖ్య తగ్గి.. సరైన సమాధానం ఎంచుకొనే అవకాశాలు పెరుగుతాయి.

### ప్రతి మార్కు కీలకమే

క్యాట్ పరీక్షలో ప్రాథమిక అంశాలకు సంబంధించిన అప్లికేషన్స్‌పై అభ్యర్థుల పరిజ్ఞానాన్ని అంచనావేస్తారు. సరైన దిశలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం, కాన్సెప్ట్యువల్ అవగాహన-అప్లికేషన్లపై పట్టు పెంచుకుంటే క్యాట్‌లో విజయావకాశాలు మెరుగవుతాయి. క్యాట్ ఔత్సాహికులకు స్మార్ట్ క్వశ్చన్ సెలక్షన్/జడ్జిమెంట్‌తో పాటు మూడు గంటలపాటు ఫోకస్డ్‌గా కూర్చొగలిగే సామర్థ్యం ఉండాలి. ఎఫ్ఎంఎస్ ఢిల్లీ, ఎస్పీజేఐఎంఆర్ ముంబై, జేబీఐఎంఎస్ ముంబై, ఎండీఐ గుర్‌గావ్ తదితర ఇన్‌స్టిట్యూట్‌లు సొంతంగా పరీక్షలు నిర్వహిస్తున్నా.. ఎంపిక ప్రక్రియలో క్యాట్ స్కోరును కూడా పరిగణలోకి తీసుకుంటున్నాయి. అభ్యర్థులు ఒక పద్ధతి ప్రకారం ప్రిపరేషన్‌ని ప్లాన్ చేసుకొని... పరీక్షకు సిద్ధమైతే క్యాట్ విజయావకాశాలు మెరుగవుతాయి.

**-రామ్‌నాథ్ కే,** టైమ్, క్యాట్ కోర్సు డైరెక్టర్

# బ్రిటన్ నూతన ప్రధాని ఎవరు?



ఏపీ గ్రామ, వార్డు సచివాలయ పరీక్షల ప్రత్యేకం

కరెంట్ అఫైర్స్

➠ **భారతీయ వ్యవసాయంలో మార్పు కోసం ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి కన్వీనర్ ఎవరు?**
ఎ) విజయ్ రూపానీ బి) యోగి ఆదిత్యానాథ్
సి) కమల్‌నాథ్ డి) దేవేంద్ర ఫడ్నవీస్
**సమాధానం:** డి

- వ్యవసాయ రంగంలో మార్పుల కోసం (ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ ఇండియన్ అగ్రికల్చర్) ప్రధాన మంత్రి నరేంద్రమోడి 2019 జూలై1న తొమ్మిది మంది సభ్యుల ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఇతర సభ్యులు.. మనోహర్ లాల్ ఖట్టర్ (హర్యానా ముఖ్యమంత్రి), హెచ్‌డీ కుమార స్వామి(అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి), పెమా ఖండూ (అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి), విజయ్ రూపానీ (గుజరాత్ ముఖ్యమంత్రి), యోగి ఆదిత్యానాథ్ (ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి), కమల్ నాథ్(మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి), నరేంద్రసింగ్ తోమర్(కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి), రమేష్ చంద్(నీతి ఆయోగ్ సభ్యుడు). ఈ కమిటీ తన నివేదికను రెండు నెలల్లోగా సమర్పిస్తుంది.

➠ **2019 గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్(జీఐఐ)లో అగ్రస్థానంలో నిలిచిన దేశం?**
ఎ)స్విట్జర్లాండ్ బి) స్వీడన్
సి) నార్వే డి) డెన్మార్క్
**సమాధానం:** ఏ

- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ జూలై 24న ప్రపంచ సృజనాత్మక సూచీ (జీఐఐ)ని విడుదల చేశారు. భారత్ ఐదు స్థానాలను మెరుగుపరుచుకుని 52వ స్థానంలో నిలిచింది. 2018లో భారత ర్యాంకు 57. మొత్తం 129 దేశాలతో కూడిన జాబితాలో స్విట్జర్లాండ్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది.
**టాప్ టెన్ దేశాలు:** స్విట్జర్లాండ్, స్వీడన్, యునైటెడ్ స్టేట్స్, నెదర్లాండ్స్, యునైటెడ్ కింగ్‌డమ్, ఫిన్లాండ్, డెన్మార్క్, సింగపూర్, జర్మనీ, ఇజ్రాయెల్. జీఐఐ ర్యాంకింగ్‌లను ప్రతీ ఏటా కార్నెల్ విశ్వవిద్యాలయం,ఇన్‌సియాడ్ బిజినెస్ స్కూల్, వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఆర్గనైజేషన్(డబ్ల్యూఐపీవో)లు సంయుక్తంగా విడుదల చేస్తాయి.

➠ **2019 జులైలో భారత్‌లోని ఏ నగరాన్ని ప్రపంచ వారసత్వ ప్రదేశంగా యునెస్కో ప్రకటించింది?**
ఎ) లక్నో బి) జైపూర్
సి) హైదరాబాద్ డి) కోల్‌కత్తా
**సమాధానం:** బి

- యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 43వ సదస్సు అజర్‌బైజాన్ రాజధాని బాకులో జూన్30 నుంచి జూలై 10వరకు జరిగింది. ఈ సదస్సులో పింక్‌సిటీగా పేరుగాంచిన చరిత్రాత్మక జైపూర్ నగరాన్ని ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేరుస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ప్రకటించింది. క్రీ.శ.1727లో రెండో సవాయ్ జైసింగ్ మహారాజు ఈ నగరాన్ని నిర్మించాడు. ప్రస్తుతం రాజస్తాన్ రాష్ట్ర రాజధాని జైపూర్. భారత్‌లోని అత్యంత ముఖ్యమైన పర్యాటక నగరాల్లో జైపూర్ ఒకటి. జైపూర్‌లో చూడదగ్గ ప్రదేశాల్లో జంతర్‌మంతర్, అంబర్ కోట, హవా మహల్, జల్ మహల్, సిటీ ప్యాలస్, నహర్‌ఘర్ కోట, జైఘర్ కోట, గోవింద్ దేవ్‌జీ ఆలయం మొదలైనవి ఉన్నాయి.

➠ **2019 జులైలో విడుదలైన హెన్లీ పాస్‌పోర్ట్ సూచీ ప్రకారం భారత ర్యాంక్ ఎంత?**
ఎ) 86 బి) 58
సి) 92 డి) 106
**సమాధానం:** ఎ

- హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2019 జులై 3న విడుదలైంది. ఈ సూచీలో జపాన్, సింగపూర్‌లు సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాయి. అంటే.. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్టు గల దేశాలు జపాన్, సింగపూర్‌లు. ఈ దేశాల పాస్‌పోర్ట్ కలిగిన వ్యక్తులు ప్రపంచంలోని 189 దేశాల్లో వీసా లేకుండానే పర్యటించవచ్చు. ఈ సూచీలో భారత్ 86వ స్థానంలో నిలిచింది. భారత పాస్‌పోర్ట్ కలిగిన వ్యక్తులు 58 దేశాల్లో వీసా లేకుండానే పర్యటించవచ్చు. భారత్‌తో పాటు మరో రెండు దేశాలు 86వ స్థానంలో నిలిచాయి. అవి మారిటేనియం, సావోటోమ్ ప్రిన్సిపె. ఈ సూచీలో మొత్తం 199 దేశాల పాస్‌పోర్ట్‌లను పరిగణలోకి తీసుకున్నారు.

➠ **బ్రిటన్ నూతన ప్రధాని ఎవరు?**
ఎ) జెరిమీ హంట్ బి) బోరిస్ జాన్సన్
సి) చెన్ వాలెస్ డి) మైకేల్ గోవ్
**సమాధానం:** బి

- థెరిసా మే రాజీనామా అనంతరం 2019 జూలై 24న బోరిస్ జాన్సన్ యునైటెడ్ కింగ్‌డమ్ నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన కన్జర్వేటివ్ పార్టీ నాయకుడిగా కూడా గెలుపొందారు. బ్రిటన్ కేబినెట్‌లో భారత సంతతికి చెందిన ముగ్గురికి కీలక పదవులు దక్కాయి. హోంశాఖ కార్యదర్శి పదవి ప్రీతి పటేల్‌కు దక్కింది. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి అల్లుడు రిషి సునాక్‌కు ట్రెజరీ ముఖ్యకార్యదర్శి, అలోక్ శర్మకు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ పదవులు లభించాయి.

➠ **2019 జూలైలో ప్రపంచ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా నియమితురాలైన భారతీయ మహిళ ఎవరు?**
ఎ) నైనాలాల్ కిద్వాయ్
బి) రంజనా కుమార్ సి) అన్షులా కాంత్
డి) అరుంధతీ భట్టాచార్య
**సమాధానం:** సి

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ)లో మేనేజింగ్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న అన్షులా కాంత్‌ను ప్రపంచ బ్యాంకు ఎండీ, సీఎఫ్ఓగా నియమిస్తున్నట్లు జూలై 12న ప్రకటించారు. ఆమెకు బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో 35ఏళ్ల అపార అనుభవం ఉంది. 1983లో ఎస్‌బీఐలో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా తన బ్యాంకింగ్ కేరీర్‌ను ప్రారంభించిన అన్షులాకాంత్ సెప్టెంబర్ 2018లో ఎండీ స్థాయికి చేరుకున్నారు. ప్రపంచ బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) కూడా ఒక మహిళనే కావడం విశేషం. ఆమె బల్గేరియాకు చెందిన క్రిస్టలీనా జార్జియేవా. ప్రపంచ బ్యాంకు ప్రధాన కార్యాలయం వాషింగ్టన్ డి.సి.లో ఉంది.

➠ **2019 వింబుల్డన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేత ఎవరు?**
ఎ) రోజర్ ఫెదరర్ బి) రఫెల్ నాదల్
సి) స్టెఫనోస్ సిట్సిపాస్ డి) నొవాక్ జొకోవిక్
**సమాధానం:** డి

- జూలై 14న జరిగిన ఫైనల్లో సెర్బియా క్రీడాకారుడు నొవాక్ జొకోవిక్ స్విట్జర్లాండ్‌కు చెందిన రోజర్ ఫెదరర్‌ను ఓడించి.. తన కెరీర్లో 5వ వింబుల్డన్ టైటిల్‌ను సాధించాడు. ఫైనల్ మ్యాచ్ నాలుగు గంటల 57 నిమిషాల పాటు హోరాహోరీగా సాగింది. ఐదు సెట్ల పోరులో జొకోవిక్ 7-6, 1-6, 7-6, 4-6, 13-12 తేడాతో ఫెదరర్‌ను ఓడించాడు. ఇది నొవాక్ జొకోవిక్‌కు 16వ గ్రాండ్‌స్లామ్ టైటిల్.

➠ **2019 వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్ విజేత ఎవరు?**
ఎ) ఎలీనా స్విటోలినా బి) జొహన్నా కోంటా
సి) సిమోనా హాలెప్ డి) బార్బోరా స్ట్రైకోవా
**సమాధానం:** సి

- జూలై 13న జరిగిన వింబుల్డన్ ఫైనల్లో రొమేనియా క్రీడాకారిణి సిమోనా హాలెప్, అమెరికా క్రీడాకారిణి సెరెనా విలియమ్స్‌ను ఓడించి తన తొలి వింబుల్డన్ టైటిల్‌ను సాధించింది. సిమోనా హాలెప్ 6-2, 6-2 తేడాతో సెరెనా విలియమ్స్‌ను వరుస సెట్లలో ఓడించింది. ఈ ఘనత సాధించిన తొలి రొమేనియా క్రీడాకారిణి హాలెప్. ఇది ఆమెకు రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్. గతంలో 2018 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలిచింది.




ఎన్.విజయేందర్‌రెడ్డి,
సీనియర్ ఫ్యాకల్టీ


### నేటి విద్యలో..

➜ ఏపీ గ్రామ, వార్డు సచివాలయ పరీక్షల ప్రత్యేకం: కరెంట్ అఫైర్స్ & ఇండియన్ జాగ్రఫీ (ఇం.మీ.)

### మీ సందేహాలకు నిపుణుల సలహాలు



ఏపీ గ్రామ, వార్డు సచివాలయ పరీక్షలకు లక్షలాది మంది అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. ప్రిపరేషన్ సందర్భంగా పరీక్ష సిలబస్, పరీక్ష విధానం, ప్రశ్నల తీరు తదితర అన్ని అంశాలపై మీకు ఎదురయ్యే సందేహాలను మాకు పంపించండి. నిపుణులు మీ సందేహాలు నివృత్తి చేస్తారు. మీ సందేహాలను పంపించాల్సిన ఈమెయిల్
sakshieducation@-gmail.com